



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 28 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 4 అక్టోబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## హస్తినకు బాబు పయనం



### తిరుమల లడ్డు ఇష్యూ తరువాత ఢిల్లీకి ఫస్ట్ టైం

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ టూర్ పెట్టుకున్నారు. ఈ నెల 7న చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారు. దీంతో రాజకీయ వర్గాలలో అది అత్యంత ఆసక్తిగా మారుతోంది. ఎందుకంటే లడ్డు ఇష్యూ తరువాత చంద్రబాబు ఢిల్లీ వెళ్ళడం ఇదే ఫస్ట్ టైం. ఏపీలో సెప్టెంబర్ నెల మధ్య నుంచి శ్రీవారి లడ్డూ ఇష్యూ ఎంతటి సంచలనం దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా సృష్టించిందో అందరికీ తెలిసిందే.

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
హిందూత్వ నినాదంతో దశాబ్దాలుగా ముందుకు సాగుతున్న బీజేపీ కంటే కూడా టీడీపీ జనసేన ఈ విషయంలో దూకుడు చేశాయి. అదే సమయంలో చంద్రబాబు పలు మార్లు లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలసింది అని మీడియా ముందుకు వచ్చి చెప్పారు. ఈ పరిణామంతో కోట్లాదిమంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఇక ఇదే సమయంలో ఈ వివాదం సుప్రీం కోర్టుకు వెళ్ళడం లడ్డూ కల్తీ మీద ఆధారాలు ఉన్నాయా అంటూ అత్యున్నత న్యాయ స్థానం ఏపీ ముఖ్యమంత్రి వైఖరి మీద కూడా తీవ్ర వ్యాఖ్యలు చేయడం విధితమే. ఒక సీనియర్ నేతగా ఎన్డీయేలో ముఖ్య భాగస్వామిగా ఉన్న బాబు లడ్డూ విషయమో ఇరుకున పడ్డారు అని కూడా ప్రచారం సాగింది. ఈ **మిగతా 2లో..**

## పత్రికలకు కొత్త పని



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మోడీ సర్కారులోని మంత్రుల్లో కాస్త ఓపెన్ గా మాట్లాడే ఏకైక కేంద్ర మంత్రిగా నితిన్ గడ్కరీగా చెప్పాలి. మిగిలిన వారంతా అవసరమైన అంశాల్లోనూ.. ఎంపిక చేసిన అంశాల పైనే మాట్లాడతారు తప్పించి.. అంతకు మించి ఒక మాట ఎక్కువ మాట్లాడేందుకు ఇష్టపడరు. అందుకు భిన్నంగా తనకు తోచిన అంశాన్ని తోచిన రీతిలో మాట్లాడే ఏకైక కేంద్ర మంత్రిగా నితిన్ గడ్కరీని చెప్పాలి. రాజకీయాలతో పాటు సామాజిక అంశాల్ని కూడా ఆయన తన మాటల్లో ప్రస్తావిస్తూ ఉంటారు. గాంధీ జయంతి సందర్భంగా నాగపూర్ లో ఏర్పాటు చేసి భారత అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాకు.. అందునా ప్రింట్ మీడియాకు కొత్త టాస్కును ఇచ్చారు. రోడ్ల మీద ఉమ్మేసే వారి ఫోటోల్ని ప్రచురించాలని కోరారు. పాన్ మసాలా నమిలి రోడ్లపై ఉమ్మి వేసిన వారి ఫోటోలను పబ్లిష్ చేయటం ద్వారా వారి తీరులో మార్పురావాలన్న తన ఆలోచనను షేర్ చేసుకున్నారు. ఇదే సందర్భంగా దేశ ప్రజలకున్న ఒక సిత్రమైన అలవాటును చెప్పుకొచ్చారు. భారతదేశంలో చాక్లెట్ కవర్ ను రోడ్ల మీదే పడేసే పౌరులు.. విదేశాల్లో మాత్రం జేబుల్లో పెట్టుకొని తిరుగుతారన్నారు. చాక్లెట్ తిన్న తర్వాత కవర్ ను కారులో నుంచి బయటకు విసిరే అలవాటు గతంలో తనకూ **మిగతా 2లో..**

## సనాతన ధర్మానికి చట్టం కావాలి

### వారాహి డిక్లరేషన్ ప్రకటించిన పవన్



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుపతిలో గురువారం సాయంత్రం నిర్వహించిన వారాహి బహిరంగ సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. వారాహి డిక్లరేషన్ పేరుతో కొన్ని తీర్మానాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ఈ డిక్లరేషన్‌ను ప్రతి హిందువు పాటించాలని సూచించారు. ఇవీ.. డిక్లరేషన్‌లో కీలక అంశాలు 1) ఏ మతానికి, ఏ ధర్మానికి భంగం వాటిల్లినా ఒకేలా స్పందించేలా లౌకిక వాదాన్ని పాటించాలి. 2) సనాతన ధర్మ పరిరక్షణ కోసం, ఆ విశ్వాసాలకు భంగం కలుగజేసే చర్యలు అరికట్టడానికి దేశం మొత్తం అమలు అయ్యేలా ఒక బలమైన చట్టం అవసరం. దాన్ని తక్షణమే తీసుకురావాలి. 3) సనాతన ధర్మ పరిరక్షణ కోసం తీసుకువచ్చే చట్టాన్ని అమలు చేసేందుకే జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు' ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. 4) సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు ప్రతి ఏటా ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి. దీని కోసం ప్రత్యేకంగా బడ్జెట్ తీసుకురావాలి. 5) సనాతన ధర్మాన్ని కించపరచి, ద్వేషం చిందించే వ్యక్తులకు, వ్యవస్థల పట్ల సహాయ నిరాకరణ పాటించాలి. 6) ఆలయాలలో నిత్యం జరిగే నైవేద్యాలు, ప్రసాదాలు, దీపారాధనలలో వినియోగించే సరుకుల స్వచ్ఛతని నిర్ధారించేలా మెరుగైన సాంకేతిక వ్యవస్థను అమలు **మిగతా 2లో..**

## అజహర్‌పై ఈడీ నజర్ నోటీసులు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత క్రికెట్ కు సుదీర్ఘ కాలం కెప్టెన్ గా పనిచేసిన హైదరాబాదీ క్రికెటర్ మొహమ్మద్ అజహరుద్దీన్ చిక్కుల్లో పడ్డాడు. క్రికెటర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ఆయనకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాకిచ్చింది. అవినీతికి మారుపేరుగా నిలిచే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో జరిగిన ఓ అవకతవకల వ్యవహారానికి సంబంధించి అజహర్ కు గురువారం సమన్లు జారీ చేసింది. భారత క్రికెట్ జట్టుకు దశాబ్దంపైగా ఆడిన అజహర్ దాదాపు 9 ఏళ్లు కెప్టెన్ గా పనిచేశారు. వరుసగా మూడు వన్డే ప్రపంచ కప్ 1992, 1996, 1999లలో అతడే భారత జట్టును నడిపించాడు. అయితే, వీటిలో 1996 ప్రపంచ కప్ సొంతగడ్డపైనే జరిగింది. టీమ్ ఇండియా సెమీఫైనల్స్‌కు చేరింది. కానీ **మిగతా 2లో..**

## బరిలోకి వంగవీటి



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో రాజకీయం మళ్లీ రంజుగా సాగనుంది. వచ్చే ఏడాది మార్చిలో జరిగే పట్టభద్రుల ఎన్నికలను వేదికగా చేసుకుని అటు అధికార టీడీపీ కూటమి ఇటు విపక్ష వైసీపీ కూడా తమ రాజకీయ జాతకాలను పరీక్షించుకోవాలని చూస్తున్నాయి. వైసీపీ అయితే మొత్తంగా అంతా పోగొట్టుకుంది. అసలూ కొసరూ అన్నీ పోయి ఆశలు అడుగంటిన వేళ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అయినా శక్తిని కూడదీసుకుంటే పరువు దక్కుతుందని భావిస్తోంది. దాంతో గుంటూరు, విజయవాడ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల మీద కన్నేసింది. ఇక బలమైన అభ్యర్థినే చూసి మరీ బరిలోకి దించుతోంది అని ప్రచారం సాగుతోంది. జగన్ కి సన్నిహిత బంధువు అయిన గౌతం రెడ్డిని పోటీకి పెడితే అన్నీ ఆయనే చూసుకుంటారు ఆ పైన ఓటర్లలో పెరిగిన అసంతృప్తి ఉండనే ఉంది అని వైసీపీ లెక్క వేసుకుంటోంది. ఇక టీడీపీ కూటమి నుంచి మాజీ మంత్రి ఆలపాటి రాజాని ఎంపిక చేశారు అని ఇప్పటిదాకా వినిపించిన మాట. ఆయన **మిగతా 2లో..**

## గడ్డు పరిస్థితుల్లో భారతీయుల హెచ్-1బీ వీసాలు




**వాషింగ్టన్ :** యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో టెక్ పరిశ్రమ గణనీయమైన తొలగింపులను ఎదుర్కొంటోంది. దీంతో... ఇది హెచ్-1బీ వీసాలపై ఉన్న భారతీయ కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇదే సమయంలో... కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న దరఖాస్తు రుసుములు వీరి ఇబ్బందులను మరింత పెంచుతున్నాయని అంటున్నారు. లేఅఫ్.ఎఫైఐ నివేదిక ప్రకారం... 438కి పైగా టెక్ కంపెనీలు సుమరు 1,37,500 మంది ఉద్యోగులను తొలగించాయి. దీంతో... హెచ్-1బీ వీసాలపై ఉన్న భారతీయ ఉద్యోగులు కొత్త ఉపాధిని త్వరగా కనుగొనడం.. లేదా, బహిష్కరణను ఎదుర్కోవాల్సిన కఠినమైన సమయం కారణంగా తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారని అంటున్నారు. యూఎస్ కాంగ్రేషనల్ రీసెర్చ్ సర్వీస్ నివేదికల ప్రకారం... ఇప్పటికే చాలా మంది భారతీయ ఉద్యోగులు గ్రీన్ కార్డుల కోసం దశాబ్ధాలుగా బ్యాక్ లాగ్ లను ఎదుర్కొంటున్నారని.. మరికొంతమంది శాశ్వత నివాసం కోసం **మిగతా 2లో..**

### ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు..

## మోసాలుగా మారుతున్నాయి

### మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి చంద్రబాబు పాలన పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు నెలల పాలన పైన ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ ప్రవేశ పెట్టలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. అధికార దుర్వినియోగం తీవ్రంగా ఉందని... రానున్న రోజుల్లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని జగన్ చెప్పుకొచ్చారు.. పశ్చిమగోదావరి జిల్లా పార్టీ నేతలతో జగన్ సమావేశం అయ్యారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా బడ్జెట్ ప్రవేశపెట్టలేదని.. బడ్జెట్ ప్రతిపాదిస్తే హామీలకు ఎంత కేటాయించాలో చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అది చెప్పలేకనే బడ్జెట్‌ను **మిగతా 2లో..**

## షర్మిల వద్దు.. కాంగ్రెస్ నేతల గుసగుస.. !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విషయంపై కాంగ్రెస్ నాయకులు తలోమాట మాట్లాడుతున్నారు. వాస్తవానికి ఈ ఏడాది జరిగిన ఎన్నికల తర్వాత.. పార్టీకి ఎలాంటి మార్కులు పడలేదు. కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విషయంపై కాంగ్రెస్ నాయకులు తలోమాట మాట్లాడుతున్నారు. వాస్తవానికి ఈ ఏడాది జరిగిన ఎన్నికల తర్వాత.. పార్టీకి ఎలాంటి మార్కులు పడలేదు. షర్మిల రాకతో పెరిగిన ఓటు బ్యాంకు కూడా లేదు. దీంతో ఎన్నికలకు ముందున్న జోష్ కాంగ్రెస్‌లో పెద్దగా కనిపించలేదు. అప్ప ట్లో నాయకులు షర్మిల చుట్టూ తిరిగారు. ఆమె వస్తే చాలు.. దర్శనం ఇస్తే చాలు అన్నట్టుగా వ్యవహరించారు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్లకు కేరాఫ్. అలాంటి **మిగతా 2లో..**

## కాంగ్రెస్ పెద్దల నెత్తిన కొండా గుది బండ



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఆమె కాంగ్రెస్ లో ఫైర్ బ్రాండ్. ఆమె వైఎస్సార్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె వైఎస్సార్ టైం 2009లో మొదటి సారి మంత్రి అయ్యారు. ఆయన మరణం తరువాత జగన్ వైపు వచ్చారు. ఆ టైం లో ఆమె అప్పటి కాంగ్రెస్ సీఎం రోశయ్యనే ధిక్కరించిన సందర్భాన్ని అంతా చూసారు. అంతే కాదు జగన్ కోసం ఆమె తన మంత్రి పదవిని తృణ ప్రాయంగా త్యజించారు. నిజానికి అప్పటికి ఆమెకి మంత్రి పదవి దక్కి కొద్ది నెలలు మాత్రమే అయింది. అయినా వైఎస్సార్ కుటుంబం పట్ల ఆమె చూపించిన విధేయత ముందు మంత్రి పదవి లెక్కలోకి రాలేదు. జగన్ తో ఆమె అలా కొన్నేళ్ల పాటు ప్రయాణించారు. ఇక విభజన తరువాత తెలంగాణాలో ఆమె చాలా పార్టీలు మారారు. అయినా **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)
# హస్తినకు బాబు పయనం

మొత్తం క్రమంలో బాబు ఢిల్లీ టూర్ ఇపుడు ఆసక్తిని పెంచుతోంది. ఢిల్లీలో బాబు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో పాటు ఇతర కేంద్ర మంత్రులను కలవబోతున్నారు.ఆయన ఏపీకి సంబంధించిన అనేక సమస్యలను కేంద్ర పెద్దల వద్ద ప్రస్తావిస్తారు అని తెలుస్తోంది. అలాగే కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసి విశాఖ రైల్వే జోన్ కి తొందరగా శంకుస్థాపన చేసే అంశాన్ని కూడా చర్చిస్తారు అని అంటున్నారు. అయితే చంద్రబాబు లడ్డూ వివాదం గురించి కూడా కేంద్ర పెద్దలకు వివరిస్తారు అని అంటున్నారు. అంతే కాదు ఏపీలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పాటు ఏపీలో విపక్ష వైసీపీ విషయంలో చేస్తున్న రాజకీయ పోరాటం గురించి వివరించే ప్రయత్నం చేస్తారు అని అంటున్నారు. చంద్రబాబు కేంద్ర పెద్దలతో ఈ విషయం మీద పూర్తిగా అన్నీ చెబుతారు అని అంటున్నారు. ఇక మరో వైపు చూస్తే జాతీయ స్థాయిలో చంద్రబాబు పొలిటికల్ గా బిగ్ ఫిగర్ గా ఉన్నారు. ఆయన ఢిల్లీ ఎపుడు వెళ్ళినా మీడియాతో మీట్ ఉంటుంది. ఈసారి మీడియా కూడా బాబు కోసం కాచుకుని ఉంటుంది. మరి మీడియాకు బాబు లడ్డూ ఇష్యూ మీద ఏమి చెబుతారు అన్నది కూడా చర్చగా ఉంది. వారిలో తెలుగువాళ్ళు ఎంతమంది? ఇక కీలక మిత్రుడు అయిన బాబు లడ్డూ ఇష్యూతో ఇబ్బంది పడిన తరువాత కేంద్ర బీజేపీ వైఖరి ఎలా ఉంటుంది. ఆయనకు భరోసా ఇచ్చి కలుపుకుని ముందుకు తీసుకుని వెళ్తారా లేక దీనిని పొలిటికల్ గా అడ్వాంటేజ్ గా తీసూంటారా అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి చూస్తే మిత్రులు వీక్ అయినపుడు కానీ ఇరకాటంలో పడినపుడు కానీ బీజేపీ వారిని మరింత తనకు అనుకూలంగా చేసుకోవడమే కమలం పార్టీ గతంలో ఎక్కువగా చేసిన దాఖలాలు ఉన్నాయని అంటున్నారు. ఏది ఏమైనా చంద్రబాబు ఢిల్లీ టూర్ లో ఈసారి రాజకీయ అంశాల మీద చర్చలే ఎక్కువగా ఉండవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

అమరావతి టు బందరు..

ఈ క్రమంలోనే తాజాగా బందర్ పోర్టు పనులను 2025నాటికి పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. రూ.3,669 కోట్ల అంచనాతో ఆ పోర్టు పనులు మొదలుబెట్టినా 24 శాతం మాత్రమే గత ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మరో 38.32 ఎకరాల భూమి అందిస్తామని చెప్పారు. ఈ పోర్టు మచిలీపట్నం అభివృద్ధికి దోహదపడుతుందని, అమరావతికి కూడా దగ్గరగా ఉంటుందని చెప్పారు. ఈ పోర్టుకు అవసరమైన రోడ్లు, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ స్ట్రీమ్ లైన్, నీటి సదుపాయం కల్పిస్తామని చెప్పారు. బందరు పోర్టును కంటైనర్ పోర్టు కింద ఇంటిగ్రేడ్ చేస్తే తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పోర్టు పనులను తన హయాంలో ప్రారంభిస్తే తర్వాత వచ్చిన పాలకులు విధానాలు మార్చి నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. వారి మాదిరిగానే తాను కూడా మార్పులు చేర్పులు చేస్తే విధ్వంసం చేసినట్లవుతుందని, అందుకే పనులను యథాతథంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు తెస్తామని, బీపీసీఎల్ ఏర్పాటు పై త్వరలో క్లారిటీ వస్తుందని చెప్పారు. పోలీస్ ల్యాండ్ లో కట్టిన వైసీపీ కార్యాలయంపై సమాచారం సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# పత్రికలకు కొత్త పని

ఉండేదన్న గడ్కరీ.. ఇప్పుడు మాత్రం చాక్లెట్ తింటే ఆ కవర్ ను జేబులో పెట్టుకొని ఇంటికి వచ్చి చెత్తబుట్టలో వేస్తున్న విషయాన్ని వెల్లడించారు. మహాత్మా గాంధీ జయంతి వేళ పరిశుభ్రతను పాటిస్తూ.. పర్యావరణ సంరక్షణకు పాటుపడాలంటూ పిలుపునిచ్చారు. ప్రజలు చాలా తెలివైనోళ్లుగా అభివర్ణించిన గడ్కరీ.. దేశంలో చాక్లెట్ కవర్లను రోడ్ల మీద పడేసే ప్రజలు.. అదే విదేశాలకు వెళ్లినప్పుడు మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తారన్నారు. మరి.. గడ్కరీ మాష్టారు చెప్పినట్లుగా పాన్ మసాలా నమిలి రోడ్ల మీద ఉమ్మేసే ఫోటోల్ని పత్రికల్లో ప్రచురిస్తారా? ఇప్పటికే పేజీలు తగ్గి బక్కిచిక్కిని పేపర్ లో గడ్కరీ చెప్పినట్లుగా ఫోటోలు వేయాలంటే ఎదురయ్యే స్థలభావం సంగతేమిటో

# సనాతన ధర్మానికి చట్టం కావాలి

చేయాలి. 7) ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మాత్రమే కాదు, విద్యా కేంద్రాలుగా, కళా కేంద్రాలుగా, ఆర్థిక కేంద్రాలుగా విలసిల్లాలి. 8) పర్యావరణ పరిరక్షణా కేంద్రాలుగా కూడా ఆలయాలు ఉండాలి. సంక్షేమ కేంద్రాలుగా కూడా పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోవాలి. ఆ దిశగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలి. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ధార్మిక సంఘాలు కూడా నడుంబిగించాలి.

నన్ను చూసి నవ్వారు.. అవహేళన చేశారు:

తన ప్రసంగాన్నికొనసాగిస్తూ.. దేశంలో ఇస్లాం, క్రైస్తవం, సిక్కిజం, బౌద్ధం ఇలా ఎన్నో మతాలు ఉన్నాయని, వాటిలోనూ ఎంతో మంచి ఉందని.. దీనిని చూసి హిందువులు నేర్చుకోవాల్సిన అంశాలు ఉన్నాయని తెలిపారు. సనాతన ధర్మం అన్ని ధర్మాలను, మతాలను గౌరవిస్తుందని.. అలాగని ఇలా కల్తీలు చేస్తే కూడా ఊరుకుంటారా? మౌనంగా ఉంటారా? అని హిందువులను ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి పవిత్ర ప్రసాదం కల్తీ జరిగితే.. ఒక భక్తుడిగా తన హృదయం రగిలిపోయిందన్నారు. దీనిని ప్రశ్నించేందుకే తాను ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టానని.. అయితే, ఇప్పుడు కూడా తనను కొందరు అవమానిస్తున్నారని, అవహేళనగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. లడ్డూలు కల్తీ అయిన మాట వాస్తవమేనని అన్నారు. ఇవే లడ్డూలను అయోధ్య రామమందిరానికి కూడా పంపించారని, దీంతో కోట్లాది మంది జంతువుల కొవ్వు కలిసిన లడ్డూలు తిన్నారని.. ఇది అపచారం కాదా? అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే సనాతన ధర్మం పాటించేవారంతా ఏకం కావాలని తాను దీక్ష చేపడితే.. దానికి కూడా కొందరు రాజకీయం జోడించి అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెచ్-1బీ వీసాలు

ఏకంగా 190ఏళ్లుగా వేచి ఉన్నారని.. ఈ సుదీర్ఘ అనిశ్చితి వారి పరిస్థితిని మరింత సమస్యాత్మకంగా మారుస్తోందని చెబుతున్నారు. అయితే... యూఎస్ వీసా విధానాలలో ఇటీవల చోటు చేసుకున్న పలు మార్పులు ఈ సవాళ్లను తీవ్రతరం చేస్తున్నాయనే చెప్పాలి. ఇందులో భాగంగా... హెచ్-1బీ వీసాల కోసం దరఖాస్తు రుసుము ఒక్కొక్కరినీ $10 నుంచి $215కి పెరిగింది. అంటే... ఈ పెరుగుదల 2150శాతం అన్నమాట. ఇదే సమయంలో పేపర్ ఫైలింగ్ ఫీజు కూడా $460 నుంచి $780కి పెరిగింది. అంటే.. ఇక్కడ పెరుగుదల 70%గా ఉంది. ఇలా కఠినతరమైన ఇమ్మిగ్రేషన్ ల్యాండ్ స్కేప్ లో.. తొలగింపులు, దీర్ఘకాల గ్రీన్ కార్డ్ వెయిటింగ్ లు, పెరిగిన వీసా ఫీజుల కారణంగా భారతీయ ఉద్యోగులు యూఎస్ లో స్థిరమైన ఉపాధి, రెసిడెన్సీని పొందేందుకు కష్టపడుతున్నరని అంటున్నారు.

# అజహర్‌పై ఈడీ నజర్ నోటీసులు

విజేతగా నిలవలేదు. 1992లో ఆస్ట్రేలియా-న్యూజిలాండ్, 1999లో ఇంగ్లండ్ లో జరిగిన ప్రపంచ కప్ లలో మన జట్టు సెమీస్ వరకు కూడా వెళ్లలేదు.

**హ్యాట్రిక్ సెంచరీలతో :** 1985లో టీమ్ ఇండియాలోకి వస్తూనే హ్యాట్రిక్ సెంచరీలు కొట్టాడు అజహర్. టెస్టుల్లో ఇప్పటికీ ఈ రికార్డు ఎవరికీ సాధ్యం కాలేదు. తనదైన మణికట్టు మాయాజాలంతో గొప్ప బ్యాట్స్ మన్ గా పేరు తెచ్చుకున్నాడు. మధ్యలో వేటుకు గురైనా.. తిరిగొచ్చాడు. అయితే, 2000 సంవత్సరంలో వెలుగులోకి వచ్చిన మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణం అతడి క్రీడా జీవితానికి తెరదించింది. దీంతో 99 టెస్టుల వద్దనే ఆగిపోయాడు. ప్రతి క్రికెటర్ కలగనే 100 టెస్టుల మైలురాయిని అందుకోలేకపోయాడు. అటువైపు బీసీసీఐ కూడా అజహర్ పై నిషేధం విధించింది. క్రికెట్ వ్యవహారాలకు సంబంధించి పదేళ్లకు పైగా ఎలాంటి పదవీ చేపట్టలేకపోయాడు. భారత క్రికెట్ దిగ్గజాల జాబితాలోనూ అతడికి చోటు దక్కలేదు.

**మొరాదాబాద్ ఎంపీ :**

2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున యూపీలోని మొరాదాబాద్ నుంచి అజహరుద్దీన్ ఎంపీగా ఎన్నికయ్యాడు. ఆ పదవిలో ఉండగానే 2012 నవంబరు 8 న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజనల్ బెంచ్ మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి విముక్తుడిని చేసింది. 2019లో హెచ్ సీఏ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 2014లో రాజస్థాన్ లోని టోంక్ సవాయ్ మాదోపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన తర్వాత అజహర్.. 2018లో తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితుడయ్యాడు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అవకతవకలపై అజహర్ కు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ గురువారం సమన్లిచ్చింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తొలిసారి సమన్లు అందుకున్న ఆయన గురువారం ఈడీ ముందు హాజరుకావాల్సి ఉంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంకు సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి.

# మోసాలుగా మారుతున్నాయి

ప్రవేశ పెట్టలేదని వివరించారు. వైసిపి హయాంలో ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసామని గుర్తు చేశారు. ఏ పథకానికి ఎంత బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టంగా చెప్పామని వివరించారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ నిధులను విడుదల చేసి అండగా నిలిచామని జగన్ పేర్కొన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదన్నారు. నాటి వైసిపి, నేటి పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించారని చెప్పారు. ఎవరి పాలనలో తమకు మేలు జరిగిందో జనం అర్థం చేసుకుంటున్నారని వివరించారు. చంద్రబాబు అబద్ధాలు మోసాలుగా మారుతున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారుతున్నాయి అన్నారు. ఆరోగ్యశ్రీ అటకెక్కిందని, రైతులకు పెట్టుబడి సాయం కూడా పోయిందని జగన్ పేర్కొన్నారు. వైసిపి హాయంం కంటే ప్రస్తుతం ఇసుక రేటు అధికంగా ఉందని చెప్పారు. ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఒక్క పైసా కూడా రావటం లేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మద్య నియంత్రణకు పెద్దపీట వేసినట్లు వివరించారు. కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని.. ఓపికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల తరపున పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరిన జగన్ మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే అంటూ ధీమా వ్యక్తం చేశారు.

# బరిలోకి వంగవీటి

అయితే గౌతం రెడ్డితో పోటీ ఎంతో కొంత టఫ్ అవుతుందా అన్న ఆలోచనలో టీడీపీ కూటమి భావిస్తూ రెండవ ఆలోచన చేస్తోంది అని అంటున్నారు. అదెలా అంటే వంగవీటి రాధాకృష్ణ అని ప్రచారం సాగుతోంది. వంగవీటి రాధాక్రిష్ణకు గౌతం రెడ్డికి ఇద్దరూ వైసీపీలో ఉన్నపుడు వివాదం ఉంది. ఈ ఇద్దరి వివాదం వల్లనే రాధా వైసీపీని వీడిపోయారు అని కూడా టాక్ ఉంది. ఇక వంగవీటిని దించడం వెనక ఇదే ప్రధాన కారణం అని అంటున్నారు. పాత వివాదాన్ని రాజేస్తే ఆ ఊపులో సామాజిక రాజకీయ సమీకరణల్లో వంగవీటి రాధాకృష్ణ నెగ్గుకుని సులువుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుచుకుని వస్తారు అని టీడీపీ అంచనా వేస్తోంది. మరో వైపు చూస్తే రాధా అయితే జనసేన కూడా నూటికి నూరు శాతం సహకరిస్తుంది అని అంటున్నారు. ఇక రాధా కనుక ఎమ్మెల్సీగా గెలిచి వస్తే ఆయన కోసం కేబినెట్ బెర్త్ ని కూడా రెడీ చేసి పెట్టినట్లుగా వార్తలు వస్తున్నాయి. రాధాక్రిష్ణ ఘనమైన రాజకీయ చరిత్ర కలిగిన వారు. వంగవీటి రంగా వారసుడు. అయినా ఆయన జీవితంలో ఒకేసారి గెలిచారు. 2004 తరువాత ఆయనను గెలుపు పిలుపు వరించలేదు. ఆయన వరసగా 2009లో ప్రజారాజ్యం నుంచి, 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. 2019లో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చినా టికెట్ దక్కలేదు. 2024లోనూ సేమ్ సీన్ రిపీట్ అయింది. దాంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రాధా మాత్రం రాజకీయంగా ఏమీ కాకుండా మిగిలిపోయారు. అయితే రాధాను ఎమ్మెల్సీగా గెలిపించుకుని మంత్రిని చేయాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో సామాజిక సమీకరణల నేపథ్యంలో రాధాకే మంత్రి పదవి ఖాయమని అప్పట్లో ప్రచారం సాగింది.మరి అది నెరవేరాలీ అంటే రాధాను ఎమ్మెల్సీగా నిలబెట్టాలి. గెలిపించుకోవాలి. మొత్తానికి రాధా అనుచరులు అభిమానులు ఆశిస్తున్నట్లుగా ఆయనకు టీడీపీ అధినాయకత్వం లిఫ్ట్ ఇస్తుందా అన్నది కూడా చర్చగా ఉంది.

# షర్మిల వద్దు.. కాంగ్రెస్ నేతల గుసగుస.. !

రెడ్లు కూడా ఇప్పుడు షర్మిల వద్దు అనే మాట వినిపిస్తుండడం గమనార్హం. ఇటీవల రెండు మాసాలుగా అంతర్గత చర్చల్లోనూ షర్మిలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. సరే.. ఇదంతా పోసుగోలు అని షర్మిల బ్యాచ్ కొట్టేసినా.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను తాజాగా సీనియర్ నాయకుడు, మాజీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అధిష్టానానికి లేఖ రూపంలో రాసుకొచ్చారు. షర్మిల అజెండాను గమనించండి! అని ఆయన పేర్కొన్నట్టు పార్టీలో చర్చగా మారింది. నిజానికి పార్టీ ఓటు బ్యాంకు పెరగాల్సిన సమయం ఇదేనన్నది సీనియర్లు చెబుతున్న మాట. వచ్చే ఏడాదిన్నరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ప్రజలను మోటివేట్ చేసేలా ఎలాంటి కార్య క్రమాలకు ఆమె దిగడం లేదన్నది సీనియర్లు చెబుతున్న మాట. తనకు నచ్చిన రీతిలో అజెండాను రూపొందించుకుంటున్నారన్న వాదనను వీరు ఆది నుంచి వినిపిస్తున్నారు. ఇక, ఇప్పుడు కూడా అదే అజెండాతో ముందుకు సాగుతున్నారని విజయవాడ నాయకులు కూడా తాజాగా అభిప్రాయపడుతున్నారు. ఇలా అయితే.. మరో పదేళ్లకు కూడా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు పెరగదని చెబుతున్నారు. అధిష్టానం అన్నీ గమనిస్తున్నట్టు మేం భావిస్తున్నాం. కానీ, ఇలాంటి పద్ధతి కరెక్ట్ కాదు అని విజయవాడకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు మీడియా ముందే అనేశారు. తాజాగా విశాఖలో ఉక్కు కార్మికులకు మద్దతుగా షర్మిల వెళ్లిన విషయం తమకు తెలియదని ఆయన చెప్పారు. ఇలా అయితే.. పార్టీలో ఐక్యత లోపిస్తుందన్నది ఆయన ఆవేదనగా ఉంది.

## రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లకు
# జ్యోతుల శుభాకాంక్షలు



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చెర్మనుగా నియమితులైన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్‌కు కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, శంఖవరం జనసేనపార్టీ అధ్యక్షులు మేకల కృష్ణ సంయుక్తంగా గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నంలోని శివశంకర్ నివాసానికి వెళ్ళి తమ్మిరెడ్డిని పూల మాలతో సత్కరించి, పూల గుత్తిని బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వేములపాటి అజయ్ కుమార్ ను కూడా శ్రీనివాసు, కృష్ణ ద్వయం కలిసి పూల చెండును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట మెహర్ సుధీర్‌ను కాకినాడలోని ఆయన స్వగృహంలో శ్రీనివాసు, కృష్ణ ద్వయం కలిసి అయనకు పువ్వుల బోకెను అందించి శుభాకాంక్షలు చెప్పారు. కాకినాడ సూపర్ బజార్ పాలక మండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రెసింగి ఆదినారాయణను ఆయన స్వగృహంలో శ్రీనివాసు, కృష్ణ ద్వయం కలిసి ఆయనకు కూడా పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. జనసేన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ఆదర్శవంతమైన వ్యక్తని, ఆయన భావజాలం, అడుగుజాడల్లో ప్రయాణించే వారు అందరూ ఆయనలాగే ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ శాసన సభ్యునిగా పోటీ చేసినప్పుడు వేములపాటి అజయ్‌కుమార్ తో కలిసి పనిచేసామని, అజయ్‌కుమార్ మంచి విద్యావేత్త, మంచి వక్తని, పార్టీ నియమావళికి అనుగుణంగా క్యాడర్ ను నడిపించడంలో రాజీపడరని, అందువలనే అజయ్‌కుమార్ ను జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టౌన్‌షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారని పేర్కొన్నారు. కాకినాడలో సేవా దృక్పథం, మృదు స్వభావం గల జనసేన సీనియర్ నాయకులు తోట మెహర్ సుధీర్ జనసేన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఆ పదవిని జనసేనాని ఇచ్చారని వెల్లడించారు. కాకినాడ మత్స్యకార సీనియర్ నాయకులు, ప్రజారాజ్యం పార్టీ కాలం నుండి కూడా మెగా ఫ్యామిలీ అభిమాని ప్రెసింగి ఆదినారాయణ కాకినాడ సూపర్ బజార్ పాలక మండలి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషకరమైన విషయమని జ్యోతుల శ్రీనివాసు ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో జ్యోతుల శ్రీనివాసు వెంట జనసేన నాయకులు నల్లం శ్రీనివాసు టబుల్లేట్ వాసుఉ, దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ శాఖ నాగేశ్వరరావు టనాగుఉ, పంచాయతి వార్డు సభ్యులు వెలుగుల సతీష్, గొల్లపల్లి శ్రీనివాసు, ఉమ్మిడి బోడకొండ, కొమ్మూరి కృష్ణ, కాపారపు వెంకటరమణ టపూసలుఉ, జ్యోతుల శ్రీనివాస్ టవాసుఉ, శాఖ సురేష్, కొలా నాని, చేబ్రోలు గ్రామ జనసేన నాయకులు గంటా గోపి, సఖినాల లచ్చబాబు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పెద్దల నెత్తిన కొండా గుది బండ

రాజయోగం మంత్రి యోగం పట్టలేదు ఎట్టకేలకు ఇపుడు మంత్రి అయ్యారు. కేవలం పది నెలల పదవిని మాత్రమే ఆమె అనుభవించారు. ఇంకా చాలా కాలపరిమితి చేతిలో ఉంది. ఇంతలోనే ఆమె అతి పెద్ద వివాదంలో పడ్డారు. తాను మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీని కూడా ఆమె పూర్తిగా ఇబ్బందుల్లో నెట్టేశారు. అలా ఆమె చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ నెత్తిన అతి పెద్ద బండ వేశారు అని అంటున్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రత్యర్థి కేటీఆర్ ని బదనాం చేయడానికే అయినా వాటి వెనక బాధితులు వేరే వారు ఉన్నారు. ఇపుడు టోటల్ టాలీవుడ్ నే కన్నెర్ర చేసే పరిస్థితి ఏర్పడింది. ఈ మొత్తం పరిణామాలను ఆమె అసలు ఊహించి ఉండరు. ఒక మహిళ అయి ఉండి బాధ్యతతో కూడిన పదవిలో ఉన్న కొండా సురేఖ ఇపుడు పూర్తిగా చిక్కుల్లో పడిపోయారు. ఆమె తాను అంటున్నది చేస్తున్నది ఆరోపణలు. అవి రేపటి రోజున కోర్టు ముందుకు వెళ్ళినపుడు నిరూపించాల్సి ఉంటుంది. గాలి మాటలు కావు అని చెప్పాల్సి ఉంటుంది. బయట చూస్తే చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతారు. కానీ ఆధారాలు వేటికీ ఉండవు, ఇపుడు కొండా సురేఖ మీద సినీ నటుడు అక్కినేని నగార్జున న్యాయ పోరాటానికి సిద్ధం అయ్యారు. అయన పరువు నష్టం దావాని నాంపల్లి కోర్టులో వేశారు. దాంతో కొండా సురేఖ పూర్తిగా ఇరుకున పడిపోయారు అనే అంటున్నారు. ఆమె కోర్టు ముందుకు వెళ్ళి ఆధారాలు లేని ఆరోపణలు చేశారు అని కనుక బయటకు వస్తే అపుడు ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీకి కూడా బిగ్ ట్రబుల్స్ స్టార్ట్ అవుతాయి. ఒక వైపు చూస్తే కాంగ్రెస్ గతానికి భిన్నంగా ఎంతో కొంత ఐక్యత ప్రదర్శిస్తున్నా అదంతా ఒక టైం వరకే అని అంటున్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో కూల్చివేతల విషయంలో సీనియర్ నేత మధు యాష్కి ప్రభుత్వంతో విభేదిస్తున్నారు. ఆయన పేదలకు ఏమైనా జరిగితే ప్రభుత్వాన్ని సైతం ప్రశ్నిస్తాను అని అన్నట్లుగా వార్తలు వచ్చాయి. అలాగే చాలా మంది సీనియర్లు హైడ్రా ఇష్యూలో భిన్నంగా స్పందిస్తున్నారు. నిజానికి ఇలాంటి ఆక్రమణల విషయంలో కూల్చివేతలు వంటి కఠిన నిర్ణయాల విషయంలో సొంత పార్టీల నుంచే మద్దతు తక్కువగా ఉంటుంది. ఎందుకు అంటే అందరూ అందరే కాబట్టి అని అంటున్నారు. ఇక రేవంత్ రెడ్డి పది నెలల పాలన పూర్తి అయింది. ఆయన వరకూ బాగానే ఉంటున్నా సమస్యలు అసలైనవి ఇపుడే మొదలయ్యాయి అంటున్నారు. టాలీవుడ్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎపుడూ సానుకూలంగా ఉంటూనే వచ్చాయి. అయితే ఇపుడు మాత్రం ఇలాంటి ఆరోపణల వల్ల గ్యాప్ పెరుతుంది అని అంటున్నారు. మంత్రి సురేఖ చేసిన దాని మీద ఇండస్ట్రీ పెద్దలు అయితే గుర్రుగా ఉన్నారు. అదే సమయంలో పౌర సమాజం కూడా ఆగ్రహంగా ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కొండా సురేఖ ఇష్యూ అంత తేలికగా క్లోజ్ అవుతుందా అన్నదే చర్చగా ఉంది. ఈ విషయంలో ఆమె మీద యాక్షన్ ని డిమాండ్ వస్తోంది. మరి ఆమె ఫైర్ బ్రాండ్ ఆమెను ఉంచినా లేక తప్పించినా చిక్కులు తప్పవని కూడా అంటున్నారు. మొత్తానికి కొండా సురేఖ బండ విపక్షం బీఆర్ఎస్ మీద పడలేదు, సొంత పార్టీ మీదనే పడింది అని అంటున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఏ రకమైన తీరుతో ముందుకు వెళ్తుందో చూడాల్సి ఉంది.

# అసలు మార్పు ప్యాలెస్‌లోనే జరగాలి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తాజా ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నుంచి పోయేవారే తప్ప.. ఆ పార్టీలోకి వచ్చే నాయకు లు అంటూ ఎవరూ కనిపించలేదు. పైగా కీలక కూసాల వంటి నాయకులు కదిలిపోయారు. బాలినేని, ఉదయభాను.. వంటి వారు పొరుగు పార్టీల్లోకి మారిపోగా ఆళ్ల నాని వంటి వారు సైలెంట్ అయిపోయి.. రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకొన్నారు. ఆయా విషయాలపై పార్టీ అధినేత జగన్ చింతించారో లేదో చెప్పడం కష్టమే. ఎందుకంటే.. పార్టీని కార్పొరేట్ స్థాయిలోనే ఆయన నడిపిస్తున్నారు. ఇక, నిన్న మొన్నటి వరకు పరిస్థితి ఎలా ఉన్నా.. ఇప్పుడు చేతులు కాలిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో హుటాహుటిన పార్టీ డెవలప్ మెంటుపై జగన్ దృష్టి పెట్టారు. తాజాగా నిర్వహించిన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో పార్టీని ఏవిధంగా అభివృద్ధి చేయదలచిందీ ఆయన చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయిలో ఏ పార్టీ కూడాలేని విధంగా తమ పార్టీ ఉండనుందని చెప్పుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ఎంతో మందికి అవకాశం ఇచ్చామని.. ఇప్పుడు కూడా ఇస్తున్నట్టు తెలిపారు. కానీ, వాస్తవం చూస్తే.. పదవులు తీసుకున్నవారు.. మాత్రం మౌనంగా ఉన్నారు. పదవులు రానివారు.. దూర మయ్యారు. ఇదీ ఇప్పుడు వైసీపీ పరిస్థితి. ఇప్పటికీ క్షేత్రస్థాయిలో అనేక మంది నాయకులు సైలెంట్‌గానే ఉన్నారు. పార్టీ అధినేత పట్ల విధేయతను కూడా చూపించలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్టీ డెవలప్ మెంటు అంటే.. కేవలం నాలుగు మీటింగులు పెట్టి.. నాలుగు పదవులు పంచడం కాదనేది వాస్తవం. ఇది వర్కవుట్ అయ్యే పరిస్థితి కూడా కాదని అంటున్నారు. జగన్ తనను తాను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేసమయంలో క్షేత్రస్థాయి కేడర్‌కు మరింత చేరువ కావాలి. నాయకులకు అందుబాటులో ఉండాలి. ఏ సమస్య వచ్చినా.. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా.. కాచుకునేలా వ్యవహరించాలి. అప్పుడు కానీ పార్టీ అభివృద్ధి బాట పట్టే పరిస్థితి ఉండదు. అప్పుడు కానీ.. పార్టీ పుంజుకునే పరిస్థితి కూడా రాదు. నిజానికి ఇప్పుడు మీటింగుకు వచ్చిన వారిలో చాలా మంది మనసు ఒక చోట ఉంటే.. మనుషులు మరో చోట ఉండడం గమనార్హం. కాబట్టి .. అసలు మార్పు ప్యాలెస్‌లోనే జరగాలన్నది వాస్తవం.

## ఎడిటర్ వాయిస్

### మరో నిదర్శనం

బిజెపి ఏలుబడిలో దర్యాప్తు సంస్థలు దుర్వినియోగమవుతున్న తీరుకు ఎన్‌డిటివి మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్ ల ఉదంతమే తాజా ఉదాహరణ! 2017లో వీరిపై నమోదు చేసిన కేసును సిబిఐ మంగళవారం మూసివేసింది. ఏడు సంవత్సరాల సుదీర్ఘ దర్యాప్తు కూడా ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సిబిఐకి ఈ చర్య తప్పనిసరిగా మారింది. కేసు క్లోజర్ రిపోర్టులో కూడా ఇదే విషయాన్ని సిబిఐ అధికారులు పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రజా కంటక విధానాలపై ఎలుగెత్తిన ఎన్‌డిటివిని గౌతమ్ అదానీ స్వాధీనం చేసుకుని, దాని నోరు పూర్తిగా నొక్కేసిన తరువాతే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఐసిఐసిఐ బ్యాంకుకు 48 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారంటూ 2017 జూన్‌లో వీరిపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2009లో జరిగిన రుణ సెటిల్మెంట్‌లో ఉద్దేశపూర్వకంగా మోసపూరిత విధానాలు అవలంబించడం ద్వారా బ్యాంకుకు 'రాయ్ 'లు ఈ నష్టం కలిగించారని సిబిఐ ఆరోపించింది. తమకు నష్టం కలిగిందంటూ ఐసిఐసిఐ బ్యాంకు ఎటువంటి ఫిర్యాదు చేయకుండానే, ఒక ప్రైవేటు వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిబిఐ ఈ దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం! ఈ చర్యను సిబిఐకి చెందిన మాజీ ఉన్నతాధికారులు సైతం తప్పు పట్టారు. అయినా, సిబిఐ 'రాయ్'ల నివాసాలతో పాటు ఎన్‌డిటివి కార్యాలయాలపైనా దాడులు చేసి భయోత్పాతాన్ని సృష్టించింది. 2019లో 35కు పైగా షెల్ కంపెనీలు వున్నాయంటూ మరో కేసును దాఖలు చేసింది. ఈ చర్యలను పత్రికా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేశారు. ప్రతిపక్షాలు కూడా వీరికి మద్దతు తెలిపాయి. అయితే, అధికారంలో ఉన్న వారికి అత్యంత విశ్వసనీయంగా ఉండటానికే అలవాటు పడిన సిబిఐ వీటిని ఏమాత్రం పట్టించుకోలేదు. సిబిఐతో పాటు ఇడి, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్లు కూడా రంగంలోకి దిగాయి. 2022లో గౌతమ్ అదానీ గ్రూపు దొడ్డిదారిన ఎన్‌డిటివిని స్వాధీనం చేసుకుంది. ఎలాంటి ఆధారాలను చూపలేక సిబిఐ కేసును క్లోజ్ చేయడంతో ఈ వేధింపులు ఎందుకు జరిగాయో, ఎవరికోసం జరిగాయో దేశమంతా స్పష్టమైంది. స్వతంత్ర మీడియా సంస్థగా 'రాయ్'ల హయాంలో ఎన్‌డిటివి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. ప్రజలను చీల్చే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగాను, రైతాంగ ఆందోళనలకు మూల కారణాల వంటి అంశాలపైనా ఎన్నో కథనాలను ప్రసారం చేసింది. ఎన్‌డిటివిని అదానీ స్వాధీనం చేసుకోవడం స్వతంత్ర మీడియాపై జరిగిన పెను దాడిగా పలువురు అభివర్ణించారు. తనకు గిట్టని వారిపై మోడీ సర్కారు అమలు చేసే కక్ష సాధింపు చర్యలకు అది నిదర్శనం. ఈ తరహా కథనాలను వెలుగులోకి తీసుకొచ్చినందుకే న్యూస్‌క్లిక్ ఎడిటరైన 74 సంవత్సరాల ప్రబీర్ పురకాయస్థపై మోడీ ప్రభుత్వం విరుచుకుపడింది. విదేశాల నుండి అక్రమంగా నిధులు వచ్చాయని ఆరోపిస్తూ 225 రోజుల పాటు జైలులో నిర్బంధించింది. అరెస్టుకు ముందు ఆయన నివాసం, కార్యాలయాలపై దాడులు చేసి భయోత్పాతం సృష్టించింది. చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆయన అరెస్టును, రిమాండ్‌ను చట్ట వ్యతిరేకమైనవిగా పేర్కొంటూ బెయిల్ మంజూరు చేసింది. 2018లో ప్రారంభమైన ఈ కేసులో వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది హక్కుల కార్యకర్తలను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసి నిర్బంధించింది. వీరిలో ఒక్కరిపై కూడా ఇంత వరకు ఆరోపణలు నిరూపితం కాలేదు. దీంతో ఒకరి తరువాత ఒకరు బెయిల్‌పై విడుదలవుతున్నారు. ఉపా కేసుల్లో కేవలం 2.8 శాతం మందిపైనే నేరం రుజువై శిక్ష పడుతున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. ఈ తరహా అణచివేత విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటం చేయడమే ప్రజాతంత్ర శక్తుల కర్తవ్యం!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## గుర్తింపునకు నోచుకోని ఫార్మసిస్టులు



జీవిత కాలంలో ఏదో ఒక సమయంలో రోగాల బారిన పడుతుంటాం. ఆ జబ్బు నయం చేసేందుకు కావాల్సింది ప్రధానంగా ఔషధం. వీటి తయారీలో కీలకంగా వ్యవహరించేవారే ఫార్మసిస్టు. కోవిడ్ బారిన పడి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనల నుంచి కుటుంబాలు ఇంకా తేరుకోనేలేదు. మానవ సమాజాన్ని అల్లకల్లోలం చేసిన ఈ మహమ్మారిని రూపుమాపేందుకు జరిగిన కృషిలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషించారు. వ్యాక్సిన్లు తయారు కావడానికి అహర్నిశలు కృషి చేసి కోట్లాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత వారికి దక్కుతుంది. ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకూ పెరిగిపోతున్న కొత్త కొత్త రోగాలకు తగ్గట్టుగా వైరస్‌లను దృష్టిలో పెట్టుకొని కొత్త ఔషధాలను తయారు చేయడం, నివారణ మార్గాలను కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైనది. ఔషధ తయారీ వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించటం, వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం, తగు సూచనలు, సలహాలు ఇవ్వడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టుల పాత్ర వెలకట్ట లేనిది. కానీ ఫార్మసిస్టులకు మన దేశంలోని పాలక వర్గాలు సరైన గుర్తింపు ఇవ్వడం లేదు. దీంతో వారి సేవల్ని ప్రజలు నియోగించు కోలేకపోతున్నారు. రోగికి, డాక్టర్‌కు మధ్య ఫార్మసిస్టు వారధి లాంటి వాడు. వ్యాధిని గుర్తించి తగిన మందులు సూచించేవాడు వైద్యుడైతే%ూ%ఔషధ ఎంపిక, మోతాదు వినియోగం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్ట్ మాత్రమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్ లేనప్పుడు రోగికి చికిత్స చేసేది ఫార్మసిస్టే. కేంద్ర ఆరోగ్య శాఖ 'జాతీయ ఆరోగ్య విధానం-2017' ఫార్మసిస్టుల విశిష్టతను గుర్తించింది. అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఏర్పాటైన స్టడీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కమిటీ చిన్నపాటి వైద్యశాలలో కూడా ముగ్గురు ఫార్మసిస్టులు ఉండాలని 1966వ సంవత్సరం లోనే సిఫారసు చేసింది. అభివృద్ధి చెందిన దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ దేశాలు, సౌదీ అరేబియాలలో ఫార్మసిస్టులకు పెద్ద పీట వేస్తున్నారు. ఫార్మసిస్టు బ్రాంచ్ వన్ మెడికల్ పరిధిలోకి వస్తారు. కానీ ప్రభుత్వాలు పారామెడికల్ కింద చూస్తున్నాయి. ఫార్మసిస్టులకు రాష్ట్ర స్థాయిలో విడిగా డైరెక్టర్‌ను ఏర్పాటు చేయాలి. ఇన్ సర్వీసు ఫార్మసిస్టులకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్, డ్రగ్ అనలిస్ట్, డైటీషియన్ పోస్టులలో 30 శాతం కోటా కేటాయించాలి. ఆర్‌బిఎస్‌కె, 104, యూ పిహెచ్‌సి, ఎన్‌హెచ్‌ఎం, ఇతర అన్ని స్కీమ్‌లు, ఇతర ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్న ఫార్మసిస్టులు అందరికీ సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనమివ్వాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఫార్మసిస్టులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలి. ప్రతి జిల్లా కార్యాలయంలో ఫార్మసీ సూపర్‌వైజర్ పోస్ట్, ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులను వెంటనే మంజూరు చేయాలి. అన్ని బస్తీ, పల్లె దవాఖానాలలో ఫార్మసిస్టులను నియమించి ఆరోగ్య భారతానికి పాలకులు కృషి చేయాలి.

## హమ్మో.. దోమా!



ఓ వైపు జ్వరాలు స్వైరవిహారం చేస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా, బర్డ్‌ఫ్లూ, మంకీఫాక్స్.. ఇలా ఒకటేమిటి ఎన్నో జ్వరాలు జనాలను ఊపిరి ఆడనీయకుండా చేస్తున్నాయి. వీటన్నింటికి ఏకైక కారణం దోమలు కుట్టడం. కొన్ని దోమల వలన మలేరియా, ఎనాఫిలస్ వ్యాధులు రావడం మనకు తెలుసు. అయితే ఇటీవల దోమకాటు వలన తరచుగా తీవ్రమైన వ్యాధులు, కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రాణాంతక జీవులుగా మారాయి దోమలు. సర్ రోనాల్డ్ రాస్ తొలిసారి ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవునికి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. ఈ దోమల నివారణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఆ తేదీన కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'ప్రపంచ క్షేమం కోసం మలేరియా, ఇతర ప్రాణాంతక వ్యాధులను వ్యాపింప జేస్తున్న దోమలపై నిరంతరం, వేగంగా పోరాడాలి' అనే థీమ్‌ను డబ్ల్యుహెచ్‌ఓ ప్రకటించింది. దోమలు కూడా రోజురోజుకు వాటి సామర్థ్యం పెంచుకుని, మరిన్ని వ్యాధులను వ్యాపింప జేస్తున్నాయి. వీటిలో ఏడిస్ ఈజిప్టి జాతికి చెందిన దోమ డెంగ్యూ, పసుపు జ్వరం, జికా, ఇతర వ్యాధులకు కారణమయ్యే వైరస్‌లను వ్యాప్తి చేస్తోంది. ఇవి ఏడాదికి పదికోట్ల కంటే ఎక్కువ వైరస్‌నే ప్రపంచమంతా వ్యాపింపజేస్తున్నాయి. అనాఫిలిస్ గాంబియా అనే మరో దోమ మలేరియాకు కారణమైన పరాన్నజీవిని వ్యాపింప జేస్తుంది. ఒక్క మలేరియా వల్లనే ప్రతి సంవత్సరం నాలుగు లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక.

దోమలపై దాదాపు వంద సంవత్సరాలకు పైగా పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన శాంటా బార్బరా అధ్యయన బృందం ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఆ వివరాలలోకి వెళ్తే..

**ఇన్‌ఫ్రారెడ్ డిటెక్షన్ :** ప్రతి ప్రాణి శరీరం కొంత ఉష్ణోగ్రతను కలిగి ఉంటుంది. మానవ శరీరం నుండి 12 మైక్రాన్ల తరంగ దైర్ఘ్యంలో రేడియేషన్ విడుదలవుతుంది. ఈ రేడియేషన్, శ్వాసక్రియ ద్వారా విడుదలయ్యే కార్బన్ డై ఆక్సైడ్ సహాయంతో దోమలు మనిషి ఉనికిని కనిపెడతాయని పరిశోధనలో తేలింది. 'మా అధ్యయనంలో ఈడెస్ ఈజిప్టి జాతి దోమ మనిషి ఉనికిని గుర్తించడంలో అనూహ్యమైన నైపుణ్యాన్ని కలిగి ఉంది అని తెలిసింది. అంతేకాదు అనేక కొత్త విషయాలు కూడా తెలిశాయి' అంటారు బృందంలోని ప్రొఫెసర్ క్రెయిగ్ మాంటెల్, పోస్ట్‌డాక్టోరల్ పరిశోధకుడు, సహ రచయిత అయిన నికోలస్ డిబ్యూబియన్. 'సహజంగా పిట్ వైపర్స్ అనే పాములు హీట్ సెన్సింగ్ పిట్ ఆర్గాన్ ద్వారా శత్రువును గుర్తిస్తాయి. అదే హీట్ సెన్సింగ్ ఆర్గాన్ దోమలకు ఉండటం మమ్మల్ని ఆశ్చర్య చకితుల్ని చేసింది' అంటుంది ఈ బృందం.

**పెగ్ ఇన్ పిట్ :** దోమ యాంటెన్నా చివర పెగ్-ఇన్-పిట్ (స్పర్శ, వాసన, రుచి, వేడి, చలిని గుర్తించే చిన్న వెంట్రుకలు) నిర్మాణాలను కలిగి ఉంటుంది. వీటిలో ట్రాన్సియెంట్ రిసెప్టర్ పొటెన్షియల్ చానెల్స్ (జంతుకణ నిర్మిత ప్లాస్మాపొర) అనే జన్యువులు ఉంటాయి. ఇవే ఇన్‌ఫ్రారెడ్ డిటెక్టర్‌లు. ఇవి ఇన్ఫ్రారెడ్ రేడియేషన్‌ను వెంటనే గ్రహిస్తాయి. వీటి ద్వారా దోమలు తక్కువ వెలుతురులోనే మనిషి ఉనికిని తెలుసుకుంటాయని పరిశోధనల్లో తెలిసింది. మన శరీరం నుండి వెలువడే వేడి, దోమలో ఉండే న్యూరాన్‌లను తాకుతుంది. వేడి నుండి వచ్చే శక్తి విద్యుదయస్కాంత తరంగాలుగా మార్చబడినప్పుడు ఎక్కువ దూరం ప్రయాణిస్తుంది. దాని ద్వారా దోమలు రేడియేషన్‌ను పరోక్షంగా గుర్తిస్తాయి. దీని ప్రభావం 70 సెం.మీ (2.5 అడుగులు) ల వరకు ఉంటుంది. దాదాపు పది సెం.మీ. దూరం నుంచే మన శరీరంపై పెరుగుతున్న ఉష్ణోగ్రతను నేరుగా పసిగట్టగలుగుతాయి. ఎందుకంటే దోమల కళ్ళలో ఉండే రోడాప్సిన్ (రెటీనాలోని రాడ్ కణాలను ప్రేరేపించే) ప్రోటీన్‌కు కాంతి (ఇన్‌ఫ్రారెడ్ రేస్) ని గుర్తించే శక్తి చాలా తక్కువగా ఉంటుంది. ఎలాగంటే దోమల యాంటెన్నాలలో హీట్ సెన్సింగ్ న్యూరాన్లు ఉన్నాయి. వాటిని తొలగించి, చేసిన పరిశోధనల్లో ఈ విషయాలు వెల్లడైనట్లు బృందం తెలిపింది.

**నివారణ కోసం :** ఇంటి పరిసరాలు, చుట్టుపక్కల వాతావరణం శుభ్రంగా ఉండేలా చూడాలి. పడుకునేటప్పుడు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా ఉండి, వదులుగా ఉన్న దుస్తులను ధరించాలి. దోమతెరలు ఉపయోగించాలి. అవసరాన్ని బట్టి పెర్మెత్రిన్ అనే కీటక సంహారిణిని దోమతెరలపై పిచికారీ చేయాలి. ప్రతి సంవత్సరం సుమారు ఒక వంద కోట్ల మంది ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారని బృందంలోని డా. చందేల్ చెప్పారు. వాతావరణ మార్పు కూడా ప్రపంచ వ్యాప్తంగా దోమల వ్యాప్తికి కారణం. దోమలను అణిచివేసేందుకు అందరూ కంకణం కట్టాలి. దోమల నుంచి మనల్ని మనం కాపాడుకోవాలి.

## కనుమరుగౌతున్న కరచాలనాలు



కరచాలనం (షేక్ హ్యాండ్) నాకు ఇష్టమైన పలకరింపు విధానం. నమస్కారం పెట్టడంలో భక్తి, గౌరవం ఉండగా కరచాలనంలో దగ్గరతనం, స్నేహం ఉంటాయి. ఈ పురాతన ప్రక్రియ అన్ని దేశాల్లో ఉంది. జపాన్‌లో ఉందో లేదో డౌటు. వాళ్లయితే వంగి పలకరించు కుంటారు. క్రీస్తుపూర్వం ఐదో శతాబ్దం తాలూకు చిత్రాల్లో కూడా కరచాలనం చేస్తున్న బొమ్మలు కనబడతాయి. వ్యాపార వ్యవహారాల్లో, క్రీడల్లో, వివిధ అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో, కలిసినప్పుడో, విడిపోయేటప్పుడో, సంధి కుదిరినపుడో, పరిచయం అవుతూనో షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడం కనబడుతూ ఉంటుంది. అయితే గమనిస్తే ఈ మధ్య అది రొటీన్‌గా ఉండడం తగ్గినట్లు తెలుస్తోంది. బహుశా కరోనా తర్వాత ఆ అలవాటు పబ్లిక్‌లో తగ్గిపోతున్నట్టు అనిపిస్తోంది. ఆరోగ్యరీత్యా కరచాలనం బదులు నమస్కారంతో సరిపెట్టడం మంచిదే కావచ్చు. జలుబు, కళ్ల కలక, కరోనా లాంటి సాంక్రమిక వ్యాధుల్ని దృష్టిలో పెట్టుకున్నపుడు. కానీ ఇద్దరు కలవడం, కరచాలనం చేసుకోవడంలోని ఆ 'ఫీల్' మాత్రం రాదు. టెన్నిస్‌లో గెలిచిన నాదల్ , ఓడిపోయిన ఫెదరర్ షేక్ హ్యాండ్ ఇవ్వడం చూస్తే ఎంత బాగుంటుంది! అలాగే అమెరికా అధ్యక్ష పీఠం కోసం వాదులాడుకొనే ముందు ట్రంప్ దగ్గరకు వెళ్లి ఆయన ప్రత్యర్థి హారిస్ కరచాలనం చెయ్యడం కూడా. ఎంత వంగి నమస్కారం పెట్టినా ఆ ఫీల్ వస్తుందా? ఇవన్నీ ఎందుకు చెప్పడం అంటే నాకు, మీ అందరిలాగే, చిన్నప్పటి నుంచీ కరచాలనం అలవాటు. మిత్రులెటూ సరి. పరిచితులైనా, అపరిచితులైనా కలిసినప్పుడు చెయ్యి ముందుకు పోతుంది. ప్రజా జీవనంలో ఉన్నపుడు కొన్ని వేల కరచాలనాలు తప్పవు. కారు కదిలి పోతున్నా, ముందుకు నడిచిపోతున్నా పరిగెత్తుకు వచ్చి కరచాలనం చేస్తుంటారు. నాకైతే కలాం, కె.ఆర్. నారాయణ్ లని తలుచుకున్నప్పుడు వారిచ్చిన షేక్ హ్యాండ్ తాజాగా వున్న భావం కలుగుతుంది. అందుకనే ప్రజా జీవనంలో షేక్ హ్యాండ్ సంస్కృతి తగ్గకూడదని నా భావన.

## ఈ బ్యూటీ టిప్స్ తో చాలా డేంజర్..!



అందంగా కనిపించాలని అందరూ అనుకుంటారు. ముఖ్యంగా అమ్మాయిలకు అందంగా కనిపించడం ఇష్టం. అబ్బాయిలు కూడా తామేమీ తీసిపోవట్లేదని నిరూపిస్తూ ఫేష్ వాష్ లు, బ్యూటీ ట్రీట్మెంట్లు తీసుకుంటారు. చాలామంది అమ్మాయిలు సూర్యకిరణాల వల్ల నలుపెక్కిన చర్మాన్ని తిరిగి తెల్లగా మార్చుకోవడం కోసం ఎన్నో బ్యూటీ ఉత్పత్తులు ఉపయోగిస్తారు. మరికొందరు వాణిజ్య ఉత్పత్తులలో ఉన్న రసాయనాలకు భయపడి ఇంటి చిట్కాలు ఫాలో అవుతారు. ఇవి మాత్రమే కాకుండా మొటిమలు, మచ్చలు, కాంతి వంతమైన చర్మం, కళ్ల కింద నల్లటి వలయాలు, ముడుతలు తగ్గించడం ఇలా చాలా వాటికి ఇంటి చిట్కాలు ఫాలో అవుతారు. అయితే చాలా మంచివి అనుకుంటూ అమ్మాయిలు ఇంట్లో వాడే కొన్నిహోం రెమిడీస్ చర్మాన్ని దారుణంగా దెబ్బతీస్తాయట. అవేంటో తెలుసుకుంటే..

**శనగపిండి :** భారతదేశంలో ఎక్కువ మంది అమ్మాయిలు ఉపయోగించే సౌందర్య సాధనం శనగపిండి. వంటిట్లో ఉండే ఈ పిండిని ఫేస్ ప్యాక్ గా వేయడం నుండి ఫేష్ వాష్ గా కూడా వాడుతుంటారు. చిన్న పిల్లలకు శనగపిండి స్నానపు పదార్థంగా ఉపయోగిస్తారు. అయితే శనగపిండి చర్మాన్ని చికాకు పరిచే అవకాశం ఉంటుంది. ట్యాన్ తొలగించడానికి బదులు చర్మం మీద ర్యాషెస్, దద్దుర్లు రావడానికి దారితీస్తుంది.

## పంచముఖీ మాతా గాయత్రి నమోస్తుతే!!



దుర్గా నవరాత్రుల సందడిలో మూడవ రోజు అమ్మవారు గాయత్రి రూపంలో దర్శనం ఇస్తుంది. వేదాలకు అధిపతి, త్రిసంధ్యలతో వాక్శుద్ధిని చేకూర్చే శక్తి రూపిణి. బ్రహ్మదేవుడు సృష్టికార్యం కోసం సమాధి స్థితిలో ఉండగా అతడి శరీరం సగం స్త్రీ రూపం, సగం పురుష రూపం అయిందని ఆ స్త్రీ రూపానికే గాయత్రి, సావిత్రి, సరస్వతి అని వ్యవహారమని మత్స్యపురాణం చెబుతోంది. పంచ ముఖాలలో అగ్ని ఆమెకు ముఖమని, బ్రహ్మ శిరస్సని, విష్ణువు హృదయమని, రుద్రుడు శిఖ అని శృతులు గాయత్రి స్వరూపమని చెబుతారు. అయితే శక్తి స్వరూపమైన గాయత్రి దేవి మంత్రం ఇంకా ఎంతో ప్రసిద్ధి చెందిన వేదమంత్రం. "గయాన్ త్రయతే ఇతి గాయత్రీ" అని ఆదిశంకరులవారు తనభాష్యములో వివరించారు. 'గయలు' అనగా ప్రాణములు అని అర్థము. 'త్రాయతే' అనగా రక్షించడం. కనుక ప్రాణములను రక్షించే మంత్రం గాయత్రీ మంత్రం. గాయత్రీ మంత్రం లోని ప్రతి అక్షరం బీజాక్షరమని మహిమాన్వితమైనదని విజ్ఞుల భావన. ఈ మంత్రం జపిస్తే సకల దేవతలను స్తుతించినట్లే. లాజిక్ గా చెబితే గాయత్రి మంత్రంలో 24 అక్షరాలు. ఈ ప్రపంచంలో 19 రకాల కదిలే కదలని వస్తువులున్నాయి. వీటికి 5 మూలకాలను కలిపితే 24 అంకె ఏర్పడుతుంది. గాయత్రి మంత్రానికి 24 అక్షరాలకు కారణమదే. త్రిపుర దహనంలో ఈ మంత్రాన్ని శివుడు తన రథానికి పైన కట్టుకున్నాడు.

**గాయత్రి గొప్పతనం :**

ఒక్కసారి గాయత్రిని ఉచ్చరిస్తే అప్పుడు చేసిన పాపాలు తొలగిపోతాయని, 10 సార్లు ఉచ్చరిస్తే ఆ రోజు చేసిన పాపాలు పోతాయని, అంటే 100 సార్లు ఉచ్చరిస్తే ఓ నెలలో చేసిన పాపాలు, 1000 సార్లు ఉచ్ఛరిస్తే ఓ సంవత్సరం చేసిన పాపాలు, ఓ లక్షసార్లు ఉచ్చరిస్తే జీవితకాలపు పాపాలు, 10 లక్షల సార్లు చేస్తే ఇంతకు ముందు జన్మలో చేసిన పాపాలు, 100 లక్షల సార్లు ఉచ్చరిస్తే అన్ని జన్మల పాపాలు పోతాయి మోక్షం లభిస్తుంది. ఇక్కడ సంఖ్యను బట్టి పాపం పోవడం అనేది కొందరికి కెవ్వు తెప్పించవచ్చు. కానీ ఇందులో అర్థం ఏమిటి అంటే మనిషి తన ఆరో[illegible] అప్పటికప్పుడు ఒక మందు బిళ్ళ వేసుకుంటే అప్పటికప్పుడు కాస్త ఉపశమనం లభిస్తుంది, కానీ తరువాత మళ్ళీ సమస్య వస్తుంది. కొన్ని రోజులు మందులు వాడి వదిలిపెడితే, ఆ వాడినన్ని రోజులు మనిషి బాగుంటాడు. కానీ మళ్ళీ సమస్య తిరగబెట్టచ్చు. అందుకే జబ్బు తగ్గే వరకు మందు అనేది అవసరం. అలాంటిదే ఈ గాయత్రి మంత్రం కూడా. ప్రతిరోజు ప్రతి ఒక్కరు ప్రశాంత చిత్తంతో గాయత్రి మంత్రాన్ని జపిస్తే మనుషుల్లో ఎంతో గొప్ప మార్పు చోటుచేసుకుంటుంది. ఈ మంత్రం జపించేవాళ్లకు రాజ-పిశాచ రక్కసి- అగ్ని- జల- వాయు- గురు మొదలైన భయాలు ఏమి ఉండవని చెబుతారు. ఇంతటి శక్తివంతమైన మంత్రం, ఈ మంత్రానికి అధిదేవత అయిన గాయత్రిదేవి అలంకారంలో ఈ దుర్గా నవరాత్రులలో మూడవ రోజు అమ్మవారు దర్శనమిస్తారు. గాయత్రి మాత కరుణా కటాక్షాలకు పాత్రులై మన జీవితాన్ని సుఖమయం చేసుకుందాం!!

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






### అత్యంత ఘనంగా ప్రారంభమైన

# మహాశక్తి యాగం







**కాకినాడ రూరల్, విశ్వరాయిస్ న్యూస్ :** కాకినాడ శ్రీ పీఠంలో ఈనెల 13వ తేదీ వరకూ జరగనున్న "మహాశక్తి యాగం" కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. పరిపూర్ణానంద స్వామీజీ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు జరిగాయి. తొలి రోజు గురువారం శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అలాగే అన్న సూక్త, అన్నపూర్ణ హెూమంలను వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. ప్రారంభ రోజు సుమారు 25 వేల మందికిపైనే తెలుగు రాష్ట్రాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం సందర్భంగా ఈ మహా శక్తి యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 రోజుల పాటు జరగనున్న పూర్తి కార్యక్రమాలను భక్తులకు వివరించారు. ఏర్పాట్లు అన్నీ ఘనంగా చేశామని చెప్పారు. ఈ 10 రోజుల పాటు మనసా, వాచా, కర్మణ దేవీ మంత్రోచ్ఛరణ చేసుకోవాలని స్వామీజీ పిలుపునిచ్చారు. తపస్సు మాదిరిగా దీక్ష చేయడం ద్వారా అందరి ఇళ్లల్లో అంతా మంచే జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొనిన అన్ని రోజులూ సాద్వికమైన ఫలహారం తీసుకోవాలని, అమ్మవారి నామాన్ని స్మరిస్తూ దీక్ష చేయాలని, అలా చేస్తేనే అనుకున్న పనులు పూర్తి అవుతాయని తెలిపారు. అందరిలోనూ సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. ఇక్కడికి రాలేని వేలాదిమంది భక్తులు ఇంటి నుంచే ఆన్ లైన్ లో కూడా దీక్షా వస్త్రాలు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ 10 రోజుల పాటు 100 కోట్ల మంత్రోచ్ఛరణలతో కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది.

### శ్రీవిఘ్నేశ్వర రాధాకృష్ణ సహిత కనకదుర్గ అమ్మవారి ఆలయంలో

# దేవి శరన్నరాత్రి మహెూత్సవాలు

**ధర్మకర్తలు పెంకె సురేష్ కుమార్, సుధారాణి దంపతుల ఆధ్వర్యంలో 20వ వార్షిక వేడుకలు**
**ప్రతిరోజూ అమ్మవారికి విశేష అలంకారంతో కుంకుమ పూజలు**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక మంగళవారపుపేట కొబ్బరికాయల మార్కెట్ దగ్గర శ్రీ విఘ్నేశ్వర రాధాకృష్ణ సహిత కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ గుడి స్థాపించి 20 సంవత్సరాలు అయింది. ప్రతియేటా ఉత్సవాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ ధర్మకర్తలు ,4వ క్లస్టర్ అధ్యక్షులు (వైఎస్ఆర్సీపీ).. పెంకే సురేష్ కుమార్,సుధారాణి (మాజీ కార్పొరేటర్) దంపతులు మరియు ఆలయ అర్చకులు శర్మ ఆధ్వర్యంలో 20వ వార్షిక దేవీ శరన్న రాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్,రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరి శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితరులు ఈగురువారం ఉదయం ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. పెంకె సురేష్ మాట్లాడుతూ ఇక్కడికి వచ్చే భక్తులు అమ్మ వారిని కొలుస్తూ, తమ కమిటీని ఆదరించి సహకరిస్తున్నారని తెలిపారు. 2003లో తమ కుటుంబ సభ్యులు నిర్మించిన ఈ ఆలయాన్ని అమ్మవారి అనుగ్రహంతో ఉత్సవాలు చేస్తున్నామని, తాము ఉన్నంత వరకు అమ్మవారి సేవలో నిమగ్నమవుతా మని అన్నారు. ఈ తొమ్మిదిరోజులు జరిగే కుంకుమార్చన పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. నగర ప్రజలకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని ఆకాంక్షించారు. అర్చకులు శర్మ మాట్లాడుతూ ఉదయం 9గంటల 9నిమిషాల అమృత ఘడియల్లో కలశ స్థాపన చేసి, ఆలయ ధర్మకర్తలు సురేష్ కుమార్,సుధారాణి దంపతులు వారి కుటుంబ సభ్యులు,భక్తుల సమక్షంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు. రోజుకొక విశేష అలంకారంతో అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. 9వ తేదీన అమంవారికి మూలా నక్షత్ర పూజలు విశేషంగా సరస్వతి అలంకారంతో జరుగుతాయని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారని ఆయన తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కిల్లంపల్లి రాజు,అరిపుల్లా ఖాన్, కర్రి శ్రీను, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

### పోరాడి విశాఖ ఉక్కుని

# కాపాడుకుంటాం

**మూడవరోజు నిరసన దీక్షల్లో రైతు సంఘాలు**
**నిరాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్**



**కాకినాడ కలక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక పిలుపు మేరకు రైతు సంఘాలు, మహిళా సంఘాలు చేస్తున్న మూడవ రోజు నిరసన దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మోర్తా రాజశేఖర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు ఆదినారాయణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వరలక్ష్మి మాట్లాడుతూ, మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు జరుగుతున్న నిరసన దీక్షల ఫలితంగా, ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటం పాక్షిక విజయం సాధించిందని తెలిపారు. బుధవారం విశాఖ ఉక్కు కార్మిక సంఘాలతో ఉక్కు యాజమాన్యానికి జరిగిన చర్చల సందర్భంగా తొలగించిన 4వేల మందిని బేషరతుగా విధుల్లోకి తీసుకుంటున్నట్లు రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజల విజయమని కొని యాడారు. 32 మంది విద్యార్థుల ప్రాణత్యా గాలలో, 32 వేల ఎకరాల రైతుల భూమి త్యాగాలలో, 67 మంది ఎంపీల రాజీనామా లలో చంద్రబాబుకి రాష్ట్ర ప్రజల సెంటిమెంటు కనబడటం లేదా అని ప్రశ్నించారు. దేశ ప్రజల సంపదను కార్పొరేట్ల పరం చేయడంలో బీజేపీ మోడీకి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా సహకరిస్తూ కూటమిపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే కుట్రలను ఆంధ్రా ప్రజల మద్దతుతో విశాఖ ఉక్కుని కాపాడుకునెందుకు సర్వశక్తులు ఒడ్డుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎస్ శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుర్రాల వెంకటసుబ్బిరెడ్డి, వి.చంద్రరావు, ఆంధ్రప్రదేశ్ మత్సకారుల కార్మికుల సంఘం నాయకులు ఉప్పాడ సత్యన్నారాయణ, ఐద్వా నాయకులు ఎస్.గంగాభవాని, భూ లక్ష్మీ, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు మడికి సత్యం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కె.సింహాచలం, అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మనుకొండ లచ్చిబాబు, జనార్దన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరావు అప్పలరాజు, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం

# చొరవ చూపాలి

**సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు**

**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యాలయం నందు రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ కార్మికులు రెండున్నర సంవత్సరాలగా తమ నిరసన దీక్షను తెలియజేస్తూనే ఉన్నారన్నారు. నేటికీ కార్మికుల సమస్యలపై బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. ఉక్కు కర్మాగారాన్ని కావాలనే కొందరు నష్టాలను చూపిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఉక్కు కర్మాగారాన్ని వేధిస్తున్న ముడిసరుకు సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని ముడి సరుకు లేనందువల్లనే ఉత్పత్తి తగ్గి నష్టాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని పలివెల అన్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రక్రియ వలన ఏళ్ల తరబడి పనిచేస్తున్న స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, నిర్వాసితులు,కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ఎంతో ఉత్పత్తిని అందిస్తున్న ఉక్కు కర్మాగారాన్ని, వేలాదిమంది కార్మికుల జీవనోపాధికి ఆటంకం కలగకుండా నేటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నానని పలివెల వీరబాబు అన్నారు.

### డాక్టర్ విజయకుమారి చీలి

# బిజేపిలో చేరిక

**కండువా వేసి సాదరంగా ఆహ్వానం పలికిన పురందేశ్వరి**
**బడుగు, బలహీన వర్గాలు, నిమ్నజాతుల అభివృద్ధి,సంక్షేమానికి మోదీ కట్టుబడి ఉన్నారు**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** కొవ్వూరు, గోపాలపురం నియోజక వర్గాల్లో సత్సంబంధాలు ఉన్న రాజమహేంద్రవరం రూరల్ స్థానిక కొంతమూరుకి చెందిన న్యాయ వాది, జర్నలిస్టు, సామాజిక సేవకురాలు, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ 'డాక్టర్ విజయ కుమారి చీలి' మాదిగ సామాజిక వర్గానికి చెందిన 300 మందితో కలిసి స్థానిక క్వారీ మార్కెట్ జంక్షన్‌లోని జిల్లా బిజెపి కార్యాల యంలో దగ్గుబాటి పురంధరేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి ఆమెతో పాటు అనుచరులకు బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని బడుగు, బలహీన వర్గాలు, నిమ్నజా తుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ కట్టుబడి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజ ధాని అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. పార్టీలో చేరు కున్న నాయకులు, కార్యకర్తలు మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగం అంటే మోదీకి ఎనలేని గౌరవం అన్నారు. అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీజేపీని మరింత బలోపేతం చేయడంతో పాటు మోదీకి అన్ని విధాలుగా అండదండలు అందించాలని కోరారు. పార్టీలో చేరిన చీలి విజయకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీని 2029లో జరిగే ఎన్నికల్లో 175 స్థానాల్లో గెలిపించి మోదీకి బహుమతిగా అందిస్తామని తెలిపారు. ఏళ్ల తరబడి నష్టపోతున్న మాదిగలకు వర్గీకరణ ద్వారా న్యాయం చేయడంతో పాటు, రిజర్వే షన్లకు రక్షకుడిగా ఉంటానని మోదీ ఇప్పటికే ప్రకటించాం న్నారు. బీజేపీలో ఏ బాధ్యతలు అప్పగించినా పురంధరేశ్వరి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తామ న్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు రేలంగి శ్రీదేవి, రొంగల గోపి శ్రీనివాస్,పరిమి రాధాకృష్ణ, కురగంటి సతీష్, యెనుముల రంగబాబు, కోడూరి లక్ష్మీ నారాయణ, అడబాల రామకృష్ణ, నీరుకొండ వీరన్న చౌదరి,ఆకుల శ్రీధర్, పడాల నాగరాజు, కాలెపు సాయిరామ్, బూర రామచంద్రరావు, లక్ష్మీ ప్రసన్న, రజనీ, వాణి, గుర్రాల వెంకట్రావు, కొండలరావు, ఉంగ్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రహదారి 216 పెండింగ్ సమస్యలు త్వరగా క్లియర్ చేయండి

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ రహదారి 216 అభివృద్ధి విస్తరణకు సంబంధించి పాసర్లపూడి మామిడికుదురులలో ఉన్న అభ్యంతరాల పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం దానికి కలెక్టరేట్లో జాతీయ రహదారి పెండింగు సమస్యలు అభ్యంతరాలపై అధికారులతో సమీక్షించారు. రహదారులు భవనాల శాఖ అధికారులు విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాల విలువల గణనను వ్యత్యాసాలు ఉన్నాయేమో అనే కోణంలో మరొకసారి పునః పరిశీలించి తాజాగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జాతీయ రహదారులు భూసేకరణ అధికారులు 2016 సంవత్సరంలో పాసైన అవార్డులకు, 2019లో పాసైన అవార్డులకు భూముల నష్టపరిహారం చెల్లింపులో వ్యత్యాసాలను ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితుల కోరిక మేరకు గణించాలని సూచించారు. గెద్దాడ గ్రామంలో రహదారి విస్తరణ పనులకు సంబంధించి బరియల్ గ్రౌండ్ స్థానే వేరే స్థలాన్ని కేటాయించి బరియల్ గ్రౌండ్ నిర్మించాలని ఆదేశించారు. శివకోడు గ్రామంలో జల వనరుల శాఖ లాకు మరియు చాంబర్ రోడ్డు నిర్మాణం మూలంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని వీటిని మరొకసారి స్వయంగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 5వ తేదీన ఆర్ అండ్ బి కార్యదర్శి సమావేశానికి నివేదికలు సిద్ధపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్డీవో కె. మాధవి, ఆర్ అండ్ బి ఎస్ ఇ .బి రాము, జల వనరుల శాఖ ఈఈ బి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛతా హి సేవా అవార్డు గ్రహీత

## గోడి సర్పంచ్ తోట శ్రీదేవి

**సన్మానించిన ఎమ్మెల్యే, ఎంపీ, జాయింట్ కలెక్టర్**




**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో స్వచ్ఛభారత్ మిషన్ స్వచ్ఛ హీ సేవ 2024 కార్యక్రమం లో భాగంగా విధి నిర్వహణ లో చేసిన అత్యుతమ సేవలకు గుర్తింపుగా అల్లవరం మండలం గోడి గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవికి జాయింట్ కలెక్టర్ మరియు ఎమ్మెల్యే అయితబత్తుల ఆనందరావు ఎంపీ హరీష్ మాధుర్ చేతుల మీదుగా అవార్డును బుధవారం అందుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీవో మరియు అల్లవరం మండలటీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు గోడి ఎంపీటీసీ కాంద్రేగుల వాని అచ్చుతుమ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురంలోని సత్యనారాయణ గార్డెన్స్ లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ భవిష్యత్తు ప్రణాళిక కోసం టెక్నికల్ అప్గ్రేటేషన్ కొరకు నిపుణుల అభిప్రాయం అభివృద్ధి సదస్సులో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు అనందరావు, బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, గిడ్డి సత్యనారాయణ, దేవ వర ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం,, మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మి నారాయణ,బోనం కృష్ణ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ..

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఆగస్టు 23వ తేదీన వానపల్లి గ్రామ సభలో స్వీకరించిన హామీలపై పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో చూపాలని వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి నిషాంతి ఆదే శించారు గురు వారం స్థా నిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన అంశాల పరిష్కార స్థితిగతులపై శాఖల వారీగా సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీలు పరిష్కారం పై తీసుకుంటున్న చర్యల స్టాండర్డ్ ఆపరే షన్ ప్రొసీజర్ విధానాలు సీ ఎం ఓ కార్యాలయానికి సైన్డ్ కాపీతో సమర్పి స్తూ నకలను జిల్లా కలెక్టర్ కార్యాల యానికి సమర్పిం చాలన్నారు. ప్రతిరోజు సీఎం కార్యాలయానికి హామీల పరిష్కార స్థితిగతులపై నివేదికను సమర్పించాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి హామీలు 29 వరకు ఉన్నాయని ,వీటిలో 10 కోట్ల 30 లక్షలకు సంబంధించి 16 నరేగా పనులు ఉన్నా యన్నారు. వివిధ శాఖల సమన్వ యంతో హామీలను పరిష్కరించాల్సి ఉందన్నారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను కూడా ప్రాపర్‌గా పరిష్కరిస్తూ రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవ హరించాలని ఆమె సూచించారు. అసైన్డ్ భూములలో ఉన్న ఇసుకను జిల్లాస్థాయి ఇసుక కమిటీ ద్వారా సరఫ రాకై టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వ ర్లు జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5న జనసేనలోకి కాంగ్రెస్ సీనియర్ నేత తాతాజీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ అక్టోబర్ 5 వ తేదీన మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షు లు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన లో చేరుతున్నట్లు ఆయన అభిమానులు తెలిపారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన తాతా జీ జనసేనలో చేరుతు న్నందుకు మా అందరి కీ చాలా ఉత్సాహంగా ఉందని, కూటమి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి ఆయనతో పాటు మేము కూడా సిద్ధంగా ఉన్నాం అని, ఎన్నికల కు ముందే మాకు స్వేచ్ఛనిచ్చి కూటమి విజయానికి దోహదపడాలని అంతర్గ తంగా పిలుపునిచ్చినా, ఇప్పుడు ప్రత్యక్షంగా జనసేన పార్టీకి సేవలందించే అవకాశం ఈ సందర్భంగా దక్కడం మా అందరి కీ చాలా సంతోషంగా ఉందని ఆయన అభిమానులు ఈ రోజు పత్రికా ముఖంగా తెలియచేశారు. ఈయనతో పాటు కొంతమంది ప్రముఖులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కూడా జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న వైయంసీఏ సభ్యులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణానికి చెంది న వై.యం.సి.ఎస్ సభ్యులు వైఎంసిఏ చైర్మన్ డాక్టర్ రోనాల్డ్ విలియమ్స్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బిట్స్ విలియమ్స్ ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలోని వరద ముంపు ప్రాంతాలను గురువారం సందర్శించి వరద ముంపు ప్రాంతాల వల్ల ఇబ్బంది పాలైన బాధితులను ఆదుకోవడానికి ముందడుగు వేశారు. ఈ ససందర్భంగా వరద బాధితులకు దుపట్లు, దుస్తులు, పండ్లు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వరద బాధితులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ చైర్మన్ డాక్టర్ రోనాల్డ్ విలియమ్స్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బిట్స్ విలియమ్స్ అమలాపురానికి




చెందిన వై.యం.సి.ఏ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

### స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు నందు

## దసరా మహోత్సవాలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ స్థానికఆదిత్య స్కూల్ కామనగరువు నందు దసరా మహో త్సవాలు ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ సుధ అద్వర్యంలో చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులందరూ వివిధ నృత్య ప్రదర్శనలు మరియు స్కిట్స్ ప్రదర్శించారు. దసరా నవరాత్రులను పురస్క రించుకొని నవదుర్గల వేషధారణలో పిల్లలు ప్రదర్శించిన నాట్యం మరియు స్కిట్ చూపరులను ఎంతగానో ఆకట్టు కుంది. ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ దసరా మరియు విజయ దశమి యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ, దసరా అంటే శక్తి ని పూజించడం అని, ఈ ఉత్సవం చెడుపై మంచి సాధించే విజయానికి ప్రతీకగా జరుపుకుంటాము అని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన చెడీ తాలింఖానా మరియు రావణ దహనం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను సెలెబ్రేషన్స్ లో పాల్గొన్న విద్యార్థినీ , విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా . ఎన్ . శేషా రెడ్డి , డైరెక్టర్ శృతి రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ చలపతి రావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ అభినందించారు.

### అమలాపురంలో శతచండి సహిత శ్రీ రుద్రయాగం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా అమ లాపురం మున్సిపల్ ప్రతిపక్షనేత యేడిద వెంకట సుబ్రహ్మణ్యం(శ్రీను) సతీమణి నాగ రామలక్ష్మి దంపతులచే కనకదుర్గమ్మ వారి శరన్నవరాత్రులు మహోత్సవములు లో భాగంగా బుధవారం అమలాపురం కలవకొలను వీధి వేపచెట్టు వద్ద శతచండి సహిత శ్రీ రుద్రయాగం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అల్లవరం మండల బిజెపి అధ్యక్షుడు సుంకర సాయి పాల్గొన్నారు.

## పేదలను ఆదుకుంటున్న జనసైనికులు..



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రుల ప్రారంభం సంద ర్భంగా అల్లవరం మండలం కోడూరు పాడు ఆకుల వారి మేరకు లో ఆకుల శ్రీనివాసరావు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల పడుతున్నారు అన్న విషయం కోడురుపాడు జనసేన నాయకులు పిల్లా ప్రసాద్ ద్వారా తెలుసుకొని పవన్ కళ్యాణ్ సేవా ట్రస్టు ద్వారా మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతుల ధన సహాయంతో పాటు గా నిత్యావసర సరుకులు సహాయం చేసారు.ముఖ్య అతిధులుగా రాబోయే కాలంలో కాబో యే జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ మరియు యెంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు బియ్యం బస్తా,వారి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు, వంట సామాగ్రి, అలాగే కంకిపాటి చిన్న వీరబాబు, పిల్లా ప్రసాద్, కొంత నగదు ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో అల్లవరం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంకిపాటి



చిన్న వీరబాబు, పోలిశెట్టి బాబు, ఎంట్రు కోన సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు, వంగ దొరయ్యా నాయుడు వర్రే సూరిబాబు అమలాపురం జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల్ల అచ్చుతా రామయ్య కాలనీ పెద్దలు ఆకుల కొండ ఆకుల బాబీ ఆకుల వెంకన్న మోటూరి రాంబాబు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ జిజిహెచ్‌లో

## ఎముకల వైద్య విభాగములో 24గంటల సేవలు ప్రారంభం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎముకల విభాగంలో 24గంట ల సేవలు ప్రారంభించి విజయవంత ముగా నడుపుచు ఒక ఏడాది పూర్తి అయిన సందర్భముగా నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు మరియు పుట్టకతో వచ్చే పాదాల వంకరలుకు ప్రత్యేకమైన (స్పెషలిటీ) క్లీనిక్ లను గురువారం నుండి సూపరింటెండెంట్ డా లావణ్య కుమారి ప్రారంభించారు. డిఎమ్ఈ



డా.డి. ఎస్.వి.ఎల్. నరసింహం సూచన లు మేరకు ఓపి క్లినిక్ ఆయా విభాగాలలో నిపుణులైన వైద్యులుచే పరీక్షంచి వైద్యము చేయుదురని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ మరియు మత్తు విభాగ అధిపతి, ఎముకల విభాగ అధిపతి డా.ఎంపీఆర్. విఠల్, డా.పార్థ సారథి, డా.జిఎస్. ముఖర్జీ, డా.వింధ్య, డా.ప్రసన్న,డా.రామ్ కిషోర్, మరియు ఆర్థోపెడిక్ వైద్య సిబ్బంది పాలుగో న్నారు. ఈ సందర్భముగా ఈ అవకాశాన్ని సామాన్య ప్రజలు విని యోగించుకోవాలని డా.విఠల్ కోరారు.

## లాలాచెరువు ఈ ఈ ఆఫీసు ఎదుట సత్యసాయి సిబ్బంది నిరవధిక దీక్ష



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** 17 నెలలుగా జీతాలు లేక అవస్తలు పడుతున్న సత్యాసాయి సిబ్బంది గతంలో రెండు రోజులు ధర్నా చేసిన సంగతి తెలి సిందే. ఇంతవరకు అధికారులు గాని కాంట్రాక్టర్లు గానీ పట్టించుకోలేదని గిరిజన, మెట్ట ప్రాంతాల వాసులకు ఐదు మండలాలలోని 75 గ్రామాలకు త్రాగునీరు పైపు లైన్ ద్వారా 50 మంది సిబ్బంది పని చేస్తున్నారని, పిఎఫ్ ఈఎస్ఐ వంటివి ఖాతాలు తెరిచినప్ప టికీ వాటిలో ఎటువంటి జమలు చేయ డం లేదని ఈ ఎస్ ఐ వంటి ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని జీతాలు లేకపోవడం వలన చేతిలో చిల్లి గవ్వలేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్డబ్ల్యూఎస్ అధికారు లు గానీ కాంట్రాక్టర్లు గానీ 16 నెలలుగా మాకు జీతాలు ఇవ్వడం లేదని వాపో యారు. మాకు రావలసిన 16 నెలల బకాయి జీతాలు, పిఎఫ్, ఈఎస్ఐ ఇప్పించవలసిందిగా శ్రీ సత్యసాయి కార్మిక యూనియన్ ప్రెసిడెంట్ కట్ట మూరి వీరబాబు, జనరల్ సెక్రెటరీ ఉందుర్తి ఇస్సాకు ప్రభుత్వాన్ని కోరారు.

### తిరుపతి లడ్డులు కల్తీ జరిగితే

## మా మద్దతు తప్పకుండా ఉంటుంది

**- ఫోర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ షేక్ అన్సారీ**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావులపాలెంలోఈ రోజు జరిగిన మీడియా సమావేశంలో అసోసి యేషన్ ఫోర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ షేక్ అన్సారీ గారు మాట్లాడుతూ తిరుపతి లడ్డూ లో ఒక వేళ నిజంగానే కల్తీ జరిగితే హిందూ సోదరులకు ముస్లిం సోదరుల మద్దతు ఎప్పుడూ ఉంటుందని అటువంటి సంఘ టనలు ఏ మతంలో జరిగిన అది బాధాకరమే నని ఈ దేశం లో ఒకరి సంప్రదాయాలకు మరొకరు గౌరవమిస్తు న్నారని అలాగే యెప్పుడు ఒకరికొకరు గౌరవించుకోవాలని అప్పుడే ఈ దేశం అన్ని దేశాల ముందు గౌరవించబడు తుందని కాకపోతే మన రాష్ట్ర డిప్యూటీ సిఎం పదవిలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియా ముందు ముస్లిం మరియు క్రైస్తవుల ను విడదీసి మాట్లాడ డం సబబు కాదని దీన్ని పవన్ కళ్యా ణ్ రాజకీయం చేయడం బాధాక రం అని మీ దగ్గర కల్తీ జరి గిందని ఆధారా లు ఉంటే ఈ తప్పుడు పనులకు పాల్పడిన వారిని వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు.

## శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రులు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రూరల్ మండలంలోని సర్పవ రం పంచాయతీలో వెలసిన శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో25వ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ అర్చకులు, బ్రహ్మశ్రీ పురోహితులు కొండబాబు శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అమ్మవారి కలశ స్థాపన, విశేష పూజలు నిర్వహించి దసరా ఉత్సవాలను ప్రారం భించారు. పూజల అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదా లు స్వీకరించారు. నవరాత్రి 9 రోజులు 9 ప్రత్యేక అవతారాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ పుల్లా ప్రభాకర్ రావు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుల్లా స్వాములు, అడపా పెద్దాకాపు, కోమార్తి సత్యనారాయణ, రాంబాబు,శ్రీను, మానే పల్లి కామేశ్వరరావు, పుల్లా ధర్మరాజు, పుల్లా నాగేంద్ర, మాధవరపు సత్యనారా యణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రమేష్ కుటుంబానికి ఫోటోగ్రాఫర్స్ రూ.50వేల ఆర్థిక సహాయం

**- ఫోటోగ్రాఫర్ కి "డాగురె సురక్ష యోజనే" భరోసా**

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మిల్లిమి రమేష్ కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర అధ్యక్షులు వీరేంద్ర జిల్లా అధ్యక్షులు కొని శ్రీను చేతుల మీదుగా అందజేసినట్లు కోరుకొండ మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు సన్న పు వెంకట్ తెలిపారు. కోరుకొండ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎం.రమేష్ ఇటీవల మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిం చేందుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియోగ్రాఫర్స్ పెద్ద మనసుతో రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినందుకు కోరు కొండ మండలం యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీరేంద్ర (బుజ్జి) మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ తన ఇంటి సమస్యలను పక్కకు పెట్టి



ఖాతాదారుల మధుర స్మృతులకు సర్వాంగ సుందరంగా మెరుగులు దిద్ది వారి మధురానుభూతులు నిక్షిప్తం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తాడ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి, సాధు, సతీష్, కర్రి వెంకన్న పాల్గొన్నారు.




## గ్రామీణ రహదారులకు మహర్దశ : అడబాల రత్నప్రసాద్



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు కూడా నోచుకోకుండా చిద్రమైన గ్రామీణ రహదారులకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో మోక్షం లభించనుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఏఐఐ బ్యాంకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. ఐదు వేల కోట్లను మంజూరు చేయగా గత ప్రభుత్వం లో 30% వాటా చెల్లించకపోవడపోవడమే గాక అప్పటికి మంజూరైన రూ. 1500 కోట్లను దారి మళ్లించడంతో ఆ బ్యాంకు నిధుల విడుదలను నిలుపుదల చేసింది అని అన్నారు. ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బ్యాంకు అధికారులతో సంప్రదించి 30 శాతానికి బదులు 10 శాతం కట్టే విధంగా నిధుల విడుదలకు ఒప్పించారని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను రూ. 614 కోట్లతో మరమ్మతులు చేయనున్నారని అన్నారు. నాబార్డు రుణం రూ. 693 కోట్లు, నివాస ప్రాంతాల్లో రోడ్లను రూ. 1908 కోట్లతో అభివృద్ధి చేయనున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద రూ. రెండు వేల కోట్లతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నారని అన్నారు. మొత్తం రూ.పదివేల కోట్లతో రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎటువంటి ఆర్భాటం లేకుండా చాలా సైలెంట్‌గా అభివృద్ధి పదం వైపు పవన్ కళ్యాణ్ దూసుకు వెళుతున్నారు అనడానికి ఈ నిధుల వరద నిదర్శనమని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను

## సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్..



- హాజరైన ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్
- సిటీ ఎమ్మెల్యే వనమాడి
- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** స్వర్ణాంధ్ర 2047 విజన్ క్రింద రానున్న ఐదేళ్లలో వివిధ రంగాలలో కాకినాడ జిల్లా 15శాతం మించి స్థూల ఉత్పాదన సాధన లక్ష్యాంగా జిల్లా విజన్ డాక్యుమెంట్ ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్వర్ణాంధ 2047 విజన్ లక్ష్యాల కనుగుణంగా కాకినాడ జిల్లా రానున్న 2024-29 ఐదేళ్ల కాలంలో వివిధ గ్రోత్ సెక్టార్లలో చేపట్ట వలసిన అంశాలతో జిల్లా కార్యాచరణ రూప కల్పనపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన ప్రత్యేక మేధోమధన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా రంగాల స్టేక్ హెూల్డర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రారంభిస్తూ 2047 సంవత్సరం నాటికి ప్రజల తలసరి ఆదాయం 45వేల డాలర్లతో, 15 శాతం గ్రోత్ రేటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపు దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాన్ని చేపట్టిం దన్నారు. ఈ లక్ష్య సాధనలో కాకినాడ జిల్లా కీలక భాగస్వామ్యం వహించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా రంగాల భాగస్వామ్య వర్గాలు సమిష్టిగా కృషి చేయాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో స్థూల ఉత్పత్తిని పెంచేందుకు దోహదం అవుతున్న 14 ప్రభుత్వ శాఖల ద్వారా రానున్న 2024-29 ఐదేళ్ల కాలంలో అభివృద్ధి సామర్థ్యాలను గరిష్ట స్థాయిలో సద్వినియోగం తెచ్చేవిధంగా లక్ష్యాలను నిర్ధేశించుకుంటూ విజన్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రధానంగా వ్యవసాయం, ఉద్యానవనాలు, మైక్రో ఇరిగేషన్, పశుసంవర్ధన, మత్స్య, పరిశ్రమలు, ఎపిఐఐసి, విద్య, వైద్యం, స్కిల్ డవలెప్మెంట్, మున్సిపల్ పరిపాలన, పర్యటకం, జలవనరులు శాఖలు లక్ష్యాలను ఈ ప్రగతి కార్యాచరణలో పొందుపరచాలని ఆదేశించారు. అనంతరం ఈ శాఖల వారిగా ప్రణాళికలో చేపట్టవలసిన లక్ష్యాలపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖల సమీక్షలో సాగు విస్తీర్ణాలను పెంచి, యాంత్రీకరణ, పెట్టుబడి తగ్గించి రైతు ఆదాయల పెంపుదలకు, ఏటా మూడు పంటలు సాగుకు ప్రోత్సాహించడం వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్‌లో చేర్చేందుకు నిర్ణయించారు. పశుసంవర్ధన సమీక్షలో స్థూల ఉత్పత్తిలో 3 శాతంగా ఉన్న పాలు, గుడ్లు, మాంసం ఉత్పాదకతను 8 శాతం మేరకు పెంచేంచాలని, ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటు, ఫోడర్ బ్యాంకులు, మేలుజాతి పశువుల పెంపకం అంశాలను చర్చించారు. మత్స్య శాఖ సమీక్షలో మెరైన్, ఇన్ లాండ్, అక్వా రంగాల ప్రగతికి అవసరమైన మౌళిక సదుపాయాల విస్తరణ, డీప్ సీ ఫిష్టింగ్, మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల పెంపుదల అంశాలను చర్చించారు. స్కిల్ డవెలెప్మెంట్ సమీక్షలో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించే అంశాలలో శిక్షణా కార్యక్రమాలు, ప్రతి నెలా రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించాలని నిర్ణయించారు. మున్సిపల్ పరిపాలన సమీక్షలో కాకినాడ నగరంలో క్రొత్తగా 20 కిమీ పొడవున రోడ్లు, 52 కిమీ పొడవున డ్రైయిన్లు విస్తరణ చేపట్టాలని, తలసరి త్రాగునీటి సరఫరా పెంచాలని లక్ష్యాలుగా నిర్ణయించారు. సమావేశంలో కాకినాడ ఎంపి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కంపెనీలు, పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలల్లో యువతకు శిక్షణ కల్పించడం ద్వారా వారికి మెరుగైన ఉపాధి కల్పించాలని సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలతో విజన్ ప్రణాళిక డాక్యుమెంట్‌ను సిద్దం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిఎఫ్ఓ భరణి, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, సిపిఓ త్రినాధ్, వ్యవసాయ శాఖ జెడీ ఎన్.విజయ కుమార్, ఉద్యానవన శాఖ డిడి జివివివిఎస్ ప్రసాదరావు, పశుసంవర్థక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాషరావు, మత్స్యశాఖడిడి ఎ.కరుణాకరరావు, పరిశ్రమల శాఖ జిఎం గణపతిరావు, టూరిజం అధికారి పి.పోసయ్య, వివిధ రంగాల నుండి హాజరైన స్టేక్ హెూల్డర్లు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి మహెూత్సవాలు



**కాకినాడ సిటీ , విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక సూర్యారావుపేటలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ప్రారంభోత్సవానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విచ్చేయగా ఆలయ చైర్మన్ గాంధీ బాబ్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీర్రాజు చౌదరి నేల తాళాలు పూర్ణకుంభం వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ అమ్మవారి ఆశీస్సులను అందజేశారు ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన చండీ హెూమం యాగశాలను ఎమ్మెల్యే కొండబాబు సందర్శించి పూర్ణాహుతి ద్రవ్యాల సమర్పించారు అనంతరం మహేంద్ర మిటావాళ్ల ఏర్పాటు చేసిన అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఉత్సవాలలో ప్రతినిత్యం దాతల సహాయ సహకారాలతో అందించనున్న ప్రసాద వితరణలు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందిందని ఈ అమ్మవారిని కొలుచుకున్న వారికి తీరని కోరికలు తీరుతాయని అన్నారు చుట్టుపక్కల ప్రాంతం నుండి ఈ అమ్మవారిని దర్శించడానికి వేలాదిగా భక్తులు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిపుడి వీరు, లక్కరాజు సత్యనారాయణ, నేమాని సత్యనారాయణ, మమతా శ్రీనివాస్, వడ్లమాని కాంబాబు, బుర్ర శ్రీనివాస్, ముత్యాల అనురాధ, రాణి, కే.రామచంద్రరాజు, చిట్టీనీడి దారా, చొల్లంగి వీరబాబు, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బొమ్మల వెంకటేశ్వరరావు, దంగేటి సతీష్, అద్దేపల్లి గంగరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభం




**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూనవరం గ్రామంలో ఉన్న విజయదుర్గ మాత ఆలయంలో ఈరోజు శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభం అయినాయి. అమ్మవారి విగ్రహాలును గ్రామంలో డప్పుల వాయిద్యాల మధ్య ఊరేగించారు. ఆ తరువాత గోదావరి జలాలతో అభిషేకించి పూజలు నిర్వహించారు. ఈరోజు అమ్మవారిని బాలత్రిపుర సుందర దేవిగా అలకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయం నిర్వాహకులు శాఖ వెంకట్రావు భవాని, మరియు భవానీలు, భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీలో త్రాగునీటి ఇబ్బందులు ఇక దూరం

- ఎటపాక పంచాయతీ నూతన ట్రాక్టర్ కొనుగోలు
- వసుధ ఫౌండేషన్ వితరణగా ట్యాంకర్ అందజేత
- ట్రాక్టరును ప్రారంభించిన సీఐ కన్నపరాజు, ముప్వా శ్రీనివాస్





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రం, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు తీర్చడానికి, వివిధ రకాల అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడానికి ఎటపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో నూతన ట్రాక్టర్ ను కొనుగోలు చేశారు. ఎటపాక గ్రామపంచాయతీ వారు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టరును , వసుధ ఫౌండేషన్ వారు వితరణగా పంచాయతీకి అందజేసిన మంచినీటి ట్యాంకరును గురువారం ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు, టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీనివాస్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం స్థానిక వైటిసి ప్రాంగణంలో వారు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో త్రాగునీటి ఇబ్బందులు తీర్చడానికి పంచాయతీ వారు కొనుగోలు చేసిన ట్రాక్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక జడ్పిటిసి సభ్యురాలు ఉబ్బా సుస్మిత , ఎటపాక ఎంపీపీ కాక కామేశ్వరి , టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క నరసింహారావు , వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీని వాసరాజు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, టిడిపి నాయకులు ముప్వా రాము, అలవాల వెంకట్రావు , అనుగోజు మురళి, వార్డ్ మెంబర్లు కె.శ్రీనివాస్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో అట్టహాసంగా శ్రీదేవి శరన్నవరాత్రులు

- పూజల్లో పాల్గొన్న ఎటపాక సిఐ కన్నపరాజు
- సిఐ కన్నపరాజును సన్మానించిన నిర్వాహకులు





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శ్రీఆదిత్య స్కూల్ ఎదురుగా గత 10 సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రులు గురువారం నాడు కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. మొదటిరోజు అమ్మవారి పూజా కార్యక్రమానికి ఎటపాక సిఐ కన్నపరాజు ముఖ్య అతిథిగా హాజరు కాగా కమిటీ నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికి వేద పండితులు , ఆచార్యులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిఐ కన్నపరాజు చేతుల మీదుగా అమ్మవారికి చీర , గాజులు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి నవరాత్రుల కమిటీ నిర్వాహకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజును శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ కడియాల వెంకటేశ్వరరావు, నలజాల రాకేష్, ముమ్మనేని వంశీ, నలజాల శ్రీనివాసరావు, దుద్దుకూరి త్రివిక్రమరావు, శ్రీదిరాల రాజు, కోటి తదితరులు పాల్గొన్నారు.

### అన్నవరం ఎస్సైగా శ్రీహరిబాబు నియామకం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషనుకు నూతన ఇన్స్పెక్టర్ గా శ్రీహరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరంచారు. ఈయన నల్లజర్ల నుంచి బదిలీపై అన్నవరం వచ్చారు. తన ఉద్యోగ బాధ్యతలను స్వీకరించిన అనంతరం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్ళి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా శ్రీహరిబాబు కలిశారు.



## ప్రజలను ముంచి పోలవరం కట్టొద్దని పోరాడిన నాయకుడు ఏచూరి




- ఏచూరి సంస్మరణ సభలో రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు..
- ఏచూరి సంస్మరణ సభలో భారీగా పాల్గొన్న సిపిఎం శ్రేణులు..

**చింతూరు డివిజన్ (కూనవరం), విశ్వం వాయిస్ న్యూస్ :** సీతారాం ఏచూరి సంస్మరణ సభ మండలంలోని టేకులబోరు భాస్కర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. తోలుత ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీపీఎం పార్టీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏచూరి నిస్వార్థంగా అన్ని వర్గాల కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జీవన్మరణ సమస్య అని అన్నారు. 20 సంవత్సరముల పాటు పోలవరం నిర్వాసి తుల కోసం తనదైన శైలిలో పోరాట ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లినారు. మే 9వ తేదీన కూనవరంలో ఏర్పాటు చేసిన మహాసభలో మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఏచూరి సభకు వచ్చిన జన ప్రవాహాన్ని చూసి నేను బాధపడుతూ వచ్చినా కానీ సంతోషంగా తిరిగి వెళుతున్నానని అన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా ముందుండి ఉద్యమాలు నడిపే వారని అన్నారు.

**సీతారాం ఏచూరి స్ఫూర్తితో జెమిలీ ఎన్నికలను వ్యతిరేకించండి**

నరేంద్ర మోడీ జమిలి ఎన్నికలను వ్యతిరేకించాలని ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా ఉన్న జమిలీ ఎన్నికలను వ్యతిరేకించాలని ప్రజా స్వామ్య హక్కులను కాపాడాలని ఏచూరి స్ఫూర్తి తో అందరూ ముందుకు సాగాలని అన్నారు. ఆనాడు అటవీ హక్కుల చట్టం, ఉపాధిహామి పథకం కోసం యూ. పి. ఏ ప్రభుత్వంతో పార్లమెంట్‌లో తన గొంతు వినిపించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. అనంతరం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ సీతారాం ఏచూరి గోదావరి జిల్లాలకు చెందిన వారని తెలుగు యాస భాష తెలిసిన వ్యక్తి ఏచూరి అని ఆయన ఆశయాలు అభ్యుదయ భావాలు ఎంతో గొప్ప వన్నారు. అభ్యుదయ భావాలు విప్లవ పోరాటాలే ఏచూరి ప్రధాన స్థలాలు... ఎండి హబీబ్. పిసిసి డెలిగేట్. అభ్యుదయ భావాల కల పోత విప్లవ పోరాటాల వ్యక్తి ఏచూరి కి ప్రధాన ఆయుధాలని పిసిసి కాంగ్రెస్ ఎండి హబీబ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి దశ నుండే అభ్యుదయ భావాలు మనబడి పోరాట పటిమను పునికి పుచ్చుకున్న వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్యను స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల సమస్యలపై అలుపెరుగైన పోరాటాలు చేసిన మహానుభావుడు అని ఈ సందర్భంగా తెలిపారు. ఎడవల్లి భాస్కర్ తెలుగుదేశం నాయకులు ఆనాడు కమ్యూనిస్టు అనుసంధానమైన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో తాను పనిచేయడం జరిగిందని కమ్యూనిస్టుల భావజాలం పట్టుదల ప్రశ్నించే తత్వం నిబద్ధత ధైర్యం క్రమశిక్షణకు మారు పేరు కమ్యూనిస్టులేనని నేడు అదే క్రమశిక్షణ నాకు పార్టీలో స్థానం దక్కిందని అన్నారు. ఏచూరి వంటి గొప్ప కమ్యూనిస్టు మేధావి దేశానికే కాదు ప్రపంచానికే ఒక దిక్సూచి లాంటివారని ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని ఆయన అకాల మృతికి సంతాపం వ్యక్తం చేయటం ఈ సభకు రావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు...




**కమ్యూనిస్టు దిగ్గజం ఏచూరి.. వైసిపి నాయకులు మరియదాసు..**

కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం భారత దేశ దిశ నిర్దేశం చూపించే ఒక దిక్సూచి ఏచూరి సీతారాం అని అన్నారు. తాను కమ్యూనిస్టు పార్టీ సిపిఎంలో గతంలో పనిచేయడం జరిగిందని కమ్యూనిస్టులో క్రమశిక్షణకు మారుపేరని అదే నేడు తాను నాయకత్వం వహిస్తున్న పార్టీలో ఉన్నత వ్యక్తిగా ఎదగటానికి కారణం గతంలో కమ్యూనిస్టులు నేర్చుకున్న క్రమశిక్షణ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ టిడిపిస్థాపకులు గాంధీ బాబు, సిపిఐ నాయకులు గుజ్జా మోహన్ రావు, టిడిపి నాయకులు ఎడవల్లి భాస్కర్. వి ఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జనసేన నాయకులు సాంబశివ, సిపిఎం నాయకులు కార్యవర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, లోత రామారావు, వి ఆర్ పురం జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ, పాయం సీతారామయ్య, ఎటపాక ఐ వి వెంకటేశ్వర్లు, చింతూరు సీసం సురేష్, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు సిఐటియు నాయకులు పల్లపు వెంకట్. విఆర్‌పురం కార్యదర్శి సోయం చిన్నబాబు, ప్రతినిధులు శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, పెద్దార్కుర్ సర్పంచ్ నాగమణి, రామారావు, శంకర్, సిపిఎం నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలపై దాడులను అరికట్టండి

**- ఆర్డీవో కృష్ణ నాయక్‌ను కోరిన గొట్టిముక్కల**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రెవిన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కృష్ణ నాయక్ ను గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించిన డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. అనంతరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాదీనం చేసుకోవాలని, అట్రాసిటీ కేసులపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాయక్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం పూల మొక్క మరియు కొన్ని నోటు పుస్తకాలు, పెన్నులు అందించి అనంతరావు అభినందనలు తెలియజేశారు.

# మండలంలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**- బాల త్రిపురసుందరీ దేవిగా అమ్మవారు దర్శనం**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ఆలయాల్లో అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. గురువారం అమ్మవారు బాల త్రిపురసుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. జంబుపట్నం గ్రామంలో రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు అభిరాం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఆలయాల్లో మహిళలు విష్ణు సహస్రనామం, లలితా పారాయణం భక్తిశ్రద్ధలతో పఠనం చేశారు. భవాని భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ విజయదుర్గా అమ్మవారి 38వ దసరా మహోత్సవాలు ఘనంగా ప్రారంభం



**- కోటిపల్లిబస్టాండ్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో..**
**- అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి**
**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, గన్ని కృష్ణ, బట్లంకి నాగప్రకాష్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కోటిపల్లి బస్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విజయదుర్గా అమ్మవారి 38వ దసరా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఇన్నీసుపేట మీ సేవ ప్రక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ విజయదుర్గా అమ్మవారి ఆలయంలో గౌరవాధ్యక్షులు బట్లంకి నాగ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు పితాని సూరిబాబు, వనం భాస్కరరావు, కుడుపూడి ప్రసాద్, పితాని రవికుమార్, మేడపురెడ్డి చంద్రశేఖర్, యాళ్ల గోపీనాథ్, దొడ్డి లోవరాజు, ఉంగరాల శ్రీనివాస్, రాయుడు మల్లిఖార్జునరావుల సహకారంతో యాగనిర్వాహకులు వేదుల దత్తశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ పర్యవేక్షణలో అమ్మవారి 38వ దసరా మహోత్సవాలు



ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్ని కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, గన్ని కృష్ణ, బట్లంకి నాగ ప్రకాష్ మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.

# జీవో నేం3ను పునర్ధరించాలని లేదా చట్టం చేయాలి

**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి వినతి పత్రం అందజేసిన ఆదివాసీ జేపీసీ నాయకులు**

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** జీవో ఎం.ఎస్ నెంబర్ మూడును పునరుద్ధరించాలని లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమాకాల చట్టం ప్రకటించాలని మొదలైన సమస్యలపై రంప చోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవికి వినతి పత్రం అందజేశామని ఆదివాసి జేపీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి జేపీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంప చోడవరం నియోజకవర్గం, దేవీపట్నం



మండలం,ఇందుకూరు గ్రామపంచాయతీ ఐన ఇందుకూరు గ్రామంలో ఉన్న జెడ్.పి.హై స్కూల్ నందు రంప చోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవికి జీఓ ఎంఎస్ నెంబరు మూడు ను పునరుద్ధరించాలని లేదా షెడ్యూల్డ్ ప్రాంతాల ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని,వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని మరియు తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయిన తెల్లం నక్షత్ర కు మరియు లారీ యాక్సిడెంట్ లో రెండు కాళ్ళు చచ్చు బడిపోయిన కోల్పోయిన బండారు దుర్గా ప్రసాద్ ఇద్దరికీ సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కొండ దొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరావు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, దేవిపట్నం మండల బిజెపి అధ్యక్షుడు కారం రామన్న దొర,అరగంటి వీరభద్ర రెడ్డి,తెల్లం నక్షత్ర,బండారు వీరలక్ష్మి, నడిపూడి భాను శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పేపర్ మిల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో మట్ట విజయేశ్వర అయ్యన్న సంతాపసభ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ ఎస్.ఆర్.ఎం.టి అపార్ట్మెంట్లో మట్ట విజయేశ్వర అయ్యన్న సంతాప సభ జరిగింది ఏపీ పేపర్ మిల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో మట్ట విజయేశ్వర అయ్యన్న సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభలో ఏపీ పేపర్ మిల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వ్యక్తులు మాట్లాడుతూ అయ్యన్న ఏపీ పేపర్ మిల్ ఉద్యోగంలో పని చేసిన పలు సేవలు కొనియాడారు. ఏపీ పేపర్ మిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భాస్కర్ రావు మాట్లాడుతూ ఏపీ పేపర్ మిల్లు లో అయ్యన్న లేని లోటు ఎంతైనా ఉందని అన్నారు. ఆయన ఉద్యోగం నియమ నిబద్ధతతో పనిచేశారు. అయ్యన్న ఉద్యోగ రీతిలో చేసిన సేవలు మరువలేమని కొనియాడారు. ప్రతి ఒక్కరుతో చిరునవ్వుతో పలకరిస్తూ ప్రతి ఉద్యోగితో ముమైకమై ఉండేవారని ఆయన లేని లోటును ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. ఈ సంతాప సభలో రావు అండ్ రావు, నక్క సూర్యచంద్రరావు, గుత్తుల నాగేంద్ర, కే చిట్టిబాబు, ఏ వి ఆర్ మూర్తి, నారాయణమూర్తి, ఎం భీమ్ శంకర్, ఆదిమూలం సాయిబాబా, ఏరుకొండ వెంకటేష్, శివకుమార్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు


# అమ్మవారికి నైవేద్యంగా 95 కిలోల నేతి లడ్డు కానుక



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన కడియం శ్రీదేవి చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యా యి.అదే గ్రామానికి చెందిన శ్రీ వెంకట భక్తాంజనేయ స్వీట్ స్టాల్ యజమాని ఎన్ నానాజీ అమ్మవారిపై భక్తిని చాటుకుంటూ 5 కిలోల జీడిపప్పుతో అమ్మవారి ముఖ రూపంతో 95 కిలోలతో తయారుచేసిన నేతి లడ్డూను నైవేద్యంగా సమర్పించారు. పది రోజులపాటు లడ్డును అమ్మవారి వద్ద ఉంచనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.

# ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా అరికడతాం- శ్రీనివాస బాలాజీ

**- కొత్త షాపులకు ఐదు అప్లికేషన్లు వచ్చాయి**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండల్లో నాటుసారాను అరికట్టడానికి కట్టుదట్టమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస బాలాజీ అన్నారు. గురువారం ఆయన విశ్వం వాయస్ విలేకరితో మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీ నుండి 9వ తేదీ వరకు కొత్త మద్యం షాపులకు దరఖాస్తులు తీసుకుంటున్నామ న్నారు. గురువారం నాటికి ఐదు దరఖాస్తులు వచ్చాయని, కోరుకొండ సర్కిల్ పరిధిలో 12 వైన్ షాపులు వస్తాయన్నారు. కోరుకొండ మండలంలో నాలుగు, గోకవరం మండలంలో ఐదు, సీతానగరం మండలంలో మూడు ఇదే మండలంలో మరో షాపు అదనంగా వచ్చే అవకాశం ఉందన్నారు. కొత్తగా పెట్టే మద్యం షాపులు ప్రధాన రహదారికి 500 మీటర్లు, గుడి, బడికి వంద మీటర్లు దూరం తప్పనిసరిగా పాటించాలన్నారు. నాటుసారా వల్ల మందుబాబుల ఆరోగ్యం క్షీణిస్తుందని, ప్రభుత్వం ప్రవేశ పెట్టే నూతన మద్యానికి అనేక పరీక్షలు నిర్వహించి క్వాలిటీ మద్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. రాజమహేంద్రవరం చుట్టుపక్క ప్రాంతాల్లో పనిచేశానని నాటుసారా తయారు చేసే ప్రాంతాలతో ఆయనకు అవగాహన ఉందని, నిర్మూలన కు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిబంధనలను సడలిస్తే తెలియజేస్తానన్నారు.

# సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఫార్మసిస్ట్ శ్రీవాణి అన్నారు. గురువారం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. మనం తీసుకునే ఆహారంలో సమతుల్యత దెబ్బ తింటే మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి దీర్ఘకాలిక రోగాలకు బలవుతామన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.




# ఆదరించే వారు లేక వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

**- సంరక్షించిన స్థానికులు**
**- ఆశ్రయం కల్పించిన స్వర్ణాంధ్ర**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆధునిక కాలంలో బంధాలు బరువై, ఆదరణ కరువై, నిరుపేదలు, ఒంటరి వారు బతకడం కష్టతరంగా మారుతుంది. జీవిత చరమాంకంలో ఒంటరి జీవులను ఆలనా పాలనా చూసేవారు లేకపోవడంతో చివరికి చావుకు దగ్గర కావాలని కోరుకుంటూ మలి వయసులో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం జగన్నాథ పురానికి చెందిన తుమ్మిడి నాగరత్నం అనే 75 సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యం ఒకవైపు అయిన వారు చూడకపోవడంతో పాటు నువ్వు మాకు ఏమీ సంపాదించి ఇవ్వలేదు నిన్ను చూడాల్సిన పని లేదంటూ కుటుంబ సభ్యుల ఈసడింపుల తో ఆ పరిస్థితులను తట్టుకోలేని ఆమె గురువారం ఉదయం స్థానిక పుష్కరాల రేవులో ఆత్మహత్యయత్నం చేసింది. అక్కడ చిరు వ్యాపారం చేసుకునే స్థానికులు ఆమెను నిలవరించి మూడవ పట్టణ పోలీసులకు దృష్టికి తీసుకువెళ్లి ఆమెని రక్షించారు. అదృష్టావసత్తు ఆమె బతికి బయటపడింది. ఆమె ఎదుర్కొంటున్న దుస్థితిని అందుకు దారి తీసిన పరిస్థితులను ఆమె కంటతడి పెట్టి చెప్పడం విన్నవారికి ఉదయం ద్రవించి పోయేలా ఉంది.

**ఒంటరి బ్రతుకు అనవసరమని..**

నా భర్త మూడేళ్ల క్రితం చనిపోవడంతో నేను ఒంటరిదాన్ని అయ్యాను. ముగ్గురు కుమారులు ఒక కుమార్తె తో పెద్ద కుటుంబంగా ఉన్న నేను వారిని పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేసి నేడు సంపాదన లేకపోవడంతో ఒంటరినయ్యాను. నా భర్త ఉండగా కుమారులు ఇద్దరికీ ఇల్లు కట్టించి ఇచ్చాము. ఒక కుమారుడు



చనిపోవడంతో అతని కుమార్తెను పెంచి ఆమెకు నేనున్న ఇల్లు ఇవ్వడం జరిగింది. ఇది తప్పుగా భావించిన కుమారులు కోడళ్ళు నన్ను వారి ఇంటి దగ్గర ఉండడానికి నాకు భోజనం పెట్టడానికి కూడా ఇష్టపడకపోవడంతో ఇప్పటివరకు నాకు వచ్చిన పెన్షన్తో నేనే వండుకుని కాలక్షేపం చేస్తూ వచ్చాను. వయసు మీద పడింది పనిచేయడానికి శరీరం సహకరించక పోవడంతో కుమారుల ఆశ్రయం అడగగా వారు ససేమిరా అనడంతో వేరే దారి లేక కట్టు బట్టలతో ఇల్లు వదిలి తాడేపల్లిగూడెంలో బస్సు ఎక్కి రాజమండ్రి వచ్చి పుష్కరాల రేవుకు చేరాను. అక్కడ ఎవరూ లేని సమయంలో అటు ఇటు చూసి గోదావరిలో దూకుతున్నప్పుడు స్థానికులు నన్ను రక్షించి పోలీసులకు అప్పగించారు. రాజమండ్రి పవిత్ర గోదావరిలో ఆత్మహత్య చేసుకుంటే పుణ్యలోకాలకు వెల్తార ని అందరూ చెబుతుండడంతో ఈ ప్రయత్నం చేసినట్లు ఆమె ఆవేదన తో చెప్పారు. పోలీసులు లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో నిర్వాహకులు రాంబాబుతో మాట్లాడి ఆమె దుస్థితిని వివరించి ఆశ్రమంలో చేర్పించారు. అక్కడ నాలాంటి పదిమంది అలాంటి పరిస్థితుల్లోనే ఇక్కడికి వచ్చామని చెప్పగా నాకు బతకాలని ఆశ కలిగిం దని చనిపోయే వరకు ఆశ్రమంలోనే ఉండాలనుకున్నట్లు ఆమె తెలిపారు.

**బంధువులు ఎవరైనా వస్తే అప్పగిస్తాం...**

కుటుంబ సభ్యుల నిరాదరణ ,ఒంటరి జీవితం, అనాధలం అనే భావనతో క్షణికావేశంలో చనిపోవాలనుకునే ఉద్దేశంతో ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్నారు.. గురువారం ఉదయం 3 టౌన్ కు చెందిన పోలీసులు నాగరత్న%శీ% అనే వృద్ధురాలని తీసుకువచ్చి అప్పగించారు. ఇక్కడ ఉన్న మిగతా 30 మందితో ఆమె కలిసి ఉండడంతో ఒంటరి అనే భావన పోయి ఒక కుటుంబంలో కష్టసుఖాలు పంచుకునే అవకాశం ఆశ్రమంలో ఉంటుంది. గతంలో గతంలో కూడా ఇలాంటివారు ఇక్కడే ఉండిపోవడం లేదా కొద్ది రోజులు ఉండడం తదుపరి కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లిపోవడం కూడా అనేక సంఘటనలు జరిగాయి. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో సుమారు 30 మందికి ఆశ్రయము కల్పిస్తుండగా ప్రతిరోజు రెండు పూటలా కలిపి 300 భోజనాలు అల్పాహారం వసతి సౌకర్యం స్వర్ణాంధ్ర పక్షాన కల్పిస్తున్నాం. అలాగే పుష్కరాల రేవులోనూ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజు 500 మందికి మొబైల్ ఉచిత అన్నదాన సేవలను అందిస్తున్నట్లు రాంబాబు తెలిపారు. నాగరత్నం బంధువులు లేదా సంబంధించిన వారు ఎవరు వచ్చినా పోలీసులు ద్వారా వారికి నాగరత్నాన్ని తిరిగి అప్పగిస్తాం.

# బిజెపిలో చేరిన వైకాపా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దాల కొండలరావు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం వైకాపా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దాల కొండలరావు వైసిపి పార్టీకి గుడ్ బై చెప్పి కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మద్దాల కొండలరావు విలేకరులకు తెలియజేస్తూ ఎస్సీ వర్గీకరణ అంశంలో దళిత జాతికి సమన్యాయం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో రాజమహేంద్రవరం బిజెపి పార్టీ కార్యాలయం నందు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పూరందేశ్వరి పిలుపు మేరకు బిజేపి జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో కాషాయం కండువాను కప్పుకుని వైకాపా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా తెలిపి బిజేపీ పార్టీలో చేరడం జరిగిందని కొండలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా నాయకురాలు మద్దిపాటి రజిని, మట్టాడి రమణ, దాసరి సుబ్బారావు పలువురు బిజెపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో జరిగిన దోషాలకు, పాపాలకు ప్రాయశ్చిత్తం కావాలి



**- వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని, జగన్ పాలనలో జరిగిన దోషాలకు, పాపాలకు ప్రాయశ్చిత్తం కోరుతూ జనసేన పార్టీ రాజమహేంద్ర వరం అధ్యక్షులు వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కంబాల చెరువు వద్దనున్న శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సనాతన ధర్మ పరిరక్షణ భక్తి కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుమల స్వామి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీపై జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా కంబాల చెరువు నుండి దేవీ చౌక్ వరకు ప్రాయశ్చిత్త పాదయాత్ర చేశారు. అనంతరం ఆలయంలో భక్తులంతా స్వామి వారి కీర్తనలతో భజన నిర్వహించారు. ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞానం పంచిన సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని, పవిత్రతను అందరికీ తెలియచేసేందుకే జనసేన పార్టీ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టినట్టు తెలిపారు. జగన్ పాలనలో హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని, హిందూ ధర్మం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసి



వైసీపీ పాలకులు చేసిన మహా పాపం ఎవరికి అంటకూడదని స్వామివారిని కోరుకుంటూ పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రధాన అర్చకులు సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని వివరించి, భక్తులకు ఆశీస్సులు అందచేసారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ అను శ్రీ సత్యనారాయణ,జిల్లా జనసేన నాయకులు జామి సత్యనారాయణ, తేజ మూర్తుల నరసింహమూర్తి, భాషా లిమ్రా, జనసేన నగర్ కమిటీ నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# సర్పంచ్ బండి మహాలక్ష్మికి అత్యుత్తమ సేవ పురస్కారం





**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, బెల్లంపూడి గ్రామాన్ని స్వచ్ఛత (పరిశుభ్రత) లో ప్రథమ స్థానంలో నిలిపి,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పాటు ,విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు బెల్లంపూడి గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మికి,స్వచ్ఛ భారత్ మిషన్ - స్వచ్ఛత హి సేవ -2024 సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ఉత్తమ పురస్కారానికి ఎంపిక చేశారు. జిల్లా కలెక్టరు ఆఫీసు నందు బుధవారం జిల్లా పంచాయితీ అధికారి డి.రాంబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు చేతుల మీదగా సర్పంచ్" బండి మహాలక్ష్మి'కి జ్ఞాపిక (మెమెంటో), ప్రశంసా పత్రాన్ని అందించి ఘనంగా సన్మానించారు. బండి మహాలక్ష్మి సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామంలో మౌలిక సదుపయాలు కల్పనతో పాటు శానిటేషన్ , సురక్షతమైన త్రాగు నీరు ఇంటింటికీ ఉదయం , సాయంత్రం సరఫరా చేయడం,వీధి ద్వీపాల నిర్వహణలో అత్యుత్తమ సేవలను గ్రామ ప్రజలకు అందిస్తూ,విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందిస్తూ వస్తున్నారు. గ్రామంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ,గ్రామాన్ని స్వచ్ఛతలోనే ప్రథమ స్థానంలో నిలిపారు.విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు సర్పంచ్ బండి మహాలక్ష్మికి డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ,జిల్లా పంచాయితీ అధికారి ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపిక చేశారు. అలాగే బెల్లంపూడి గ్రామ పంచాయితీ ఇన్చార్జి సెక్రటరీ విధులు నిర్వహిస్తున్న వి.రాణి,క్లాప్ మిత్ర బి.వెంకన్నకి కూడా ప్రశంసా పత్రాలను, మెమోంటోలను అందించి, సన్మానించారు. జె.సి. నిశాంతి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, శాసన సభ్యులు ఆయితాబత్తుల ఆనందరావు , అడిషనల్ ఎస్పీ ప్రసాద్ , ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ ఎస్.ఎన్.వి.ఎస్ కృష్ణా రెడ్డి,పి.గన్నవరం మండల అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలియచేశారు.

# బంగారు కొండ ప్లస్ ద్వారా పోషణ కిట్స్, ఆరోగ్య సంరక్షణ



- అంగన్వాడీ కేంద్రాల్లో మానవ వనరులు అభివృద్ధి
- గెయిల్ ప్రతినిధులతో కలెక్టరు సమావేశం
- కలెక్టరు పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పిల్లల ఎదుగుదలను సాధారణ స్థితికి తీసుకుని వొచ్చే క్రమంలో జిల్లాలో బంగారు కొండ ప్లస్ కార్యక్రమాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద చేపట్టే ప్రతిపాదనలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో గెయిల్ ప్రతినిధులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, వయస్సుకు తగ్గ బరువు, ఎదుగుదల లేని, రక్తహీనత , తీవ్ర పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకుని రావడం కోసం బంగారు కొండ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా చేపట్టడం జరిగిందన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో ప్రజల భాగస్వామ్యం తో ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసే విధానంలో పోషికాహార లోపం లేకుండా చూడడంతో, అంగన్వాడీ కేంద్రాల్లో బోధన సంబంధ అంశాలను జోడించి ' బంగారు కొండ ప్లస్ " కార్యక్రమాన్ని ఈ ఏడాది చేపట్టనున్నట్లు కలెక్టరు ప్రశాంతి తెలిపారు గత ఏడాది చేపట్టిన బంగారు కొండ కింద 1283 మందికి బంగారు కొండ కీట్స్ అందించి 1169 మందిని (91 శాతం) సాధారణ స్థితికి తీసుకుని రావడం జరిగింది అని తెలియ చేశారు. నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం లక్ష్యంగా చేసుకుని అడుగులు వేస్తున్నట్లు కలెక్టరు వివరించారు. ప్రస్తుతం జిల్లాల్లో 469 మంది చిన్నారులు ఈ కేటగిరిలో ఉన్నట్లు గుర్తించామని కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఇతర కార్పొరేట్ సంస్థల సహకారంతో కౌమార దశలో ఉన్నట్లు బాలికలకు "మునగపొడి " అందించి రక్తహీనత ను అధిగమించి అనీమియా లేకుండా పరిరక్షణా బాధ్యతలు సమర్ధ వంతంగా నిర్వహించి నట్లు తెలియ చేశారు. గెయిల్ ఆధ్వర్యంలో "బంగారు కొండ ప్లస్" కార్యక్రమానికి సహకారం అందించి, తమ వంతుగా భాగస్వామ్యం కావాలని కోరారు. పిల్లలకి ప్రభుత్వం అందించే సంపూర్ణ పోషణ కి అందనంగా బంగారుకొండ కిట్లను అందించి, ప్రతి వారం వారీ ఆరో గ్య వివరాలు, ఎదుగుదల విధానం పరిశీలించడం జరిగిందని తెలిపారు. పోషక విలువలు కలిగిన కిట్స్ తో పాటుగా ఆరోగ్య సంరక్షణ, బోధన సంబంధ అంశాలను జోడించి నూతన ఆవిష్కరణ చేపట్టాలని నిర్ణయించామన్నారు. గెయిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (ఓ ఎమ్) కె వి ఎస్ రావు మాట్లడుతూ, జిల్లా యంత్రాంగం తరపున అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణా, పౌషిక ఆహారలోపం నిర్మూలన, సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం తదితర కార్యక్రమాలను అమలు చేసేందుకు సహాయ సహకారాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

తగిన ఆర్థిక అంచనాలు, ప్రతి పాదిత అంశాలతో మూడు ప్రాజెక్ట్ రిపోర్ట్ అందచేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గెయిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (ఓ ఎమ్) కె వి ఎస్ రావు, మేనేజర్ (హెచ్ ఆర్) ప్రభాకర్, ఐ సి డి ఎస్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి, ఇండస్ట్రీస్ అధికారి ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారు ప్రజలందరినీ చల్లంగా చూడాలి



- డాక్టర్ గూడూరి శ్రీనివాస్
- శరన్నవరాత్రి ఉత్సవ అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ గూడూరి దంపతులు
- కలశ స్థాపన దర్శనం, కుంకుమ పూజ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయదశమి ఆరంభంగా ప్రజలందరికీ విజయాలతో ఆ కనకదుర్గమ్మ అమ్మవారు ప్రజలందరినీ చల్లంగా చూడాలని వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయ దశమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రార్థించినట్టు చెప్పారు. దసరా శరన్నవరాత్ర అమ్మవారి ఉత్సవమూర్తుల ను రాజమండ్రి పార్లమెంటరీ నియోజక వర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర లీగల్ కార్యదర్శి గూడూరి రాధిక దంపతులు గురువారం దర్శించుకున్నారు. స్థానిక స్టేడియం వెనుక కొబ్బరికాయల మార్కెట్ జంక్షన్ వద్ద మాజీ కార్పొరేటర్లు పెంకె సురేష్, బాపన సుధారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా నవరాత్ర ఉత్సవ అమ్మవారి మూర్తిని డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాధికా దంపతులు దర్శించుకుని కలశ స్థాపన సందర్భంగా కుంకుమ పూజ చేశారు. ముందుగా అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మాజీ కార్పొరేటర్ పెంకె సురేష్, బాపన సుధారాణి దంపతులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రాధికా దంపతులకు ఆధ్యాత్మిక శాలువాలు కప్పి స్వాగతం చెప్పారు.వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బిల్డర్ చిన్న, ఇన్నీసు పేట అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణ రాజు, బోటు రాము ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్ర అమ్మవారి ఉత్సవ మూర్తిని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రాధికా దంపతులు దర్శించుకుని విశేష పూజలు చేశారు. వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవ పందిరికి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అరటి గెలతో వచ్చి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రాధికా దంపతులు కుంకుమ పూజ చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నాయకులు బిల్డర్ చిన్న, గేడి అన్నపూర్ణ రాజు, బోటు రాము, స్థానిక నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాధికా దంపతులకు ఆధ్యాత్మిక సాలువాలతో గౌరవపూర్వకంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకునే సమయంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్ తో కాసేపు ముచ్చటించారు. స్థానిక జెఎన్ రోడ్ లోని శరన్నవరాత్రి ఉత్సవ పందిరిలో అమ్మవారిని వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రాజాతో కలసి దర్శించుకున్నారు.

# దేవిచౌక్‌లో శరన్నవరాత్రి మహోత్సవాలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక దేవిచౌక్ శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి 91వ శరన్నవరాత్ర మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 13వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి గత రాత్రి ఉత్సవ విగ్రహ ప్రతిష్ట చేసి,గురువారం ఉదయం 8.40నిలకు కలశ స్థాపన చేసారు. అంకం మల్లేశ్వరరావు దంపతులతో అమ్మవారికి తొలి పూజను అర్చకులు నిర్వహింపజేసారు.రోజుకొక అలంకరణ చేస్తారు.తొలిరోజు శ్రీ స్వర్ణకవచ కనక దుర్గా దేవి అలంకారంతో అమ్మవారు దర్శనమిస్తున్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ,రూరల్



శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఝాన్సీ లక్ష్మి దంపతులు అమ్మవారి దర్శించుకున్నారు.తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన నగర ఇంచార్జి అత్తి సత్యనారాయణ,జిల్లా బిజెపి అధ్యక్షుడు బొమ్ముల దత్తు,అడబాల రామకృష్ణ, మాజీ కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి, తదితరులు పాల్గొన్నారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. కడియం నర్సరీల నుండి సమాకూర్చిన పూలతో సుందరవందనంగా అలంకరణ చేసారు. దేవిచౌక్ కూడలిని విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు కాగా ఈ రాత్రి 10గంటలకు హైదరాబాద్ నవక్రాంతి వారిచే శ్రీ కనక దుర్గా మహత్యం నాటకం ప్రదర్శిస్తారు.

## యనమలను కలిసిన ఎమ్మెల్యే

**తుని రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడును తేటగుంట క్యాంప్ కార్యాలయంలో



మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, రాజకీయ వ్యవహారాలపై యనమలతో చర్చిం చారు. ఆమె వెంట నియోజక వర్గానికి చెందిన పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో స్వచ్ఛతాహీ సేవా




**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతీ ఒక్కరు స్వచ్ఛతా హీసేవాలో భాగస్వాములైతే గ్రామాలు పచ్చగా ఉండి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యేదాట్ల బుచ్చిబాబు అన్నారు. చొల్లంగిపేట గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షతన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుకులంలో విద్యార్థుల సమస్యలను ఎ మ్మెల్యే, ఎంపీ హరీష్ మాధుర్ అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ పద్మావతి పాఠశాలలో సమస్యలు, ఇబ్బందులను వివరించగా పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. పాఠశాల ఆవరణలో చీపుర్లను చేతపట్టుకుని పరిశుభ్రత చేశారు. ఎంపీపీ రాయుడు సునీత, టీడీపీ నేతలు టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగసూర్యనారాయణ, ధూళిపూడి వెంకటరమణ, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, పెమ్మాడి కృష్ణవేణి, మందాల సత్తిబాబు,కట్టా త్రిమూర్తులు పాల్గొన్నారు. పట్టణంలోని నీలమ్మ చెరువు పరిసరాల్లో చెత్త చెదారాలను ఏరివేసేందుకు మున్సిపాల్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ అరుణ చీపుర్లు చేతబట్టి నీలమ్మ చెరువు వాకింగ్ ట్రాక్‌ను శుభ్ర పరిచారు. కూటమి నాయకులు, పలవురు కౌన్సి లర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు. రత్నగిరిపై చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజున దేవస్థానం ఉద్యోగులు సత్యగిరి కొండపై హరిహరసదన్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటారు. సూరంపాలెంలో ఆదిత్య యూనివర్శిటీ ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సాగర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పరిసరాలు శుభ్రం చేసినట్టు యూనివర్శిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. జేఎన్‌టియూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, బి.రాంబాబు, పరిణయ శ్రీ, ప్రశాంతి పాల్గొన్నారు.

# సామాన్యుల పాలిట భారంగా వంటింటి సరుకులు



**ఏలూరు రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** వంటింటి సరుకులు సామాన్యుల పాలిట భారంగా మారుతున్నాయి. పెరిగిన ధరలతో కొన్నింటిని కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆ జాబితాలో ఉల్లిపాయ, వెల్లుల్లిపాయ చేరింది. ఉల్లిపాయ లేని వంటింటిని ఊహించలేం. కూర వండాలన్నా, పోపు వేయాలన్నా అదే తప్పనిసరి. సాధారణంగా ఉల్లిపాయలను కోస్తుంటే కన్నీళ్ళు వస్తాయి. అటువంటిది ఇప్పుడు అవి కొనాలంటేనే కన్నీళ్లు వస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో ఉల్లిధర రూ.70 దాటేసింది. దాంతో రోజురోజుకు ధర పెరుగుతుండడంతో సామాన్యులు ఉల్లి వాడకాన్ని తగ్గించుకుంటున్నారు. ఉల్లిపాయ లేకుండా ఏ కూర రుచికరంగా ఉండవు. అవి లేకుండా కూరలు వండాలంటే ఎవరు ఇష్టపడరు. మూడునెలల క్రితం రూ.25 పలికిన ధర నేడు మూడింతలు పెరిగింది. కొత్త పాయలు రూ.60, పాత పాయలు రూ.70కి విక్రయిస్తున్నారు. వరుసగా పండుగలు, శుభ కార్యాలు ఉండడంతో మరింత పెరిగే సూచనలు కనిపిస్తాయి. భారీవర్షాల వల్ల ఉల్లిసాగు తగ్గి దిగుబడి పడిపోయింది. వ్యాపారస్తులు నాణ్యతను బట్టి ధరలు నిర్ణయిస్తున్నారు. రైతు బజారులో ఒక మోస్తారుగా ఉన్న రిటైల్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు. హెూల్‌సేల్ వ్యాపారులు సైతం ఇతర రాష్ట్రాల పై ఆధార పడాల్సి వస్తోంది. ఉల్లిగడ్డలు పండించే కర్నూలు పంట ఆలస్యమైంది. వర్షాలు పడి పంట చేతికి రాకపోవడానికి సమయం పడుతుంది. ఉల్లిపాయతో పాటు వెల్లుల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. కొంతకాలంగా ఆకాశమే హద్దుగా చుక్కలు చూపుతున్నా యి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనలేక పోతున్నారు. ఏడాది క్రితం కిలో రూ.100లోపు ఉన్న వెల్లుల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ.380కి పెరిగింది. మసాల వంటకాల్లో ప్రధాన అవసరమైన వెల్లుల్లి ధరలు ఇలా పెరగడంతో వినియోగ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరునెలలుగా వెల్లుల్లి ధరలు అదుపులోకి రాకపోవడంతో నెమ్మదిగా సామాన్యుడి వంట ఇంటినుంచి వెల్లుల్లి మాయమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. డిమాండ్‌కు తగ్గ దిగుబడి లేకపోవడంతో ధరల పెరుగుదలకు కారణమని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

# శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము



**గుడ్లవల్లేరు, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరంలోని శ్రీ కొండాలమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పాల్గొన్నారు. తొలుత ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు దేవదాయ శాఖ అధికారులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాల మధ్య అమ్మవారి పట్టు వస్త్రాలను శిరస్సుపై ఉంచుకునీ ప్రదక్షిణలు నిర్వహించారు పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ కొండాలమ్మ వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే రాము శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల కలశ స్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా దేవస్థాన సంప్రదాయం ప్రకారం ఈవో ఆకుల కొండలరావు ఎమ్మెల్యే రామును సత్కరించి. అమ్మవారి ఫోటో మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన వేమవరం శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. 12వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వల్ల భనేని బాబురావు, కొడాలి రామరాజు, వెణుతురుమిల్లి ప్రెసిడెంట్ శేషువాణీ, కన్య భాస్కర్ రావు, అబ్దుల్ సత్తార్, నారగాని శ్రీను, కొప్పినేని నాగ వెంకట లక్ష్మి,ఉప్పిల పావనిగుడ్లవల్లేటి వాణి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనసైనికుల
# నగర సంకీర్తన

**ధర్మవరం, విశ్వం వాయిస్ న్యూస్: :** శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీని నిరసిస్తూ డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ చేపట్టిన పాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పాండు రంగ స్వామి ఆలయం నుంచి అంజుమన సర్కిల్ మీదుగా దుర్గమ్మ గుడి వరకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించా రు. అక్కడ దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో జనసేన నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యాంకుమార్, నాగసుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

**పుట్టపర్తి రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మహాత్మాగాంధీ కలలు కన్న పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ టీ ఎస్ చేతన పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ముగింపు సందర్భంగా మండలంలోని కప్పలబండ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలకు మంచి రోజులు

**రుద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పండ్ల తోటల సాగు చేసేందుకు రైతులు ఇష్టం చూపడం లేదు. కారణం.. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పండ్ల తోటల సబ్సిడీకి ఇవ్వకుండా ఎగనామం పెట్టింది. అందుకే రైతులు పండ్ల తోటల సాగు అంటేనూ నిరుత్సాహంగా ఉన్నారు. గత ఐదేళ్లలో ఉద్యాన పంటల సబ్సిడీ పైసా కూడా రైతులకు వైసీపీ ప్రభుత్వం మంజూరు చేయలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అందుబాటులోకి ఉద్యాన పంటల సబ్సిడీ ఇస్తామని ప్రకటించింది. రైతులు ఉద్యానపంటలు సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. రైతులకు ఉపయోగపడే చిన్నట్రాక్టర్లు, పాలీహౌస్‌లు, నెట్‌హౌస్‌లు తైవాన్ స్ప్రేయర్లు వంటి వాటికి ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తోంది. జిల్లాలో అరటి, జామ, మామిడి దానిమ్మ, సీతాఫలం, అల్లనేరేడు, పూలసాగు కూరగాయలు ఇలా పండ్లతోటల సాగుకు నంద్యాలజిల్లా పెట్టింది పేరు. అయినా సబ్సిడీ అందకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వంపై పండ్లతోటలు సాగు చేసే రైతులు ఎన్నో ఆశలు పెట్టుకొని ముందుకు సాగుతున్నారు.

# అప్సరగా మారిన భారత రాయబారి దేవయాని ఖోబ్రోగాడే..



అఫ్ఘనిస్థాన్, ఇరాన్ దేశాల్లో భారత రాయబారిగా పనిచేసారు. భారతదేశ విదేశాంగ శాఖలో ఎన్నో కీలక బాధ్యతలను దేవయాని చేపట్టారు. ఈ నెలలో భారతదేశంలోని ద్దాదాపు అన్ని రాష్ట్రాల్లో వారి వారి సాంప్రదాయాలు సంస్కృతి ప్రకారం నూతన సంవత్సరాన్ని జరుపుకున్నారు. అలాగే కంబోడియాలో కూడా వారి సాంప్రదాయం ప్రకారం నూతన సంవత్సరాన్ని జరుపు కుంటున్నారు. ఇటవలే తెలుగు నూతన సంవత్సర పండగ ఉగాదిని మనమంతా జరుపుకున్న విషయం తెలిసిందే.. కేవలం ఫోటోషూట్ కోసమో ఫ్యాషన్‌పై ఆమెకున్న క్రేజ్ వల్ల ఈ ఫోటోలను పోస్ట్ చేయలేదు. కంబోడియా నూతన సంవత్సరం ప్రారంభమైన కారణంగా అక్కడి ఖైమర్ సంసృతిని చాటే విధంగా ఖైమర్ అప్సర వేషధారణలో ఆమె కనిపించారు. ఖైమర్ అప్సర ఖైమర్ అప్సరగా వేషధారణ ధరించి కంబోడియన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఖైమర్ సంసృతి, సంప్రదాయాలపై తనకు అమితమైన గౌరవం ఉందని అందువల్లే ఖైమర్ అప్సరగా వేషధారణ ధరించి కంబోడియన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు భారత దౌత్యవేత్త దేవయాని షోబ్రోగాడే. కంబోడియాలో భారత రాయబార సోషల్ మీడియా అధికారిక అకౌంట్ నుంచి ఈ విషయాలను, రాయబారి అధికారి దేవయానికి సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేశారు. ఖైమర్ సంసృతి సాంప్రదాయాలు ఉట్టిపడేట్టుగా వస్త్రాధారణ ధరించినట్లు రాయబార కార్యాలయం పేర్కొంది. దేవయాని ఖోబ్రోగాడే 1991కు బ్యాచ్‌కు చెందిన సివిల్ సర్వెంట్. అప్పటి నుంచి ఆమె ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారిగా పనిచేస్తున్నారు. ఆమె కెరీర్‌లో అమెరికా, బెర్లిన్‌తోపాటు పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, ఇరాన్ దేశాల్లో భారత రాయబారిగా పనిచేసారు. భారతదేశ విదేశాంగ శాఖలో ఎన్నో కీలక బాధ్యతలను దేవయాని చేపట్టారు. ఈ నెలలో భారతదేశంలోని ద్దాదాపు అన్ని రాష్ట్రాల్లో వారి వారి సాంప్రదాయాలు సంస్కృతి ప్రకారం నూతన సంవత్సరాన్ని జరుపుకున్నారు. అలాగే కంబోడియాలో కూడా వారి సాంప్రదాయం ప్రకారం నూతన సంవత్సరాన్ని జరుపు కుంటున్నారు. ఇటవలే తెలుగు నూతన సంవత్సర పండగ ఉగాదిని మనమంతా జరుపుకున్న విషయం తెలిసిందే.

భారత రాయబారి దేవయాని ఖోబ్రోగాడే అప్సరగా వేషధారణలో అప్సరగా మారిన భారత రాయబారి దేవయాని ఖోబ్రోగాడే.. అందు కోసమే ఈ వేషధారణ.. భారత రాయబారి దేవయాని ఖోబ్రోగాడే అప్సరగా వేషధారణలో కనిపించారు. కేవలం ఫోటోషూట్ కోసమో ఫ్యాషన్‌పై ఆమెకున్న క్రేజ్ వల్ల ఈ ఫోటోలను పోస్ట్ చేయలేదు. కంబోడియా నూతన సంవత్సరం ప్రారంభమైన కారణంగా అక్కడి ఖైమర్ సంస్కృతిని చాటే విధంగా ఖైమర్ అప్సర వేషధారణలో ఆమె కనిపించారు. ఖైమర్ అప్సర ఖైమర్ అప్సరగా వేషధారణ ధరించి కంబోడియన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఖైమర్ సంసృతి, సంప్రదాయాలపై తనకు అమితమైన గౌరవం ఉందని అందువల్లే ఖైమర్ అప్సరగా వేషధారణ ధరించి కంబోడియన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు స్పష్టం చేశారు భారత దౌత్యవేత్త దేవయాని షోబ్రోగాడే. కంబోడియాలో భారత రాయబార సోషల్ మీడియా అధికారిక అకౌంట్ నుంచి ఈ విషయాలను, రాయబారి అధికారి దేవయానికి సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేశారు. ఖైమర్ సంసృతి సాంప్రదాయాలు ఉట్టిపడేట్టుగా వస్త్రాధారణ ధరించినట్లు రాయబార కార్యాల యం పేర్కొంది. దేవయాని ఖోబ్రోగాడే 1991కు బ్యాచ్‌కు చెందిన సివిల్ సర్వెంట్. అప్పటి నుంచి ఆమె ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారిగా పనిచేస్తున్నారు. ఆమె కెరీర్‌లో అమెరికా, బెర్లిన్‌తోపాటు పాకిస్థాన్,

# ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ శారీ లుక్స్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరానికి మధ్యంతర బడ్జెట్. నిర్మలా సీతారామన్ ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను సమర్పిస్తున్నప్పుడు వివిధ చీరల్లో కనిపించారు. దీనిపై కూడా చాలా చర్చ జరిగింది. బడ్జెట్ రోజున ఆమె ధరించే చీరకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది, ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో ఆమె చేనేత చీరను ధరించడం కనిపిస్తుంది, ఇది చీరపై ఆమెకున్న ప్రేమను స్పష్టంగా తెలియజేస్తుంది. గత ఐదేళ్లలో నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పిస్తున్నప్పుడు ఎలాంటి చీరలు కట్టుకున్నారు, వాటి వివరాలేంటో మరియు ప్రత్యేకతను తెలుసుకుందాం.

బడ్జెట్ 2019

2019లో నిర్మలా సీతారామన్ తన హయాంలో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దాని ప్రదర్శన కోసం, ఆమె బంగారు రంగు అంచు కలిగిన ప్రకాశవంతమైన గులాబీ చీరను ధరించింది. ఈ చీర పేరు మంగళగిరి. 2019 బడ్జెట్‌లో, అతను బ్రీఫ్‌కేస్‌ను లెడ్జర్ ఖాతాతో భర్తీ చేశాడు. దీనితో పాటు, అతను బడ్జెట్‌ను సిల్క్ రెడ్ క్లాత్‌లో జాతీయ చిహ్నంతో చుట్టాడు.

బడ్జెట్ 2020

2020 కేంద్ర బడ్జెట్ కోసం ఆర్థిక మంత్రి బంగారు పసుపు రంగును ఎంచుకున్నారు. ఈ రోజున ఆమె బంగారు పసుపు పట్టు చీరతో మ్యాచింగ్ బ్లౌజ్ ధరించింది. భారతీయులు తరచుగా పసుపు రంగును శ్రేయస్సుతో అనుబంధిస్తారు, అందుకే బడ్జెట్ రోజున పసుపు రంగుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.

ఇంటిని ఇలా ఉంచుకుంటే చాలట.. మానసిక ప్రశాం




తత మీ చెంతనే ఉంటుంది!ఇంటిని ఇలా ఉంచుకుంటే చాలట.. మానసిక ప్రశాంతత మీ చెంతనే ఉంటుంది!

బడ్జెట్ 2021

కేంద్ర బడ్జెట్ 2021 కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎరుపు మరియు ఆఫ్-వైట్ పోచంపల్లి పట్టు చీరను ఎంచుకున్నారు. ఆమె ఈ చీరతో సాదా ఎరుపు రంగు బ్లౌజ్ ధరించింది. చీర యొక్క ప్రత్యేకత ఏమిటంటే దాని అంచు చుట్టూ ఇకత్ నమూనా డిజైన్ చేయబడింది.

బడ్జెట్ 2022

కేంద్ర బడ్జెట్ 2022 కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లుక్ చాలా ప్రత్యేకమైనది. ఈ రోజున ఆమె చేనేత చీరలో పార్లమెంటుకు చేరుకుంది. ఈ రోజు, ఆర్థిక మంత్రి ముదురు మెరూన్ కలర్ చీరను ధరించారు, అది వెండి దారం పని చేసింది. ఈ చీర పేరు బొమ్మై, ఇది ప్రధానంగా భారతదేశంలోని తూర్పు రాష్ట్రమైన ఒడిషాలో తయారు చేయబడింది.

బడ్జెట్ 2023

2023 సంవత్సరంలో, మాంద్యం మరియు ద్రవ్యోల్బణం మధ్య, ఆర్థిక మంత్రి 2023 కోసం బడ్జెట్‌ను సమర్పించారు. ఇందుకోసం ఆమె రెడ్ కలర్ చీర కట్టుకుంది. సంప్రదాయ పద్ధతిలో ఈ చీరపై కసూటి పని జరిగింది. సాంప్రదాయ ఎంబ్రాయిడరీ క్రాఫ్ట్ కోసం కసుతి %+×% ట్యాగ్‌ని కూడా పొందింది. ఈ ఎంబ్రాయిడరీ ధార్వాడ్ ప్రాంతానికి ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. చేతితో తయారు చేసిన ఈ చీరపై ఏనుగు, రథం, ఆలయం, నెమలి, జింక మరియు తామరపువ్వులు ఎంబ్రాయిడరీ చేయబడ్డాయి. ఆర్థిక మంత్రిగారి ఈ చీరపై రథం, నెమలి, కమలం పనులు జరిగాయి. 800 గ్రాముల బరువున్న ఈ పట్టు చీరను ధార్వాడకు చెందిన 'ఆరతి క్రాఫ్ట్స్' డిజైన్ చేసింది.

# ధ్రువీ పటేల్ మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ 2024 టైటిల్ విన్నర్, ఆమె కోరిక ఏంటో తెలుసా?



ఇటీవల న్యూజెర్సీలోని ఎడిసన్‌లో టోర్నీ జరిగింది. ఈ పోటీలో అమెరికా విద్యార్థి ధృవీ పటేల్ మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ 2024 టైటిల్‌ను గెలుచుకుంది. ప్రపంచం నలుమూలల నుంచి ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ పోటీలో గెలిచిన తర్వాత, ఆమె తదుపరి ఏమి చేస్తుందని వ్యాఖ్యానించింది. ధృవీకి బాలీవుడ్ నటి కావాలని కోరిక. ధ్రువీ పటేల్ USA చెందిన కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విద్యార్థి. జెర్సీలోని అడిసన్‌లో జరిగిన మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ విజేతగా ప్రకటించబడిన తర్వాత ధ్రువీ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. "మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ టైటిల్ గెలవడం అపూర్వమైన గౌరవం. ఇది కిరీటం కంటే ఎక్కువ. ఇది నా వారసత్వం, నా విలువలు మరియు ప్రపంచ స్థాయిలో ఇతరులను ప్రేరేపించే అవకాశాన్ని సూచిస్తుంది. ఇక నుంచి బాలీవుడ్ నటి కావాలన్నది నా కల. నేను ఈ డెడ్లీ కాంబినేషన్ వల్ల ఎన్ని ఆరోగ్య సమస్యలో తెలుసుకోండి ధృవీ పటేల్ ఎవరు? ధ్రువి USలోని క్విన్నిపియాక్ యూనివర్సిటీలో కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విద్యార్థి. ధృవీ ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉన్నారు, అక్కడ ఆమెకు 18.6K ఫాలోవర్లు ఉన్నారు. అంతకుముందు 2023లో మిస్ ఇండియా న్యూ ఇంగ్లాండ్ కిరీటాన్ని గెలుచుకుంది. ఆమె తన ఇంటి నుండి 3D చారిటీస్ అనే లాభాపేక్ష లేని సంస్థను నడుపుతోంది మరియు సమీపంలోని సీనియర్ సెంటర్‌లో వాలంటీర్లు, అలాగే ఫుడ్ డ్రైవ్‌లలో పాల్గొంటుంది మరియు అవసరమైన వివిధ కారణాల కోసం నిధుల సేకరణలో పాల్గొంటుంది. అదనంగా, ఆమె క్రమంగా కొనసాగుతున్న విరాళాల ద్వారా UNICEF మరియు ఫీడింగ్ అమెరికా వంటి స్వచ్ఛంద సంస్థలకు సహకరిస్తుంది.

'మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ 2024' పోటీలో చాలా మంది కంటెస్టెంట్లు ఉన్నారు, అయితే ధృవి వారందరినీ ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. సురినామ్‌కు చెందిన లిసా అబ్డోయెల్‌హాక్‌ను 'ఫస్ట్ రన్నరప్'గా, నెదర్లాండ్స్‌కు చెందిన మాళవిక శర్మ 'సెకండ్ రన్నరప్'గా ప్రకటించారు.

# కరెన్సీ నోట్లపై గాంధీ చిత్రం వెనుక సుదీర్ఘ స్టోరీ..




ఇవాళ మనం ఉపయోగించే ప్రతి వస్తువు మరియు ఉత్పత్తికి ఓ చరిత్ర ఉంటుంది. అదే విధంగా నిత్యం వినియోగించే కరెన్సీ వెనుక కూడా సుదీర్ఘ హిస్టరీ దాగి ఉంది. కరెన్సీ నోట్లపై గాంధీ బొమ్మ ప్రింట్ చేయాలనే నిర్ణయం వెనుక చాలా ఉదంతాలే జరిగాయి. మహాత్ముడు పుట్టిన రోజున ఆ వివరాలు ఏంటో తెలుసుకుందాం.

స్వతంత్రం వచ్చిన కొత్తలో భారత కరెన్సీ నోట్లపై ముద్రించేందుకు గాంధీ ఫోటో మొదట తిరస్కరించబడింది. చాలా కాలం తర్వాత మహాత్ముడి బొమ్మ నోట్లపై ప్రింట్ చేయబడం ప్రారంభించారు. 1949లో కరెన్సీ ప్రింటింగ్ కోసం భారత ప్రభుత్వం కొత్త డిజైన్ తీసుకువచ్చింది. గాంధీ ఫోటోకు బదులు మొదటగా సారనాథ్‌లోని సింహాల చిత్రాన్ని పరిగణలోనికి తీసుకున్నారు. స్వాతంత్ర్యం తర్వాత చాలా ఏళ్ల పాటు దేశీయ గొప్ప వారసత్వం మరియు పురోగతికి సంబంధించిన పలు చిత్రాలు బ్యాంక్ నోట్లపై ముద్రించారు. 1950-60 మధ్య పులులు, జింకలు వంటి గంభీరమైన జంతువులతో పాటు హీరాకుడ్ ఆనకట్ట, ఆర్యభట్ట ఉపగ్రహం వంటి పారిశ్రామిక ప్రగతికి చిహ్నాలను వినియోగించారు. బృహదీశ్వర దేవాలయం డిజైన్ కూడా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా కొంతకాలంపాటు ఉపయోగించారు. 1969లో గాంధీ జయంతి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మొదటిసారి మహాత్ముడి చిత్రం కరెన్సీ నోటుపై కనిపించింది. సేవాగ్రామ్ ఆశ్రమం నేపథ్యంలో గాంధీ కూర్చున్నట్లు ఆ డిజైన్‌లో చూపబడింది. ఆ తర్వాత 1987లో జనతా పార్టీ రద్దు చేసిన అధిక విలువ కలిగిన నోట్ల స్థానంలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం 500 నోట్లు తిరిగి ప్రవేశపెట్టింది. అప్పుడు కొత్త 500 నోటుపై గాంధీ చిత్రాన్ని ప్రింట్ చేశారు. ఇక 1996లో RBI మహాత్మా గాంధీ సిరీస్‌ను ప్రారంభించింది. ఇందులో వాటర్‌మార్క్‌లు మరియు సెక్యూరిటీ థ్రెడ్‌ల వంటి పలు ఇతర భద్రతా ఫీచర్లను జోడించింది. ఈ ఘటన భారతదేశ కరెన్సీ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా చెప్పవచ్చు. ఎందుకంటే అప్పటి నుంచి భారతీయ నోట్ల అన్ని డినామినేషన్లలో గాంధీ చిత్రం శాశ్వత ముఖంగా మారింది. తదనంతర కాలంలో కరెన్సీ నోట్లపై గాంధీ బొమ్మను మార్చాలని వివిధ వర్గాల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ వంటి నాయకులతో పాటు లక్ష్మీ మరియు గణేష్ తరహా దేవతలను కూడా ప్రింట్ చేయాలని డిమాండ్లు వినిపించాయి. ఇక రెండేళ్ల క్రితం రిలీజ్ చేసిన డిజిటల్ రూపాయి డిజైన్‌పై బాపు చిత్రాన్ని చేర్చనందుకు మహాత్ముడి మునిమనవడు తుషార్ గాంధీ అసంతృప్తిని వ్యక్తం చేశారు. డిజిటల్ కరెన్సీ రూపకల్పనలో మహాత్మా గాంధీని విస్మరించినందుకు RBI సహా కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతూ ట్వీట్ చేశారు. అమెరికన్ పౌర హక్కుల నేతగా చెప్పబడే మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా భారతీయుల జీవితాల్లో గాంధీ ఉనికితో పాటు శాంతి, అహింస, సామాజిక న్యాయం వంటి ఆయన సిద్ధాంతాలు విస్మరించజాలనివి అని కామెంటే చేశారు.


# మహారాష్ట్రలో కుప్పకూలిన హెలికాప్టర్

మహారాష్ట్రలో ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో పైలట్‌తో సహా ముగ్గురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. మహారాష్ట్ర లోని పూణె జిల్లాలో బుధవారం ఉదయం ఈ ఘటన జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు సమీపంలోని గోల్ఫ్ కోర్స్ వద్ద ఉన్న హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ముగ్గురు వ్యక్తులతో బయలుదేరింది. ఈ నేపథ్యంలో చాపర్ బవ్‌ధాన్ ప్రాంతంలోని కొండ ప్రాంతం వద్దకు రాగానే హెలికాప్టర్ ఉదయం 6.45కు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే హెలికాప్టర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో హెలికాప్టర్‌లో ఉన్న పైలెట్‌తో సహా ముగ్గురు వ్యక్తులు ఆ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. అయితే, ఈ ప్రమాదానికిగల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అలాగే, ఆ హెలికాప్టర్ ప్రయివేట్‌దా లేక ప్రభుత్వానిదా.? అని తెలియాల్సి ఉంది.పుణేలో ఉదయం 6.45 నిమిషాలకు హెలికాప్టర్ కుప్పకూలింది. వెంటనే గమనించిన స్థానికులు ఈ విషయాన్ని అధికారులకు చేరవేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హింజేవాడి పోలీస్ స్టేషన్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ కన్హయ్య థోరట్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలు



ఇంకా తెలియాల్సి ఉందన్నారు. హెలికాప్టర్ నుంచి వస్తున్న మంటలు అదుపులోకి రాకపోవడంతో పూణే మునిసిపల్ కార్పొరేషన్, పూణే మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ సమాచారం అందజేసినట్లు వివరించారు. నాలుగు ఫైరింజన్ల సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. అయితే, దట్టమైన పొగమంచు కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు, అధికారులు భావిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసే పనిలో పోలీసులు ఉన్నట్లు సమాచారం.

# గాజా హమాస్ అప్రకటిత ప్రధాని ముష్తాహాను చంపేశాం: ఇజ్రాయెల్ ప్రకటన



హమాస్‌పై ఇజ్రాయెల్ మరోసారి పైచేయి సాధించింది. హమాస్ కీలక నాయకత్వాన్ని అంతం చేసినట్లు ఇజ్రాయెల్ తాజా ప్రకటించింది. గాజా హమాస్ తరపున అప్రకటిత ప్రధానిగా వ్యవహరించిన రావీ ముష్తాహాను చంపేసినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. మూడు నెలల క్రితం జరిపిన వైమానిక దాడిలో ముస్తాహా సహా ముగ్గురు కమాండర్లు హతమయ్యారంటూ వారి ఫోటోలు, వివరాలను సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా వెల్లడించింది. ముస్తాహాను లక్ష్యంగా చేసుకుని ఐడీఎప్ దళాలు మూడు నెలల క్రితం గాజా పట్టీలో దాడి చేశాయి. ఆ సమయంలో ముస్తాహా సహా హమాస్ పొలిటికల్ బ్యూరో సీనియర్ నాయకుడు సమీ అల్ సిరాజ్, జనరల్ సెక్యూరిటీ చీఫ్ సమి ఒదేహ్ ఉన్నారు. ఆ దాడిలో వారు ముగ్గురు చనిపోయినట్లు తాజాగా ఐడీఎఫ్ ధృవీకరించింది. వీరంతా సొరంగాల్లో నక్కిన సమయంలో ఇజ్రాయెల్ దళాలకు ఖచ్చితమైన సమాచారం లభించింది. ఇజ్రా యెల్‌కు భారీ దెబ్బ" ఈ క్రమంలో ఫైటర్ జెట్ల సాయంతో ఈ ఆపరేషన్ నిర్వహించాయి ఇజ్రాయెల్ దళాలు. అయితే, హమాస్ మాత్రం ముస్తాహా సహా ఈ ముగ్గురి మరణాలను ధృవీకరించలేదు. ఆ మిలిటెంట్ సంస్థ క్యాడర్ నైతిక స్థైర్యం దెబ్బతినకుండా ఉండేందుకే నష్టాలను దాస్తోందని ఇజ్రాయెల్ పేర్కొంటోంది. రావి ముస్తాహా హమాస్ చీఫ్ యాహ్యా సిన్వార్‌కు ప్రధాన అనుచరుడిగా భావిస్తారు. వీరిద్దరు కలిసి ఇజ్రాయెల్ జైల్లో సుదీర్ఘకాలం ఉన్నారు. ఆ తర్వాత వీరే హమాస్ జనరల్ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ యుద్ధ సమయంలో గాజాలో ప్రజలను నియంత్రించడంలో ముష్తాహానే కీలక పోషించినట్లు ఇజ్రాయెల్ గుర్తించింది. ఈ క్రమంలోనే ముస్తాహా లక్ష్యంగా దాడులు జరిపి అతడ్ని అంతమొందించింది. ముస్తాహా మరణంతో హమాస్ దళాల మోహరింపులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని భావిస్తున్నారు. మరోవైపు, యాహ్యా సిన్వార్ జాడ లేకుండా పోయిన విషయం తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ 7 నాటి దాడులకు ప్రధాన సూత్రధారి అయిన సిన్వార్ ప్రస్తుతం గాజా పట్టీలోని బంకర్లలో ఉన్నట్లు ఇజ్రాయెల్ భావిస్తోంది. " మిస్సైల్ మీద పడితే ఎట్టా ఉంటాదో తెలుసా- సీసీటీవీలో రికార్డ్" ఇది ఇలావుండగా లెబనాన్ రాజధాని దక్షిణ బీరూట్ పై ఇజ్రాయెల్ గురువారం మరోసారి బాంబులతో విరుచుకుపడింది. ఈ దాడిలో లెబనాన్ పార్లమెంట్ సమీపంలోని ఓ అపార్ట్ మెంట్ భవనం తీవ్రంగా దెబ్బతినగా.. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో గాయపడినవారిని ఆస్పత్రికి తీసుకెళుతుండగా.. ఇజ్రాయెల్ మరోసారి దాడి చేసింది. దీంతో ఓ లెబనాన్ సైనికుడు మరణించగా.. నలుగురు వైద్యులకు గాయాలయ్యాయి.

మరోవైపు, లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రకటించిన బఫర్ జోన్ కు ఉత్తరాన ఉన్న గ్రామాలను ఖాళీ చేయాలని ప్రజలకు ఇజ్రాయెల్ సైన్యం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఇజ్రాయెల్ దాడులను మరింత తీవ్రతరం చేయనున్నట్లు తెలుస్తోంది.

# అమెరికా వదిలి బెజవాడకు.. రూ.200 కోట్ల వ్యాపారం సక్సెస్ స్టోరీ..




అమెరికాలో సక్సెస్ ఫుల్ జాబ్స్ వదిలేసి ఇండియాకు తిరిగి రావాలని చాలా మంది అస్సలు చేయని ఆలోచన. వాస్తవానికి చాలా మంది అసలు యూఎస్ వెళ్లి జాబ్ చేయాలి, అక్కడే స్థిరపడాలని డ్రీమ్స్ లో ఉంటుంటారు. అయితే వీటికి విరుద్ధంగా ఏపీకి చెందిన విశ్వనాథ్ కందుల, మిధుల దేవభక్తుని యూఎస్ నుంచి విజయవాడకు తిరిగి వచ్చి వ్యాపారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. వాస్తవానికి విశ్వనాథ్ కందుల, మిధులా దేవభక్తుని తొలుత యుఎస్‌లోని ఫ్లోరిడా స్టేట్ యూనివర్శిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నప్పుడు కలుసుకున్నారు. అక్కడ తమ కోర్సులను పూర్తి చేసిన తర్వాత విశ్వనాథ్ ఇండియాకు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఎగుమతి చేసే ఒక కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఇదే క్రమంలో మిధులా జిరాక్స్ కంపెనీలో ఉద్యోగం ప్రారంభించింది. ఈ క్రమంలో ఇండియాలో నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో లేవని గ్రహించాడు విశ్వనాథ్. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని దేశీయంగా సొంత కంపెనీని ఏర్పాటు చేసి నాణ్యమైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను విక్రయించాలనే ఆలోచనకు వచ్చాడు. అలా అమెరికాలో 8 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ జంట విజయవాడకు తిరిగి వచ్చింది. 2015లో తమ ఆలోచనను ఆచరణలోకి తీసు కొచ్చేందుకు సెమినోల్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కంపెనీని ప్రారంభించారు. అలా Mivi బ్రాండ్ పేరుతో నాణ్యమైన ఉత్పత్తులను అందించటం ప్రారంభించారు. ఈ కంపెనీ కేబుల్స్, ఛార్జర్‌లు, కస్టమ్ డిజైనర్ కేసులు, టెంపర్డ్ గ్లాస్, పవర్ బ్యాంక్‌లు, కార్ యాక్సిసరీస్, ఇయర్‌ఫోన్స్, హెడ్ ఫోన్‌ల వంటి ఆడియో ఉత్పత్తులను విక్రయిం చటం ప్రారంభించింది. కంపెనీ ఈ క్రమంలో 17-35 ఏళ్ల వయస్సు మధ్య వయస్సు ఉన్న కస్టమర్లను టార్గెట్ చేస్తూ ఉత్పత్తులను డిజైన్ చేయటం ప్రారంభించింది. కంపెనీకి మెజారిటీ కస్టమర్లు టైర్ 1 నగరాలకు చెందినవారే. కంపెనీ ప్రధానంగా కస్టమర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వాటిని పరిష్కరిస్తూ ఉత్పత్తులను తీసుకురావటం కారణంగా యువత నుంచి మంచి డిమాండ్ చూస్తోంది. భారతీయ మార్కెట్లో విక్రయించే యూరోపియన్ ఛార్జర్‌లు ఎలక్ట్రిక్ కరెంట్, వోల్టేజ్ హెచ్చుతగ్గుల మార్పును తట్టుకోలేక పాడైపోవటాన్ని తాము గమనించినట్లు మిధులా పేర్కొన్నారు. అందువల్ల ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా BIS-సర్టిఫైడ్ ఛార్జర్‌లు వోల్టేజ్ హెచ్చు తగ్గులను తట్టుకుని పరికరాలను రక్షించేలా తయారు చేయబడ్డాయి. అయితే తమ ప్రయాణాన్ని తొలుత రూ.3 కోట్లతో ప్రారంభించిన కంపెనీ కేవలం మూడేళ్ల కాలంలో రూ.30 కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకుంది.

## బిజినెస్ వాయిస్

### చిన్న ఐపీవో పెద్ద లిస్టింగ్ గెయిన్..

# మార్కెట్లకు ఎదురీది అప్పర్ సర్క్యూట్..




నేడు మార్కెట్లోకి అడుగుపెట్టిన రెండు ఐపీవోలు ఇన్వెస్టర్లకు లాభాల బహుమతిని అందించాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఒకపక్క భారీ నష్టాలతో కొట్టుమిట్టాడుతుంటే మరో పక్క ఐపీవోలు మాత్రం తమవంతు పని తాము చేసుకుపోతున్నాయి. చిన్న ఐపీవోలు సైతం బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది టెక్ఎరా ఇంజినీరింగ్ కంపెనీ ఐపీవో గురించే. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన కంపెనీ నేడు ఎన్ఎస్ఈలో మెగా లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు వాస్తవ ఇష్యూ ధర కంటే 53 శాతం అధికంగా రూ.125 రేటుకు మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు లిస్టింగ్ తర్వాత ఏర్పడిన డిమాండ్ కారణంగా 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.35.90 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి కంపెనీ ఐపీవో ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.75-82గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సబ్‌స్క్రైబర్ల కోసం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 27 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేకుండా పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ కేటగిరీ 128.88 రెట్లు, రిటైల్ విభాగంలో 66.52 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కేటగిరీ 31.22 సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని సామర్థ్యాల పెంపుకు కొత్త యంత్రాల కొనుగోలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, రోజువారీ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిర్ణయించింది.

# మారిన సుకన్య సమృద్ధి ఖాతా రూల్స్




దేశంలో ఆడపిల్లలు కలిగిన చాలా మంది ప్రస్తుతం ఎక్కువగా ఇన్వెస్ట్ చేసిన పథకాల్లో ఒకటి సుకన్య సమృద్ధి యోజన. ఇది ప్రస్తుతం దేశంలోని ప్రజల్లో ఎక్కువ మందికి ఇష్టమైన పథకాల్లో ఒకటిగా కొనసాగుతోంది. మోదీ సర్కార్ స్కీమ్ ప్రవేశపెట్టినప్పటి నుంచి మంచి రాబడితో పాటు భద్రతను కల్పించటం సక్సెస్ వెనుక కారణంగా ఉంది. అయితే అక్టోబర్ 1 నుంచి సుకన్య సమృద్ధి ఖాతాకు సంబంధించిన రూల్స్ మార్పును కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. దీంతో పథకంలో వచ్చిన పెద్ద మార్పులను ఖాతాదారులు తప్పక తెలుసుకోవాలి. లేకపోతే సదరు ఖాతాలు మూసివేతకు గురయ్యే ప్రమాదం ఉంది. కుమార్తెల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కాబట్టి ఆలస్యం చేయకుండా మారిన రూల్స్ ప్రకారం నిబంధనలు పాటించటం అత్యవసరం. కొత్త రూల్స్ ప్రకారం ఇకపై తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు మాత్రమే కుమార్తె పేరుపై ఉన్న సుకన్య సమృద్ధి ఖాతాను నిర్వహించగలరు. ఈ రూల్ పాటించని ఖాతాలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మోదీ సర్కార్ 2015లో తొలిసారిగా ఈ పథకాన్ని దేశంలో అమలులోకి తీసుకొచ్చింది. స్కీమ్ కింద కుమార్తె కోసం తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు ఖాతా ఓపెన్ చేసి పెట్టుబడులను కొనసాగించటం ద్వారా మంచి రాబడిని పొందటంతో పాటు వారి పెళ్లి సమయానికి మంచి ఆర్థిక సాయం అందుతుంది. ఖాతాను అత్యంత తక్కువ సొమ్ము రూ.250తో తెరవవచ్చు. ఏడాదికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు ఇందులో సొమ్మును డిపాజిట్ చేయవచ్చు. ప్రభుత్వం పొదుపు పథకాల్లో అత్యధికంగా 8.2 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. అలాగే కొత్త రూల్స్ ప్రకారం ఖాతాను చట్టబద్ధమైన సంరక్షకుడు కాని వ్యక్తి తెరిచినట్లయితే.. ప్రస్తుతం మారిన నిబంధనల ప్రకారం దానిని ఆమె సహజ తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకుడికి బదిలీ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు చాలా గ్రామీణ ప్రాంతాల్లో తాత, అమ్మమ్మ, నాన్నమ్మ, మావయ్య వంటి బంధువులు ఈ ఖాతాలను తెరచినట్లు ప్రభుత్వం గుర్తించింది. అందుకే వాటిని వాస్తవ తల్లిదండ్రుల పేరుమీదకు మార్చాలని నేటి నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలతో తప్పనిసరి చేయబడింది. ఎవరైనా వ్యక్తి తమ కుమార్తె 5 ఏళ్ల వయస్సు సమయంలో ఏడాదికి రూ.1.5 లక్షల చొప్పున పెట్టుబడిని ఆమెకు 21 ఏళ్లు వచ్చేంత వరకు కొనసాగిస్తే దాదాపు రూ.70 లక్షల వరకు రాబడిని అందుకునే అవకాశం ఉంటుంది. కుమార్తెకు 15 ఏళ్లు నిండిన తర్వాత చదువుల నిమిత్తం బ్యాలెన్స్‌లో 50 శాతం విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. పెట్టుబడిపై పన్ను ప్రయోజనాలను పరిశీలిస్తే.. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సి కింద గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపును పొందవచ్చు. ఒకవ్యక్తి కేవలం ఇద్దరు కుమార్తెలకు స్కీమ్ కింద ఖాతాను తెరిచేందుకు అవకాశం కల్పించబడింది. ఒకవేళ కవల పిల్లలు పుట్టిన సమయంలో మాత్రమే ముగ్గురి పేరుపై సుకన్య సమృద్ధి స్కీమ్ కింద ఖాతాలను తెరిచేందుకు అనుమతి ఇవ్వబడింది.

### అదానీతో పోటీపడుతున్న అనిల్ అంబానీ..

# అతిపెద్ద సోలార్ ప్లాంట్..



దెబ్బతిన్న పులి శ్వాస నుంచి వచ్చే వేడి ఎలా ఉంటుందో ఇప్పుడు అనిల్ అంబానీ చూపిస్తున్నారు. పతనం తర్వాత దశాబ్దాలుగా సైలెంట్‌గా ఉన్న అంబానీ ప్రస్తుతం వ్యాపారంలో పెద్ద అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లిస్టెడ్ కంపెనీల రుణాలను చెల్లింపును వేగవంతం చేసిన అనిల్ అంబానీ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ మిగిలిన దేశీయ బిలియనీర్లతో పోటీపడటం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో వ్యాపారం సంపాదించింది. అక్కడ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ప్రకటించింది. 1,270 మెగావాట్ల సౌర జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ తో భాగస్వామ్యాన్ని సైతం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన సమాచారంలో వెల్లడించింది. ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేయబడిన కంపెనీకి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్త ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ రెన్యూవబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వ్యాపార అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 250 మెగావాట్ల చొప్పున రెండు దశల్లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. దీనిని రానున్న రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే రన్-ఆఫ్-ది-రివర్ హైడ్రో ప్లాంట్ల కోసం భూటాన్ రాయితీ నమూనాలో పనిచేసే 770 మెగావాట్ల చమ్‌ఖర్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో సైతం కలిపి పనిచేయనున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భూటాన్ చేస్తున్న ప్రయత్నాలకు రిలయన్స్ గ్రూప్ సహకారం అందించనుంది. ఈ క్రమంలో ఇప్పటికే దీనికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్‌లో స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడంపై కూడా పని చేస్తోంది. రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్, డ్రక్ హోల్డింగ్ మధ్య భాగస్వామ్యం గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ రంగాల్లో రెండు సంస్థల బలాన్ని పెంచుతుందని డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన ఉజ్వల్ దీప్ దహల్ అన్నారు. తాజా పరిణామాల కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు తమ బుల్ జోరును నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. రిలయన్స్ పవర్ స్టాక్ నేడు 5 శాతం పెరిగి ఎన్ఎస్ఈలో రూ.53.64 వద్ద నేడు ట్రేడవుతున్నాయి. ఇదే క్రమంలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో 10.12 గంటల సమయంలో 1.73 శాతం లాభపడి రూ.337.75 వద్ద ఒక్కో షేరు మార్కెట్లో కొనసాగుతోంది. డిసెంబర్ 2018 తర్వాత ఇప్పటి వరకు రిలయన్స్ ఇన్ ఫ్రా స్టాక్ దాదాపు 60 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

# రెండో రోజూ పైపైకి గోల్డ్ రేటు..



ప్రపంచవ్యాప్తంగా మిడిల్ ఈస్ట్ యుద్ధ భయాలు పెద్ద ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో నేడు గోల్డ్ రేట్లు మళ్లీ పెరుగుదలను చూశాయి. ప్రస్తుతం ధర గరిష్ఠాల వద్ద ఉండగా రానున్న మరికొద్ది రోజు ల్లో ఇది గ్రాముకు రూ.8వేల మార్కును చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో పండుగ షాపింగ్ చేయాలని చూస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యు ద్ధం వేడి బంగారం, వెండి ధరలను సైతం పైపైకి తీసుకెళుతోంది. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు మరో రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7110, ముంబైలో రూ.7110, ఢిల్లీలో రూ.7125, కలకత్తాలో రూ.7110, బెంగళూరులో రూ.7110, కేరళలో రూ.7110, వడోదరలో రూ.7115, జైపూరులో రూ.7125, మంగళూరులో రూ.7110, నాశిక్ లో రూ.7113, మైసూరులో రూ.7110, అయోధ్యలో రూ.7125, బెంగళూరులో రూ.7110, నోయిడాలో రూ.7125, గురుగ్రాములో రూ.7125 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే నేడు రూ.1100 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7756, ముంబైలో రూ.7756, ఢిల్లీలో రూ.7771, కలకత్తాలో రూ.7756, బెంగళూరులో రూ.7756, కేరళలో రూ.7756, వడోదరలో రూ.7761, జైపూరులో రూ.7771, మంగళూరులో రూ.7756, నాశిక్ లో రూ.7759, మైసూరులో రూ.7756, అయోధ్యలో రూ.7771, బెంగళూరులో రూ.7756, నోయిడాలో రూ. 7771, గురుగ్రాములో రూ.7771 గా ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7110గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7756 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,01,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు ఒక కారణంగా నిలిచాయి. భౌగోళిక రాజకీయ అస్థిరత సమయంలో బంగారం తరచుగా సురక్షితమైన ఆస్తిగా కనిపిస్తుంది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ పరిస్థితులు పసిడి ధరను పెంచుతారు. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, విస్తృత ఆర్థిక పరిస్థితులు వంటి ఇతర అంశాలు కూడా బంగారం ధరల కదలికలో పాత్ర పోషిస్తాయి. మీకు బంగారం పెట్టుబడులపై ఆసక్తి ఉంటే వార్తలు మరియు మార్కెట్ ట్రెండ్స్ రెండింటినీ గమనిస్తూ ఉండటం మంచిది.

## సెన్సెక్స్ 1770 పాయింట్స్ క్రాష్




నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. దీంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల సంపద నష్టాన్ని చవిచూశారు. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచీలు తమ ప్రయాణాన్ని భారీ నష్టాల్లో ముగించాయి. ముగింపు సమయంలో సెన్సెక్స్ సూచీ 1769 పాయింట్లు, నిఫ్టీ సూచీ 547 పాయింట్లు, నిఫ్టీ బ్యాంక్ సూచీ 1077 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 1334 పాయింట్ల పతనాన్ని చూశాయి. ఈ క్రమంలో అన్ని రంగాలకు చెందిన సూచీలు నష్టాల్లో ముగిశాయి. దీంతో గడచిన రెండు కొన్ని వారాలుగా స్వల్ప కరెక్షన్లతో కొనసాగిన బుల్ జోరు అంతర్జాతీయ కారణాల మధ్య పెద్ద పతనాన్ని చూస్తోంది. ఈ క్రమంలో నేడు బెంచ్ మార్క్ సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకుని పెట్టుబడిదారులకు కన్నీరు మిగిల్చాయి. అయితే దీనికి ఉన్న కీలకమైన కారణాలను పరిశీలిస్తే.. ముందుగా మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడ్‌కు సంబంధించి పెద్ద మార్పులను ప్రకటించింది. వీటి ప్రకారం ఇంట్రా-డే పొజిషన్ పరిమితి పర్యవేక్షించబడుతుంది. డెరివేటివ్స్ కనీస ట్రేడింగ్ మొత్తం కూడా భారీగా పెంచబడింది. వీటి విషయంలో తెచ్చిన కొత్త మార్పులు నవంబర్ 20 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ క్రమంలో ఇండెక్స్ ఆప్షన్స్ బయర్స్ నుంచి ముందస్తుగానే ఆప్షన్ ప్రీమియం వసూలు చేయబడుతుంది. ఎంపిక గడువు ముగిసే రోజున షార్ట్ ఆప్షన్ కాంట్రాక్టులకు 2% అదనపు మార్జిన్ ఛార్జ్ చేయబడుతుంది. అలాగే కనీస ట్రేడ్ మొత్తాన్ని రూ.5 నుంచి రూ.15 లక్షలకు పెంచబడింది. -మార్కెట్ల మెగా పతనానికి దారితీసిన అతిపెద్ద కారణం మధ్యప్రాచ్యంలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం గ్లోబల్ మార్కెట్లను భయాల్లోకి నెట్టింది. ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య యుద్ధంలో ఇరాన్ ప్రవేశం భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతను మరింత వేడెక్కించటంతో మార్కెట్లు అలర్ట్ అయ్యాయి.



## వరల్డ్ గ్రేటెస్ట్ ప్లేయర్లల్లో
# టీమిండియా పేసర్

టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ స్పియర్‌హెడ్ జస్‌ప్రీత్ బుమ్రా మరోసారి వరల్డ్ గ్రేటెస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. టెస్ట్ ఫార్మట్‌లో అతనిదే ఆధిపత్యం. ఏ ఫార్మట్‌లో అయినా తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. ఐసీసీ ప్రకటించిన టెస్ట్ ర్యాంకింగ్‌లో అగ్రస్థానాన్ని అధిరోహించాడు. నిన్నటి వరకు టెస్ట్ సిరీస్‌లో తీరిక లేకుండా గడిపింది భారత క్రికెట్ జట్టు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచుల్లోనూ విజయకేతనాన్ని ఎగురవేసింది. ఈ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ రెండింట్లోనూ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోయింది బంగ్లాదేశ్. ఈ సిరీస్ భారత ఖాతాలో పడటంలో కీలక పాత్ర పోషించాడు బుమ్రా. ఈ రెండు టెస్ట్ మ్యాచ్‌లల్లో 11 వికెట్లు పడగొట్టాడు. తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్‌లో ఒక వికెట్ తీసుకున్నాడు. రెండో మ్యాచ్‌లోనూ నిప్పులు చెరిగాడు బుమ్రా. రెండు ఇన్నింగ్‌లల్లో మూడు చొప్పున వికెట్లను నేలకూల్చాడు. ఈ పెర్‌ఫార్మెన్స్ అతన్ని ఐసీసీ టెస్ట్ ర్యాంక్‌లో టాప్ పొజీషన్‌లో కూర్చోబెట్టింది. మొత్తం 870 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు బుమ్రా. రెండో స్థానం కూడా భారత్‌దే. 869 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు వెటరన్ స్పిన్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్. ఆ తరువాత జోష్ హేజిల్‌వుడ్- ఆస్ట్రేలియా (847), పాట్ కమ్మిన్స్- ఆస్ట్రేలియాతో పాటు కగిసొ రబడ- దక్షిణాఫ్రికా 820 సమాన పాయింట్లతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నారు. రవీంద్ర జడేజా- భారత్ (809), నాథన్ లియాన్- ఆస్ట్రేలియా, ప్రభాత్ జయసూర్య- శ్రీలంక 801 సమాన పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచారు. కైలె జెమిసన్- న్యూజిలాండ్ (714), షహీన్ షా అఫ్రిది- 709 పాయింట్లతో తొలి 10 స్థానాల్లో ఉన్నారు. "టీ20 వరల్డ్ కప్ 2024 కొట్టేది ఆ జట్టే" కాగా- టెస్ట్ మ్యాచ్‌లల్లో న్యూజిలాండ్‌ను ఎదుర్కొనాల్సి ఉంది టీమిండియాకు. ఇంకొద్ది రోజుల్లో న్యూజిలాండ్ భారత పర్యటనకు రాబోతోంది. టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఢీ కొట్టబోతోంది. మొత్తం మూడు మ్యాచ్‌ల సిరీస్ ఇది. ఈ నెల 16న తేదీ ఈ రెండు జట్ల మధ్య తొలి మ్యాచ్ ఆరంభం కానుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దీనికి వేదిక. 24వ తేదీన పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, నవంబర్ 1వ తేదీన ముంబై వాంఖెడే స్టేడియంలల్లో చివరి రెండు టెస్టులు షెడ్యూల్ అయ్యాయి. మ్యాచ్‌లన్నీ కూడా ఉదయం 9:30 గంటలకు ఆరంభమౌతాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇవి జరుగనున్నాయి.



# కేప్టెన్సీకి గుడ్‌బై

నిన్నటి వరకు టెస్ట్ సిరీస్‌లో తీరిక లేకుండా గడిపింది భారత క్రికెట్ జట్టు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచుల్లోనూ విజయకేతనాన్ని ఎగురవేసింది. ఈ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ రెండింట్లోనూ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోయింది బంగ్లాదేశ్. ఇక భారత్- టెస్ట్ మ్యాచ్‌లల్లో న్యూజిలాండ్‌ను ఎదుర్కొనాల్సి ఉంది. ఇంకొద్ది రోజుల్లో న్యూజిలాండ్ భారత పర్యటనకు రాబోతోంది. టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఢీ కొట్టబోతోంది. మొత్తం మూడు మ్యాచ్‌ల సిరీస్ ఇది. ఈ నెల 16న తేదీ ఈ రెండు జట్ల మధ్య తొలి మ్యాచ్ ఆరంభం కానుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దీనికి వేదిక. 24వ తేదీన పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, నవంబర్ 1వ తేదీన ముంబై వాంఖెడే స్టేడియంలల్లో చివరి రెండు టెస్టులు షెడ్యూల్ అయ్యాయి. మ్యాచ్‌లన్నీ కూడా ఉదయం 9:30 గంటలకు ఆరంభమౌతాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇవి జరుగనున్నాయి. ఈ పరిణామాల మధ్య న్యూజిలాండ్ క్రికెట్‌లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. టెస్ట్ ఫార్మట్ కేప్టెన్ టిమ్ సౌథీ తన పదవిని వదులుకున్నాడు. సారథ్య బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు. అతని స్థానంలో ఓపెనర్ టామ్ లాథమ్ అపాయింట్ అయ్యాడు. కేప్టెన్సీ పగ్గాలను అందుకున్నాడు. 2022లో అప్పటి కేప్టెన్ కేన్ విలియమ్సన్ నుంచి టెస్ట్ ఫార్మట్ కేప్టెన్‌గా బాధ్యతలను అందుకున్నాడు సౌథీ. అతని సారథ్యంలో న్యూజిలాండ్ మొత్తం 14 మ్యాచ్‌లను ఆడింది. అందులో ఆరింట్లో నెగ్గింది. రెండు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. శ్రీలంకతో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను కోల్పోవడం సౌథీపై ఒత్తిడి పెంచింది. "టీ20 వరల్డ్ కప్ 2024 ఆడబోయే జట్టు ప్రకటన: ప్లేయర్లు వీళ్లే" ఈ క్రికెటింగ్ సీజన్‌లో అతని బౌలింగ్ ప్రదర్శన అంచనాలకు అనుగుణంగా ఉండట్లేదు.

## క్రీడా వాయిస్

# హార్దిక్ పాండ్యాకు షాకిచ్చిన హీరోయిన్

టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ హార్దిక్ పాండ్యా ఈ మధ్య నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ తర్వాత హార్దిక్ పాండ్యా పేరు మార్మోగిపోయింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి, కప్ గెలవడంలో హార్దిక్ కీలక పాత్ర పోషించాడు. ఇదే సమయంలో వ్యక్తిగతంగా కూడా హార్దిక్ పాండ్యా వార్తల్లో నిలిచారు. భార్య నటాషాతో హార్దిక్ విడిపోయారు. ఆమెకు విడాకులు ఇస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న హార్దిక్, ఆ తర్వాత భార్య నటాషాతో అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఆమెకు విడాకులిచ్చాడు. కొడుకుతో కలిసి నటాషా తన సొంత దేశం అయిన స్వీడన్‌కు వెళ్లిపోయారు. భార్యతో విడాకులు అనంతరం హార్దిక్ , బాలీవుడ్ హీరోయిన్‌తో రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనన్య పాండే, హార్దిక్ ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. వీరిద్దరు కలిసి అంబానీ పెళ్లిలో సందడి చేశారు. హిందీ పాటలకు ఇద్దరు కలిసి చిందులు వేసిన వీడియోలు సోషల్ మీడియిలో తెగ వైరల్ అయ్యాయి. దీనికి తోడు సోషల్ మీడియాలో వీరిద్దరు ఒకర్ని ఒకరు ఫాలో అవుతున్నారు. "అదో పెద్ద స్కామ్..సంచలన విషయాలు బయటపెట్టిన రవిచంద్రన్ అశ్విన్" దీంతో అనన్య పాండే, హార్దిక్‌లు రిలేషన్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. అంబానీ పెళ్లి తర్వాత వీరిద్దరు తరుచుగా కలుసుకుంటున్నారని బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇటు హార్దిక్ భార్యకు విడాకులు ఇవ్వడం, అటు అనన్య పాండే పలువురు హీరోలకు బ్రేకప్ చెప్పి సింగిల్‌గా ఉండటంతో వీరిపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అనన్య పాండే గతంలో ఇషాన్ ఖత్తర్, కార్తిక్ ఆర్యన్, ఆదిత్యరాయ్ కపూర్‌తో డేటింగ్ చేసింది. రీసెంట్‌గానే ఆదిత్యరాయ్ కపూర్‌కు బ్రేకప్ చెప్పింది ఈ బ్యూటీ. దీంతో అనన్య పాండే, హార్దిక్ పాండ్యా రిలేషన్‌లో ఉన్నారని అంతా భావించారు. అయితే హార్దిక్ పాండ్యాకు షాకిస్తూ..అనన్య పాండే మరో క్రికెటర్‌తో ప్రేమలో పడినట్టు తెలుస్తోంది. అనన్య పాండే స్టార్ క్రికెటర్ శుభమన్ గిల్‌తో ఎఫైర్ ఉందని రూమర్ల చక్కర్లు కొడుతున్నాయి. వీరిద్దరు చాలా క్లోజ్‌గా మూవ్ అవుతున్నట్టు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.అనన్య పాండే, శుభ్‌మన్ గిల్ కలిసి కొన్ని రోజుల క్రితం ఒక ప్రకటన చేశారు. దీంతో అప్పటి నుంచే వీరిద్దరు ప్రేమలో ఉన్నారని నెట్టింట ప్రచారం జరుగుతోంది. అప్పటి నుంచి వీరిద్దరు పార్టీలు, పబ్‌లకు తిరుగుతున్నారని తెలుస్తోంది. అటు శుభ్‌మన్ గిల్ సైతం పలువురు బాలీవుడ్ భామలతో ఎఫైర్ సాగించాడు. సచిన్ కూతురు సారా టెండుల్కర్, బాలీవుడ్ హీరోయిన్ సారా అలీ ఖాన్‌తో శుభ్‌మన్ గిల్ డేటింగ్ చేశాడు. ఇప్పుడు కొత్తగా అనన్య పాండేతో ప్రేమయాణం మొదలుపెట్టాడు. మరి వీరి బంధం ఎన్ని రోజులు ఉంటుందో చూడాలి.





# మహిళల టీ20 ప్రపంచకప్- తొలి పోరులో బంగ్లాదేశ్ ఐ స్కాట్లాండ్




షార్జాజి : క్రికెట్ అభిమానులను అలరించడానికి మరో పెద్ద టోర్నీ వచ్చేసింది. ఆటలో వేగం, ఆసక్తిని పెంచి.. అంతకంతకూ ఆదరణనూ పెంచుకుంటున్న అమ్మాయిలు.. టీ20 ప్రపంచకప్ కోసం అమీతుమీకి సిద్ధమయ్యారు. మూడు నెలల కిందటే రోహిత్ సేన పొట్టి కప్పును చేజిక్కించుకోవడంతో భారత అభిమానుల ఆనందానికి అవధులు లేకపోయాయి. ఇప్పుడు అమ్మాయిలూ అదరగొట్టేయాలని.. ఇప్పటిదాకా అందుకోలేకపోయిన ప్రపంచకప్‌ను సాధించి కల నెరవేర్చుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. కానీ అదంత తేలిక మాత్రం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా పరిమిత ఓవర్ల క్రికెట్లో తలపడితే అభిమానుల్లో ఉండే ఆసక్తే వేరు. అందులోనూ టీ20లంటే మరింత మజా. అందులో ప్రపంచకప్ అంటే టోర్నీ జరుతున్నన్ని రోజులు టీవీలకు అతుక్కుపోవాల్సిందే. మూణ్నెల్ల కిందట వెస్టిండీస్ వేదికగా జరిగిన పురుషుల టీ20 ప్రపంచకప్ భారత అభిమానులకు చిరస్మరణీయ జ్ఞాపకం. ఇప్పుడు యూఏఈలో మహిళల పొట్టి కప్పు మొదలవుతోంది. గురువారం తొలి మ్యాచ్‌లో ఆతిథ్య హోదాలో బంగ్లాదేశ్.. స్కాట్లాండ్‌ను ఢీకొంటోంది. ఆ తర్వాత మరో మ్యాచ్‌లో పాకిస్థాన్, శ్రీలంక తలపడతాయి. ఎప్పట్లాగే టోర్నీలో భారత జట్టు ఎన్నో ఆశలతో బరిలోకి దిగుతోంది. రెండుసార్లు వన్డేల్లో, ఓసారి టీ20ల్లో ఫైనల్ చేరినా కప్పు ఒడిసపట్టలేకపోయిన భారత జట్టు.. ఈసారైనా కల నెరవేర్చుకోవాలని అనుకుంటోంది. అయితే ఈసారి ఫార్మాట్ చూస్తే సెమీస్ చేరడం అంత తేలిక కాదనిపిస్తోంది. భారత్ ఉన్న గ్రూప్-ఎలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక ఉన్నాయి. ఆరుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియా సంగతి చెప్పాల్సిన పని లేదు. మిగతా జట్లతోనూ అంత తేలిక కాదు. కాబట్టి గ్రూప్ దశలో టాప్-2లో నిలవాలంటే హర్మన్‌ప్రీత్ సేన ఎంతో నిలకడగా ఆడాలి. అయితే భారత జట్టు ప్రస్తుతం గతంలో ఎన్నడూ లేనంత బలంగా ఉందన్నది వాస్తవం. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కు తోడు స్మృతి మంధాన, షెఫాలి వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ లాంటి నాణ్యమైన బ్యాటర్లు జట్టు సొంతం. దీప్తి శర్మ, పూజ వస్త్రాకర్ బంతితో, బ్యాటుతో సత్తా చాటగలరు. రేణుక సింగ్, అరుంధతి రెడ్డి, రాధ యాదవ్, ఆశ శోభనలతో మిగతా బౌలింగ్ విభాగమూ బాగుంది. యూఏఈ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉంటాయన్న సంగతి తెలిసిందే. భారత స్పిన్ విభాగం బలంగా ఉండడం.. బ్యాటర్లు స్పిన్‌ను బాగా ఆడగల సమర్థులే కావడం కలిసొచ్చే అంశం. అయితే ఏ మ్యాచ్‌నూ తేలిగ్గా తీసుకోకుండా సమష్టిగా, ఉత్తమ ప్రదర్శన చేస్తే కప్పు కలను నెరవేర్చుకోవచ్చు. భారత్ శుక్రవారం తన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఢీకొంటుంది. ఆదివారం భారత్, పాకిస్థాన్ పోరు జరుగుతుంది. ఆస్ట్రేలియా ఐ మిగతా జట్లు: పురుషుల క్రికెట్లోనే కాదు.. మహిళల్లోనూ ఆస్ట్రేలియాదే పైచేయి. ఇంకా చెప్పాలంటే అక్కడ కంగారూ జట్టు ఆధిపత్యం ఇంకా ఎక్కువ. ఇప్పటిదాకా ఎనిమిది పొట్టి కప్పులు జరిగితే.. ఆరుసార్లు ఆ జట్టే విజేతగా నిలిచిందంటే దాని దూకుడు ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఈసారి కూడా హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది ఆస్ట్రేలియా. మేటి ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీతో ఆష్లీ గార్డ్‌నర్, తాలియా మెక్‌గ్రాత్, అలీసా హీలీ, బెత్ మూనీ, అనాబెల్ సదర్లాండ్, అలయానా కింగ్, మెగాన్ షట్ లాంటి అగ్రశ్రేణి క్రికెటర్లతో ఆస్ట్రేలియా ఎంతో బలంగా కనిపిస్తోంది. ఆ జట్టుకున్న ఆల్‌రౌండ్ బలం మరే జట్టుకూ లేదు. తనది కాని ఏదో ఒక రోజు తప్ప ఆస్ట్రేలియా ప్రత్యర్థులకు అంత సులువుగా లొంగదు. గ్రూప్-ఎ నుంచి ఆస్ట్రేలియా సెమీస్ చేరడం ఖాయం. రెండో స్థానం భారత్‌దే కావచ్చు. అయితే టీమ్‌ఇండియా అయినా, మరో జట్టయినా.. ఆస్ట్రేలియాను దాటి కప్పు గెలవడం అంత తేలిక కాదు. అందుకోసం అసాధారణ ప్రదర్శన చేయాలి.

ఫార్మాట్ ఇలా..

టోర్నీలో పోటీ పడుతున్న పది జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్‌లోనూ ప్రతి జట్టూ మిగతా నాలుగు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. లీగ్ దశ ముగిసేసరికి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్-ఎలో భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక ఉన్నాయి. ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ గ్రూప్-బిలోని జట్లు.

అక్కడి నుంచి ఇక్కడికి.. ఈ టోర్నీ వాస్తవానికి బంగ్లాదేశ్‌లో జరగాల్సింది. కానీ ఆ దేశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరడం, ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోవడంతో అధికార మార్పిడి జరగడం.. ఈ క్రమంలో శాంతి భద్రతలు అదుపు తప్పిన నేపథ్యంలో అక్కడ టీ20 ప్రపంచకప్ నిర్వహించడం కష్టమని ఐసీసీ భావించింది. బంగ్లాదేశ్ బోర్డు కూడా టోర్నీని తరలించడానికి సుముఖత వ్యక్తం చేసింది. ప్రత్యామ్నాయ వేదికగా రెండు నెలల కిందటే యూఏఈని ఎంచుకున్నారు. టోర్నీ జరుగుతోంది అక్కడే అయినా ఆతిథ్య హక్కులు మాత్రం బంగ్లా బోర్డువే. మహిళల టీ20 ప్రపంచకప్‌లు ఎనిమిది జరిగితే.. అందులో ఆరు ఆస్ట్రేలియానే సొంతం చేసుకుంది. ఈ ఆరు విజయాల్లోనూ భాగస్వామి అయిన ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీ.. ఈసారి కూడా బరిలోకి దిగుతోంది.

ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 ప్రపంచకప్‌లు ఆడిన భారత్ ఒకసారి ఫైనల్ (2020) చేరింది. నాలుగుసార్లు సెమీస్ (2009, 10, 18, 23)లో ఇంటిముఖం పట్టింది. మూడుసార్లు (2012, 14, 16) తొలి రౌండ్లోనే నిష్క్రమించింది.

టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా దక్షిణాఫ్రికా ఫాస్ట్‌బౌలర్ షబ్నం ఇస్మాయిల్ సాధించిన వికెట్లు.

1066 : న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ టీ20 ప్రపంచకప్‌లో సాధించిన పరుగులు. టోర్నీ టాప్‌స్కోరర్ ఆమే.

# భారత్‌కు మరో 5 స్వర్ణాలు



దిల్లీ: ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మరో అయిదు స్వర్ణ పతకాలు చేరాయి. బుధవారం 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత క్రీడాకారులు సత్తాచాటారు. మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో దివాంషి 35-33తో క్రిస్టినా మాగ్నాని (ఇటలీ)పై గెలిచి బంగారు పతకం సాధించింది.

టీమ్ విభాగంలో దివాంషి, తేజస్విని, విభూతి భాటియాలతో కూడిన భారత జట్టు స్వర్ణం కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో ముకేశ్ నేలవల్లి అగ్రస్థానంతో స్వర్ణం నెగ్గాడు. ముకేశ్, సూరజ్‌శర్మ, ప్రద్యుమ్న సింగ్‌లతో కూడిన భారత జట్టు టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషనల్‌లో శౌర్య సైని, వేదాంత్ నితిన్, పరీక్షిత్ సింగ్‌లతో కూడిన భారత బృందం స్వర్ణం గెలుచుకుంది.

# నేషనల్ క్రష్.. 2 నెలల బిరుదు మాత్రమే..: ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్



అందానికి అందం.. ఆటకు ఆట.. అందుకేనేమో ఆమె ఒలంపిక్స్ లో ఒక మెడల్ కొట్టేసరికి ఫ్యాన్స్ పెరిగిపోయారు.. రెండో మెడల్ కూడా సాధించేసరికి చాలామంది లవర్స్ అయిపోయారు.. మాటా మంతీ సాగించడం ఆలస్యం.. సాటి ఒలింపియన్ తో ముడిపెట్టేశారు.. అదేమీ లేదని తేలినా.. ఆమె స్వదేశానికి చేరినా.. ఆమెపై కథనాలు, ఊహాగానాలు మాత్రం ఆగలేదు. మళ్లీ గురి ఎప్పుడో? పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ లో రెండు పతకాలు సాధించింది హరియాణాకు చెందిన మను బాకర్. రికార్డుల్లోకి ఎక్కిన ఆమె అప్పటినుంచి దేశంలో షూటింగ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయింది. ఇప్పటికీ ఆ క్రేజ్ ను మను ఆస్వాదిస్తోంది. అయితే, పారిస్ ఒలింపిక్స్ తర్వాత మను మళ్లీ షూటింగ్ లోకి దిగలేదు. ఆమె ఎక్కడకు వెళ్లినా ఇదే ప్రశ్న ఎదురయ్యేది. ప్రస్తుతం మను బాకర్ తనకు దొరికిన ఖాళీ సమయాన్ని ఆస్వాదిస్తోంది. ఇష్టమైన ఆహారం తింటూ నచ్చినట్లుగా గడుపుతోంది. షూటింగ్ వరల్డ్ కప్ ఫైనల్ పోటీలలోనూ పాల్గొనలేదు. ఈ నేపథ్యంలోనే మను మళ్లీ తుపాకీ పడుతుందా? అనే సందేహాలు వచ్చాయి. పతకం గెలిచినా పాత జీవితమే.. ఒలింపిక్ పతకం గెలిచాక తన జీవితంలో వచ్చిన మార్పు ఏమిటని చాలామంది అడుగుతున్నారని మను తెలిపింది.


## సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్



సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన రాంజానాలాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్ఫ్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. ఈ లుక్ ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్ ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ గా మారింది. సోనమ్ లుక్ కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా వైల్డ్ అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు.

సినీ వాయిస్ CINEMA

## సెట్టయిన మాస్ రాజా..



ఇది అసలు మ్యాటర్ కానీ రవితేజకు ఆరోగ్య విషయంలో డౌట్ అక్కర్లేదని సన్నిహితులు క్లారిటీ ఇచ్చేశారు. మాస్ మహారాజ్ రవితేజ ఇటీవల షూటింగ్ సమయంలో గాయపడి షోల్డర్ సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ గాయంతో రవితేజని డాక్టర్లు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రవితేజ కూడా డాక్టర్ల సలహాని పాటించి నాలుగు వారాలు విశ్రాంతి తీసు కుంటున్నారు. అభిమాను లందరూ ఆయన ఆరోగ్యం పట్ల మొదట ఆందోళన వ్యక్తం చేయగా ఒక పాత ఫోటో కూడా వైరల్ అయ్యింది. కానీ రవితేజకు ఆరోగ్య విషయంలో డౌట్ అక్కర్లేదని సన్నిహితులు క్లారిటీ ఇచ్చేశారు. ఇక జెట్ స్పీడ్ లోనే హాస్పిటల్ నుంచి ఇంటికి తిరిగి వచ్చి విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఇక రవితేజ కోలుకొని మళ్లీ సెట్స్‌కి వెళ్తున్నాడని మరో అప్‌డేట్ వచ్చింది. అక్టోబర్ 14వ తేదీ నుండి RT75 సినిమా షూటింగ్‌కి రవితేజ హాజరవుతారని సమాచారం. కొంత గ్యాప్ తరువాత మళ్లీ సెట్‌లోకి రావడానికి రెడీ అవుతున్న మాస్ మహారాజ్‌కి ఈ ప్రాజెక్ట్ మీద చాలా హైప్ ఉంది. భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉండబోతోందట. ధమాకా తరువాత శ్రీలీల ఈ చిత్రంలో రవితేజతో జతకట్టడం మరో విశేషం. ఇప్పటికే శ్రీలీల తన ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్‌తో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. దీంతో ఈ క్రేజీ కాంబినేషన్‌కి ప్రేక్షకులు భారీగా ఎదురుచూస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఇప్పటికే చిత్రీకరణలో ఎక్కువ భాగం పూర్తయింది. రవితేజ గాయం కారణంగా మధ్యలో చిన్న బ్రేక్ వచ్చినా, అక్టోబర్ 14 నుండి మిగతా షెడ్యూల్‌కి ప్లాన్ చేస్తు న్నట్లు తెలుస్తోంది. ఈ షూటింగ్ పూర్తయితే, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా మరింత వేగంగా పూర్తి కానున్నాయి. అయితే మొదట సంక్రాంతి కానుకగా 2025 లో ఈ సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ షూటింగ్ షెడ్యూల్‌లో వచ్చిన మార్పుల కారణంగా, సినిమాను సంక్రాంతి సమయానికి రిలీజ్ చేయడం కుదరదని సమాచారం. మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌పై మరో ప్రకటన చేయనున్నారు. 2025 లో అనువైన మరో తేదీని అనుకుంటున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో రవితేజ పాత్రను పూర్తిగా కొత్తగా, ఎనర్జిటిక్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. మాస్ ఎంటర్టైనర్‌తో పాటు మంచి కామెడీ, యాక్షన్ అంశాలతో సినిమా ఉండబోతోందట. ఇదిలా ఉంటే రవితేజ నుంచి ఇటీవల వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాలు ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. కాబట్టి రవితేజ ఈ కొత్త ప్రాజెక్ట్ మీద చాలా ఆశలు పెట్టుకున్నాడు. అభిమానులు కూడా మాస్ మహారాజ్‌ను మళ్లీ సక్సెస్ ట్రాక్‌లో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి RT75 సినిమా ఎలాంటి కంటెంట్ తో వస్తుందో చూడాలి.




## 'ఐఫా'లో హిందీ అంటే శివాలెత్తిన మీనా!

ఇక ఈ వేడుకలో సీనియర్ నటి మీనా కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే. ఇటీవల అబుదాబీ లో ఐఫా%వేడుకలు ఎంత వైభవంగా జరిగాయో? తెలిసిందే. సినీ తారలతో అబుదాబీ మెరిసిపోయింది. సెలబ్రిటీలంతా ఎంట్రీకి ముందు ఫోటో సెషన్లతో అదరగొట్టారు. హీరోయిన్లు అంతా ఓరేంజ్ లో మురిపించారు. సోలో గా వచ్చిన వాళ్లు సోలాగా..జంటలగా వచ్చిన వారు జంటలగా ఫోజులిచ్చారు. ఇక ఈ వేడుకలో సీనియర్ నటి మీనా కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే. మీనా నలుపు వర్ణం దుస్తుల్లో ఎంతో అందంగా ముస్తాబై వన్నే తీసుకొచ్చారు. అయితే అక్కడ ఓ జర్నలిస్ట్ మీనాని మీరు హిందీలో మాట్లాడండి అని అడిగారు. దీనికి కౌంటర్ గా మీనా ఇది హిందీ సినిమా పండగ కాదు అంటూ చెప్పారు. %-%నేను సౌత్ ఇండియన్ అయినందుకు చాలా గర్వపడుతున్నాను. అటు నార్త్ ఇండియన్, ఇటు సౌత్ ఇండియన్ సినిమా ప్రపంచాన్ని ఒక్క తాటిపైకి తీసుకొచ్చినందుకు ఐఫాకు ధన్యవాదాలు' అని చెప్పుకొచ్చింది. అక్కడ ఆ జర్నలిస్ట్ హిందీలో మాట్లాడించి ఇది బాలీవుడ్ పండగ అన్నట్లు హైలైట్ చేయాలి? లేదా హిందీ జాతీయ భాష కాబట్టి అలా మాట్లాడాలని అడిగినట్లు అయింది. దీంతో మీనా కూడా ధీటుగా బధులిచ్చింది. దానికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. బాలీవుడ్ తో పాటు అన్ని పరిశ్రమల నటులు ఆ వేడుకలో పాల్గొన్నారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం ఇలా దక్షిణాది నుంచి అంతా హాజరయ్యారు. అన్ని పరిశ్రమల నటులకు అక్కడ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. హోస్ట్ చేసింది బాలీవుడ్ అయినా? తారంలతా కలిస్తేనే అందం. ఈసారి అబుదాబీలో మరింత ప్రతిష్టాత్మకంగా వేడుక జరిగిందంటే? అందుకు సౌత్ పరిశ్రమలు ఎంతో సహకరిస్తేనే సాధ్యమైంది.



## విశ్వంభర.. ఓ క్లారిటీ వచ్చేసింది



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం విశ్వంభర 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండటమే కాకుండా, చిరంజీవి పాత్ర గురించి అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. మల్లిడి వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా సోషియో ఫాంటసీ జానర్ లో భారీగా తెరకెక్కుతోంది. త్రిష ప్రధాన హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల విశ్వంభర సినిమా ఓటీటీ డీల్ వలన ఆలస్యం అవుతుందనే టాక్ పరిశ్రమలో తెగ హాట్ టాపిక్ అయింది. సాధారణంగా ఓటీటీ సంస్థలకు ఒక ఏడాదిలో ఒక లిమిట్ బడ్జెట్ ఉంటుంది. టాప్ ఓటీటీ సంస్థలు ఇప్పటికే కొన్ని సినిమాలను భారీ ధరలకు కొనుగోలు చేయడంతో లిమిట్ ఫినిష్ అయినట్లు టాక్. ఇక విశ్వంభర మేకర్స్ అడిగిన రేటు విషయంలో ఓటీటీ సంస్థలు ధైర్యం చేయలేకపోతున్నట్లు ఇండస్ట్రీలో వినిపిస్తున్న మరో మాట. సినిమా మీద కాన్ఫిడెన్స్ మీద ఉన్న మేకర్స్ రేటు విషయంలో అస్సలు తగ్గడం లేదట. ఈ విధంగా ఓటీటీ డీల్ కారణంగా కొంత ఆగి సినిమాను విడుదల చేస్తారనే ప్రచారం తెరపైకి వచ్చింది. కానీ అందులో నిజం లేదని ఒక క్లారిటీ వచ్చింది. ఈ టాక్ పై యూవీ క్రియే షన్స్ నిర్మాణ సంస్థ స్పష్టత ఇచ్చింది. విశ్వంభర సిని మాకు సంబంధించి ఎ లాంటి ఆల స్యం ఉం దదని, సంక్రాంతికి అనుకున్న విధంగానే సినిమా విడుదలవుతుందని అధికారికంగా క్లారిటీ ఇచ్చింది. ఓటీటీ డీల్ పై చర్చలు జరిగినా, ఆ డీల్ పూర్తయినా లేదా కుదరకపోయినా, విశ్వంభర సినిమా విడుదల తేదీలో మార్పు ఉండబోదని యూవీ ఫిలింస్ వెల్లడించింది. దర్శకుడు మల్లిడి వశిష్ట కూడా ఇదివరకే సోషల్ మీడియా ద్వారా స్పందించారు. “10-1-2025 విజృంభణం..

## బుట్టబొమ్మ కంబ్యాక్..

ఆమెకి అవకాశాలివ్వడానికి ఎవరూ ఆసక్తి చూపించలేదు. ఇలాంటి ఉదాహారణ భామలెంతో మంది ఉన్నారు. ఏ నటికైనా కంబ్యాక్ అన్నది అంత వీజీ కాదు. ఒక్కసారి సక్సెస్ ఇచ్చిన పరిశ్రమ గుమ్మం దాటెళ్లిన తర్వాత తిరిగి వద్దాం? అంటే అవకాశాలివ్వడానికి ఏ దర్శక, నిర్మాత, హీరో ముందుకు రారు. ఆప్షన్ గా కొత్త భామల్ని చూసుకుంటారు గానీ....వెళ్లిపోయిన నటిని పిలిచి మరీ పెట్టుకునే సీన్ ఉండదు. అలా ఇండస్ట్రీకి దూరమైన భామలెంతో మంది. ఇలియానా టాలీవుడ్ ని అలాగే వదిలి వెళ్లి? తిరిగి మళ్లీ ఇక్కడ కంబ్యాక్ అవ్వాలని చూసింది కానీ పనవ్వలేదు. అదే కాన్ఫిడెన్స్ లో బన్నీ ఆమెకి అవకాశాలివ్వడానికి ఎవరూ ఆసక్తి చూపించలేదు. ఇలాంటి ఉదాహారణ భామలెంతో మంది ఉన్నారు. కానీ బుట్టబొమ్మ పూజాహెగ్డే విషయంలో మాత్రం సీన్ రివర్స్ లో కనిపిస్తుంది. టాలీవుడ్ లో మంచి ఫాంలో ఉన్న సమయంలోనే ఈ అమ్మడు కూడా బాలీవుడ్ కి వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ అవకాశం ఉన్నంత కాలం సినిమాలు చేసింది. అయితే ఇప్పుడు ఛాన్స్ లు లేకపోవడంతో మళ్లీ సౌత్ ఇంటస్ట్రీ వైపు చూసింది. అలా చూసి సక్సెస్ అయింది కూడా. అవును అమ్మడు లైనప్ లో ఉన్న సినిమాలు చూస్తే కంబ్యాక్ బ్యాక్ అవ్వడం అంటే ఇది అని! చెప్పాలేమో అనిపిస్తుంది. తొలుత నాగచైతన్య సరసన కొత్త సినిమా ఛాన్స్ అందుకుంది. ఇది తెలుగు సినిమా. అటుపై కోలీవుడ్ హీరో సూర్య నటిస్తోన్న 44వ చిత్రంలోనూ ఈ భామనే ఎంపిక చేసారు. తాజాగా ఇలయదళపతి విజయ్ 69వ సినిమాలోనూ ఈభామనే హీరోయిన్ గా తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో ఇప్పటికే మిమితా బైజు ఓ హీరోయిన్ గా ఎంపికైంది. కానీ ఇద్దరు హీరోయిన్లకు ఆ స్టోరీడిమాండ్ చేయడంతో మరో భామగా పూజాహెగ్డేని తీసుకుంటున్నారు.

## గవర్నర్‌ను కలిసిన నాగార్జున



కొండా సురేఖ వ్యాఖ్యలతో ఒక్కసారిగా యావత్ సినీ ఇండస్ట్రీ భగ్గుమంది. మంత్రి వ్యాఖ్యలపై ఒక్కొక్కరు ఒక్కో విధంగా స్పందిస్తూ ట్వీట్లు చేస్తూ వచ్చారు. నిర్మోహమాటంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. నాగచైతన్య-సమంతల విడాకుల అంశంపై మంత్రి వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ సినిమా ఇండస్ట్రీ అన్నట్లుగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో కింగ్ నాగార్జున గవర్నర్‌ను కలువడం ఆసక్తికరంగా మారింది. సినీనటుడు నాగార్జున గురువారం గవర్నర్‌తో భేటీ అయ్యారు. అయితే.. ఆయన కలిసింది తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను కాదండోయ్. మిజోరం గవర్నర్‌ను కలిశారు. గవర్నర్ అనారోగ్యం బారిన పడడంతో ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు కింగ్ వెళ్లి కలిశారు. మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబుతో నాగార్జున భేటీ అయ్యారు. కొన్నిరోజులుగా హరిబాబు అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించడానికి నాగార్జున హరిబాబు ఇంటికి వెళ్లారు. నాగార్జున వెంట రాజ్యసభ మాజీ సభ్యుడు, సినీ రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కూడా వెళ్లారు. గత నెల 9న హరిబాబు అస్వస్థతకు గురికాగా.. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ఆయనకు హార్ట్ సర్జరీ అయింది. కొన్ని రోజుల పాటు ఆయనకు ఐసీయూలోనే వైద్యం అందించారు. ఆ తరువాత డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com